ఆంధ్రప్రదేశ్‌లో బలహీనవర్గాల ప్రజలకు ఆశాకిరణం. . . నూతన అవకాశం . . .

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలహీనవర్గాల శ్రేయస్సుకు చేసిన సహాయక పనులు:

భూములు లేని వారికి భూములు:- శీఘ్రతర కార్యక్రమం చేపట్టిన ఫలితంగా గత సంవత్సరంలో పదిలక్షల ఎకరాలు పంపిణీచేయబడినాయి.

ముందడుగు:- సత్వరంగా గిరిజనుల అభివృద్ధిని సాధించే సంకల్పంతో ప్రణాళికా కేటాయింపులు ౧౦ రెట్లు హెచ్చింపబడినాయి. షెడ్యూలు ప్రాంతాలలో ప్రజలకు రక్షణ నిచ్చే శాసనాలు తయారుచేయబడినాయి, ఋణవిముక్తిని కలిగించే శాసనాలు తయారుచేయబడినాయి, హరిజనుల సంక్షేమం కొరకై తలపెట్టిన పథకములకు ప్రణాళికలో అయిదు రెట్లు ఎక్కువగా కేటాయించడం జరిగింది.

బృహత్తర ప్రణాళిక:- షెడ్యూలు ప్రాంతాల ఆర్థికాభివృద్ధి కొరకు రూ ౧౫ కోట్లు ఖర్చుకాగల పథకం చేపట్టబడింది.

ఇండ్లులేనివారికి యిండ్లు:- షెడ్యూలు తరగతులు గిరిజనులు యితర వెనుకబడిన తరగతులకు చెందిన సుమారు ౨౦.౦౦౦ కుటుంబాలకు గృహనిర్మాణ కార్యక్రమం అమలుపరిచే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం రు. ౧౨ కోట్లు ఖర్చుగాగల పథకాన్ని అమలు జరుపుతున్నది.

అంతేకాదు. దళితవర్గాల సంక్షేమం కొరకై యింకా అనేక చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నది

No. 1006 Advt 72

సచిత్ర మాస పత్రిక

7 A, శివాజీ స్ట్రీట్

టి. నగర్, మద్రాసు-17.

ఫోన్ : 442001

విడి ప్రతి వెల

ఒక రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 10

ఫిబ్రవరి 1972

సంచిక 2

సంస్థాపకులు ;

కీ. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ :

శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

Edited & Published by V. Leelavaty Raghavaiah, 7-A, Sivaji Street, Madras-17 and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers, 7, Nageswara Rao Road, Madras-17

విషయ సూచిక

ముఖచిత్రం

పి. ఏ. పి. వారి 'భార్యా బిడ్డలు'లో పద్మశ్రీ నాగేశ్వరరావు, జయలలిత

తొలిమాట

'జ్యోతిని' ఆరని జ్యోతిగా వెలిగించిన కీ॥ శే॥ రాఘవయ్య గారు మరణించి పందొమ్మిది వందల డెభ్భై రెండు ఫిబ్రవరి నెల మొదటి తారీఖు నాటికి సరిగా సంవత్సరమైంది. వారి గత స్మృతులను స్మరించుకుంటూ చంద్రునికో నూలు పోగులా - ఈ సంచికే స్మృతి సంచికగా వెలువరిస్తూ, మరచిపోని మానవత్వపు మమతలను తెలియజెప్పుకొంటున్నాం.

ఉత్తరాలు

ఎడిటర్ గార్కి,

నేను డిశంబరు, జనవరి సంచికల్లో 'కోడలు కోమలి' కథ చదివినాను. రచయిత్రి సుజాతగారు జరిగిన కథను పేర్లు మార్చి చక్కగా వ్రాసినారు. ఈ కథ చదివిన తర్వాత నాకు వెంట్రప్రగడ గ్రామములో 1970 శ్రావణ మాసములో జరిగిన ఒక విచారకరమైన సంఘటన గుర్తుకు వచ్చినది. ఈ కథ వ్రాసిన వారికి బహుశ ఆ విషయము తెలిసివుండ వచ్చును. నా సందేహము తీర్చవలయును.

ఏ. వి. లక్ష్మి
రాంచి.

*మీ రూహించినది నిజము.

*   *   *

మీరు జనవరి మాసంలో మా కందించిన జ్యోతి చాలా బాగుంది. ఫిఫ్టీ ఫిఫ్టీ కొత్తదనం చూపింది. భవబంధాలు బాగా ఉంది' ముఖ్యంగా "మారినకాలము—మారనిమనిషి" చాలాబాగుంది. ఇందులో "ఆటోక్కాయుగానికి రిక్షాయుగానికి" కల తేడాను బాగా చిత్రీకరించారు పవని నిర్మల ప్రభావతిగారు.

ఇటువంటి మంచి కథలను ఈ సంవత్సరం పొడవునా అందజేయ గలరని ఆశిస్తూ సెలవుకోరుచున్నాను.

హయగ్రీవ్. వైజాగ్

*   *   *

జనవరి జ్యోతికి 'ఫిఫ్టీ—ఫిఫ్టీ' కథ హైలెట్ రచయితకు నా అభినందనలు. సంభాషణలు సూటిగా. క్లుప్తంగా కథా కథనాని కంటే వేగంగా పరుగెత్తాయి. పాఠకులకు కుతుహులంతం చేస్తే బావుండునని పించక మానదు. కానీ ఒక్కటే విచారం రచయిత ఈ అధునాతన యుగంలో కూటా జోతిష్యాన్ని సెంటిమెంటుకు అన్వయించి చూపడం మాత్రం అన్యాయం.

యల్. వి. వి. సత్యనారాయణ మూర్తి
కాకినాడ-1.

*   *   *

జనవరి నెల జ్యోతి ఒకటవ తారీఖున వెలువడింది చాల సంతోషము. అందులో కథలన్నీ చాల బాగున్నాయి. ముఖ్యంగా మల్లాది కృష్ణమూర్తిగారి "ఫిఫ్టీ—ఫిఫ్టీ" కథ మా హృదయాలనెంతో ఆకర్షించింది. రచయితకు మా ధన్యవాదాలు ఇకపోతే సీరియల్స్‌లో "శిక్ష" కథా గమనంలో క్రొత్తమలుపులు తిరిగింది. చాలా బాగుంది. ఈ నెలలో కూడా

"అచల శిఖరాలు" వెయనందుకు చింతి స్తున్నాము. సులోచనా రాణిగారు త్వరలో ఆరోగ్యవంతులై తిరిగి యథారీతిగా వారి కలం నుండి వెలువడాలని కోరుచున్నాం. ఇదే సందర్భంలో జ్యోతికి మా నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేస్తు న్నాము

జి. చంద్రశేఖర రెడ్డి
మనోరమ.
హైదరాబాదు : 18.

* * *

సర్వాంగా సుందరంగా వెలువడిన మా (మీ) జ్యోతి సంతోషంగా స్వీకరించి నాము. అందులో చలీ చక్కటి అమ్మాయి, మారినకాలము మారనిమనిషిబాగున్నాయి. కోడలు-కోమలి మేము ఊహించిన విధంగా జరుగక కోమలి అటువంటి అప్రాచ్యపు పనిచేయుటకు పూనుకొంటుం దని మేము అనుకోలేదు. కొనరాజు సుజాత గారికి మా ధన్యవాదాలు. శిక్ష, పచ్చిక చాలా బాగుంటూ ఆనంద డోలికలలో ముంచేత్తు తున్నవి. ముఖ్యంగా మీరు చాలాకాలానికి నాటకం ప్రచురించుట ఎంతయో గమనీయనార్హ్యం. ఇతర కథలు కార్టూనులు జోక్స్ మమ్ముల సంతోష పరచినవి. ఎల్లకాలమూ ఇలాగే ఉండాలని కోరుతూ సంక్రాంతి శుభకాంక్షలు అంద చేయుచున్నాము.

ఇ. ఎస్. ప్రభాకర్

జనవరి నెల "జ్యోతి" అతి ఆకర్షణ వంతమైన శీర్షికలతో వెలువడింది. ముఖ్యంగా విజయబాబు వ్రచించిన "మనసు జారితే" నాటకము, మా మనస్సు లను ఆకట్టుకొంది రచయితకు మా ధన్యవాదాలు. ఫిఫ్టీఫిఫ్టీ కథ, పచ్చిక సీరి యల్ ఇంటరెస్ట్‌గా వున్నవి. మునుముందు ఇంకా ఆసక్తికరముగా శీర్షికలు ప్రచు రించి మమ్మల్ని ఆనంద పరవశులను చేస్తారని ఆశిస్తున్నాము.

మీ అభిమాన పాఠకులు
దుగ్గు మహేష్ కుమార్,
దుగ్గు సురేష్ కుమార్
షాద్‌నగర్ తాలుకా

* * *

"నూతన సంవత్సరములో తొలి సారిగా వెలువడిన జ్యోతి చదివాను. మా ఇంటిలోని వారందరికీ బాగా నచ్చింది. "ఫిఫ్టీ-ఫిఫ్టీ" "చలి చక్కటి అమ్మాయి" కథలు చదివాను నా మనస్సుకు ఆనందం కల్గించాయి. "మేదావులు-మతిమరుపు" శీర్షిక నుండి క్రొత్త విషయాలు తెలుసు కుని నవ్వుకున్నాము గూడ. వేముని సత్య నారాయణ గారి వ్యాసం "చిన్నపిల్లలు- సందేహాలు" పత్రికకు హైలైటు. శ్రీమతి యద్దనపూడి సులోచనా రాణి గారికి ఆరోగ్యం చక్కబడాలని మనసారా ఆ కళ్యాణ చక్రవర్తిని కోరుచున్నాము. "జ్యోతి" మున్ముందు ఇలానే క్రొత్త అందాలు చిందించుకుని మా చేతుల్లోకి రాగలదని ఆశిస్తున్నాము. నూతన సం క్రాంతి శుభాకాంక్షలు.

మీ
కుమారి కూరపాటి శకుంతలా రాణి
కనకదుర్గా భవాని
తాడేపల్లి

సమర్పణ

మానవత్వం సంపూర్ణంగా కల వ్యక్తులు మానవాళి మధ్య నిండైనమనసుతో మెలిగి తమ ధ్యేయాన్ని అక్షరాల నెరవేర్చి జీవితాన్ని ముగిస్తారు.

శారీరకంగా ఈ మహావ్యక్తులు ప్రజానీకానికి దూరమైనా మానసికంగా వారు చిరస్మరణీయులు, ధ్యేయాన్ని నెరవేర్చే వరకు చేసే ప్రయత్నాలు వారికి మానసికమైన బాధలు-అవే భావితరాల వారికి గాధలుగా విలచివుంటాయి. చరిత్రలో మరపురాని మాటలుగా మిగిలిపోతాయి. చరిత్ర చిరస్మరణీయులైన ఈ మహామహులు జీవితాన్ని సాగిస్తున్నంతకాలం జనసమూహంలో తామొకరుగా మిళితమై వున్నట్లే ప్రపంచం గుర్తిస్తుంది! ధ్యేయం పూర్తవుతున్న సమయంలో అంతిమ ఘడియలుకూడా సమీపిస్తున్నాయని తనతో అనుక్షణం మెలిగేవారికంటే వారికే క్షుణ్ణంగా తెలుస్తాయి. పూర్తిగా అవగాహన అయిన క్షణాన్నుంచి అంతిమ యాత్రకు సంతోషంగా సిద్ధమవుతున్న సంతోషం వారి వదనంలో స్పష్టీకరణతో పాటు, ప్రతిమాటకు, ప్రతి కదలికకూ సమాధానం, పెదాలపై నిండైన చిరునవ్వు—ప్రపంచాన్ని పూర్తిగా అర్థం చేసుకున్న మందహాసం, తనవారిని ఈ ప్రపంచాన్ని ఈ యుగానికి, ఈ జన్మకు స్వస్తి కొద్దిక్షణాల్లో ముగిస్తున్నదన్న మహా మందహాసం।

పందొమ్మిది వందల డెబ్భై ఒకటి ఫిబ్రవరి మొదటి తారీఖు ఉదయం పదకొండు గంటల సమయం జ్యోతి చరిత్రలో మరువరానిది. తరతరాలు వూహించినా గతించిన భావాలు సమసిపోని కళాన్వితమైన చివరిక్షణం. సాహిత్య సేవలో పరిపూర్ణత పొందగలిగి, భౌతిక జీవితం ముగించివేసిన చరిత్ర చిరస్మరణీయులైన జ్యోతి రాఘవయ్యగారు అంతిమయాత్రకు సంసిద్ధమైన మరపురాని చిరస్మరణీయమైన క్షణం।

* మంచిని మంచిగా చెడును చెడుగా తెలియజెప్పి అమరులైన అమరక్షణం।

* జీవితాన్ని నలభై రెండు సంవత్సరాలలోనే పరిపూర్ణంగా అవగాహన చేసుకొన్నాననే ధీమాతో మనుగడకు స్వస్తి చెప్పిన ఆయన మధుర క్షణం.

• సాహితీ ప్రపంచంలో ఆద్యంతాలు సంపూర్ణంగా జీర్ణించుకున్నానని తృప్తి చెందిన తరతరాలు తలంచే క్షణం।

• 'జ్యోతి'ని దివ్యజ్యోతిలా పాఠకుల హృదయాల్లో వెలిగించిన దివ్య మంగళ క్షణం।

• సమస్త రంగాలలో సమాన పరిజ్ఞానాన్ని సమకూర్చుకొని మహా మందహాసంతో మానసికంగా ఆయన భౌతిక దేహం చుట్టూవున్న వ్యక్తులను, ఆయన ఆరోప్రాణమైన జ్యోతి పాఠకులకు అభినందనలు అందిస్తూ పలకరిస్తున్న మరపురాని, మరువలేని రాఘవయ్యగారి చివరి క్షణం।

కీ॥ శే॥ జ్యోతి రాఘవయ్యగారు చిన్ననాటనుంచి కళాప్రియులు. కళకు తావులేని వీరి కుటుంబంలో కళామతల్లికి విందుతనాన్ని చేకూర్చారు. తనవారందరికీ సాహిత్యంలో అభిలాష కలిగించారు. ఈ అభిలాషే 'జ్యోతి' పాఠకలోకానికి నాటికీ నేటికి వినూత్న సాహిత్యాన్ని అందించటంలో ముందడుగు వేయడానికి తోడ్పడుతూంది.

పందొమ్మిదివందల యిరవై తొమ్మిది ఆగస్టు ముప్పై ఒకటవ తారీఖున కృష్ణా జిల్లా కలవపాముల గ్రామంలో వెల్లంకి వారింట్లో వెలలేని మాణిక్యంలా శ్రీ వెంకటపతి శ్రీమతి వెంకటసుబ్బమ్మ గార్లకు తొమ్మిది మంది సోదరీ సోదరులతో కళకళలాడే నిండైన కుటుంబంలో జన్మించారు రాఘవయ్యగారు.


శ్రీ రాఘవయ్యగారి బాల్య దశ.

ఆయన విద్యాభ్యాసం స్వగ్రామమైన కలవపాములలోనే ప్రారంభమైంది. మిడిల్ స్కూల్ చదువు ముగించిన అనంతరం స్కూల్ ఫైనల్ వరకు విద్యాభ్యాసం జగ్గయ్యపేట; తాడంకి ఊళ్లలో ముగిసింది.

నూనూగుమీసాలతో నవ్యత్వంలోకి ప్రవేశిస్తున్న రాఘవయ్యగారు అధునాతన భావాలతో పదొంమ్మిది వందల నలభై

అరవ సంవత్సరంలో మచిలీపట్నం కళాశాలలో ప్రవేశించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న తోటి విద్యార్థులలో తానొక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకొన్నారు. కాలేజ్ డిటెన్షన్ స్ట్రయిక్‌లో ప్రధాన పాత్ర వహించారు. ప్రతిఫలంగా రాఘవయ్యగారిని కాలేజ్ నుండి సస్పెండ్ చేశారు. అన్యాయమంటే సహించలేని వ్యక్తిత్వంకల రాఘవయ్యగారు సర్టిఫికేట్స్ తీసుకొని విజయవాడ ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజిలో ప్రవేశించారు. కళాసక్తి మెండుగాగల రాఘవయ్యగారు ఇంటర్మీడియట్ పూర్తి చేయకుండానే పెద్దలకు ఇష్టంలేకపోయినా తల్లి సహాయంతో చిత్ర దర్శకునిగా రూపొందాలని మద్రాసు చేరారు. ప్రముఖ దర్శకులు శ్రీ కె. యస్. ప్రకాశరావు సహాయ సారథ్యంతో సినిమా రంగ వాతావరణం రుచించక అనేక బాధలకు గురై పందొమ్మిది వందల నలభై తొమ్మిదవ సంవత్సరంలో విజయవాడ తిరిగివెళ్లారు. తిరిగి కాలేజ్‌లో చేరి పందొమ్మిది వందల యాభై మార్చి పరీక్షలో యింటర్మీడియట్ పరీక్ష పాసయ్యారు. ఈ సారి వీరి చదువు కుంటుపడలేదు. బి. కాం.లో చేరి అవిరామంగా కృషిచేసి, పందొమ్మిది వందల యాభై రెండవ సంవత్సరంలో డిగ్రీ పుచ్చుకున్నారు.

చదువుతున్నది డెబిట్, క్రెడిట్‌లకు సంబంధించినదైనా కళామతల్లి రాఘవయ్యగారిని వెంటాడుతూనే వున్నది. కాలేజీలో చదువుతున్న రోజుల్లోకూడా. కాలేజ్ డ్రమెటిక్ అసోసియేషన్ స్థాపించి. రకరకాల నాటకాలు ప్రదర్శించారు పలువురి ప్రశంసలు పొందారు.


'అంతా నాటకం' నాటకాన్ని అత్యంత కృషితో యూనివర్సిటీ ప్రాంగణంలో ప్రదర్శించి, ఉత్తమ బహుమతులు సంపాదించారు. అమరకవి రవీంద్రుని 'సాక్రిఫైస్' నాటకం ప్రదర్శించడం అంటే శ్రీ రాఘవయ్య ఎంతో ఉత్సాహం కనబరిచేవారు. అందులో ఒక ప్రముఖ పాత్రకు జీవం పోసేవారు కూడా.

అంతే కాకుండా—'జ్యోతి' సంస్థాపకులే కాకుండా పాఠకుల అభిమాన సంపాదకునిగా పేరుగాంచిన రాఘవయ్యగారు, సంపాదకత్వంలోని మెళకువలను చదువు సాగిస్తున్న కాలంలోనే జీర్ణించుకున్నారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగుశాఖ ప్రధానోపన్యాసకులుగా వున్న శ్రీ పాటిబండ్ల మాధవశర్మగారితో కలిసి కాలేజ్ మ్యాగజైన్‌కు కాలేజ్‌లో చదివినంతకాలం అవిరామంగా కృషిచేసి, భావితరాలవారికి తాను అందించవలసిన మెళకువలు కూడా ముందుగా ఊహించి, వారి ఆశయాలలో అవొకటిగా వారిలో భద్రపరచుకున్నారు తత్ఫలితమే 'జ్యోతి' సర్వాంగ సుందరంగా పాఠకులకు అందించి.



తల్లిదండ్రులు శ్రీ వెల్లంకి వెంకటపతి,
శ్రీమతి వెంకటసుబ్బమ్మ గార్లు.


చదువు, నాటకాలు. సాహిత్య చర్చలతో పరిపూర్ణులైన శ్రీ రాఘవయ్యగారు పందొమ్మిదివందల యాభై ఒకటవ సంవత్సరం మే నెల పందొమ్మిదవ తేదీన శ్రీ పాటిబండ్ల మాధవశర్మగారి ఆధ్వర్యంలో వివాహం జరిగింది. ఈ తరు



కాలేజ్ యాక్టివ్ మెంబర్స్‌తో.

ణంలో రాఘవయ్యగారిజీవితం స్వతంత్ర జీవితానికి మలుపు తిరిగింది పందొమ్మిది వందల యాభై రెండవ సంవత్సరంలో విజయవాడ ఆంధ్రా సిమెంట్స్‌లో సేల్స్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరారు. వ్యాపారరీత్యా 'జ్యోతి' ని నడిపేందుకు కావలసిన మెళకువలు ఈ సమయంలోనే శ్రీ ఉప్పల లక్ష్మీనారాయణగారి దగ్గర పూర్తిగా తెలుసుకున్నారు. అందుకే సంపాదకునిగానే కాకుండా మంచి వ్యాపారిగా కూడా 'జ్యోతి'ని అభివృద్ధిపరిచారు


పందొమ్మిది వందల యాభై నాలుగవ సంవత్సరం రాఘవయ్యగారిలో కొంత వరకు మార్పు తీసుకువచ్చింది. మద్రాసులో క్రొత్తగా స్థాపించిన ఆంధ్ర సిమెంట్స్ కంపెనీవారి బ్రాంచీలో పని చేసేందుకు రాఘవయ్యగారిని ఎన్నుకున్నారు అన్ని కళారంగాలలో అవిరామంగా కృషిచేస్తున్న మద్రాసు నగరం తిరిగి చూడగానే రాఘవయ్యగారిలో విశ్రాంతి తీసుకుంటున్న కళామతల్లి మెల్లిగా మేల్కొంది. ఇక్కడి కళాకారులతో ఆయన పరిచయాలు ఎక్కువయ్యాయి కళకు సంబంధించి ఏదో ఒక



ఆర్ట్సు అసోసియేషన్ మెంబర్స్‌తో.

శాఖ స్థాపించాలని ఆయనలో ఉబలాట ప్రారంభమయింది. పందొమ్మిది వందల యాభై యేడవ సంవత్సరంలో శ్రీమతి టంగుటూరి సూర్యకుమారితో కలిపి హైదరాబాద్ రవీంద్రభారతిలో "చిత్రాంగద" నాటకం ప్రదర్శించారు. చాలాకాలం తరువాత నటించేందుకు ఈ అవకాశం లభించిన రాఘవయ్యగారిలో మరింత కళావేశం పెరిగింది. తత్ఫలితంగా 'శాంతిసిరి' పబ్లికేషన్స్ పేరిట కొన్ని డిటెక్టివ్ నవలలు వీరు స్వయంగా రచించినవి. మరి కొంతమంది రచయితలవి ప్రచురించారు. ఈ సమయంలో కూడా రాఘవయ్యగారు క్రొత్త రచయితలకు అవకాశం యివ్వడం జరిగింది.


'శాంతిసిరి పబ్లికేషన్స్'తో ప్రారంభమైన సాహిత్య సేవాభిలాష విఖ్యాత రచయిత శ్రీ ధనికొండ హనుమంతరావు గారి సహాయ సహకారాలతో పందొమ్మిది వందల యాభై ఎనిమిదవ సంవత్సరం "జ్యోతి" ని నిర్విఘ్నంగా ప్రచురించేందుకు దోహదం చేసింది. పందొమ్మిది వందల యాభై తొమ్మిదవ సంవత్సరం 'ప్రసాద్ పబ్లిసిటీస్' అనే పబ్లిసిటీ



స్త్రీ పాత్రధారుడు శ్రీ నండూర్ విఠల్ (A I. R హైదరాబాద్), మరొక మిత్రునితో కాలేజ్‌లో ప్రదర్శించిన ఒక నాటకంలోని ఘట్టం

సంస్థను కూడా స్థాపించారు ఈ సమయం లోనే మద్రాస్ బ్రాంచ్ ఆంధ్రా సినిమాట్స్‌ను తిరిగి విజయవాడకు మార్చడంతో రాఘవయ్యగారు ఉద్యోగం మాని వేశారు. తమ దృష్టిని 'జ్యోతి', 'ప్రసాద్ పబ్లిసిటీస్'పై పూర్తిగా నిలిపారు పబ్లిసిటీస్ తరఫున 'అన్నపూర్ణ' 'చివరకు మిగిలేది' 'కూతురు కాపురం' 'జయభేరి' మొదలైన చిత్రాలకు పబ్లిసిటీ నిర్వహించారు తమ చిత్రాలకు పబ్లిసిటీ చేయించుకొన్న కొంతమంది నిర్మాతలు రాఘవయ్యగారికి యివ్వవలసిన డబ్బు పూర్తిగా యివ్వక పోవడంతో అటు 'జ్యోతి' ఇటు 'ప్రసాద్ పబ్లిసిటీస్' రెండు సంస్థలు తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగింది.


అన్ని రంగాలలో సంపూర్ణ పరిజ్ఞానాన్ని ఆర్జించుకున్న వారిని ప్రతి ఒక్కరూ గుర్తించ గలరు కొన్ని సమస్యలతో సతమతమౌతున్న శ్రీ రాఘవయ్యగారు పందొమ్మిది వందల అరవై ఒకటవ సంవ



నాటకాన్ని ప్రదర్శించేందుకు అవసరమైన మిత్రులతో

త్సరం ఏప్రిల్ నెలలో ఆంధ్ర జ్యోతిలో ప్రవేశించారు తన శక్తినంతా కూడ గట్టుకుని పనిచేశారు

నిత్యం నూతనత్వం అభిలషించే శ్రీ రాఘవయ్యగారు ఆంధ్ర జ్యోతిలో ఉద్యోగం చేస్తూనే, ఆంధ్ర జ్యోతి యాజమాన్యానికి కుడిభుజంగా వుంటూనే, ఆగిపోయిన 'జ్యోతి'ని పంచొమ్మిది వందల అరవై మూడవ సంవత్సరం జనవరి సంచికతో తిరిగి వెలిగించారు శ్రీయుతులు నండూరి రామ్మోహన్‌రావు, బాపు, ముళ్ళపూడి వెంకటరమణ, రావికొండలరావు




కాలేజ్ డ్రెయెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకొనబడి నప్పుడు ప్రఖ్యాత హాస్య నటులు కీ॥ శే॥ ఎన్. ఎస్. కృష్ణన్ సందర్శించిన సందర్భం.

వి. ఎ. కె. రంగారావుగార్ల సంపాదక వర్గంలో వెలువడిన 'దివ్యమంగళ జ్యోతి' తొలి సంచికను పద్మశ్రీ నాగేశ్వరరావు ఆవిష్కరించారు

తిరిగి నిండువసంతో ప్రారంభమైన 'జ్యోతి' ఎటువంటి ఒడిదుడుకులకు లోను గాకుండా నిద్రాహారాలు మాని రాఘవయ్య గారు అవిరామ కృషి చేశారు. వారి 'జ్యోతి'ని పాఠకుల హృదయాలలో క్రొత్త పుంతలు త్రొక్కిన 'సాహితీ జ్యోతి'గా స్థిరపరిచారు. 'జ్యోతి'కి వారి కృషి తరగిపోకుండా పందొమ్మిది వందల అరవై ఆరవ సంవత్సరంలో 'ఆంధ్ర జ్యోతి' నుండి ఉద్యోగ నిర్వహణ విరమించారు.

'జ్యోతి' దిన-దినాభివృద్ధి చెందుతున్న




కాలేజ్ మ్యాగజైన్ ఎడిటోరియల్ బోర్డుతో

కాలంలో 'ఆంధ్ర జ్యోతి' ఉద్యోగ విరమణ చేశారు. తరువాత 'పత్తేదారు' అనే అపరాధ పరిశోధన మాస పత్రిక స్థాపించారు. ఆ తరువాత 'జ్యోతి' రాజకీయ వార పత్రిక నడిపారు. ఆర్థిక ఇబ్బందితో 'పత్తేదారు', 'జ్యోతి' వార పత్రిక ఆపి వేయవలసి వచ్చింది.


ఎన్ని వ్యాపారాలు చేస్తున్నా రాఘవయ్యగారికి క్రొత్తదనాన్ని నేర్చుకోవాలన్న అభిలాష అనంతమైనది. ఆంధ్రశ్రీ అల్లూరి సీతారామరాజు తిరిగిన ప్రదేశాలను తనివితీరా చూసి, అక్కడి కోయల అలవాట్లను, తీరు తెన్నులలోని అసలు రహస్యం తెలుసుకోవాలని పందొమ్మిది వందల అరవై తొమ్మిదవ సంవత్సరం




శ్రీ రాఘవయ్య అత్యంత ప్రీతి పాత్ర "ఈనాడు" నాటకంలో రహీంగా



ఆంధ్రా సిమెంట్స్‌లో ఉద్యోగం చేస్తున్న సమయంలో
ప్రముఖులతో శ్రీ రాఘవయ్య



'ఆంధ్ర జ్యోతి' లో మేనేజరుగా పనిచేస్తున్న సమయంలో
అసోసియేట్ మేనేజర్ శ్రీ రామస్వామిగారి వీడ్కోలు సందర్భం.



శ్రీయుతులు నండూరి రామ్మోహనరావు,
ముళ్ళపూడి వెంకటరమణ, బాపు గార్లతో.



'జ్యోతి'ని ఆవిష్కరించిన పద్మశ్రీ నాగేశ్వరరావు తదితరులతో.




1963 లో 'జ్యోతి' ని ఆవిష్కరించబోతున్న పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు.

చింతపల్లి ఏజన్సీకి వెళ్ళి వారితో కొన్ని రోజులు గడిపి వచ్చారు రాఘవయ్యగారు. ఆయన నేర్చుకొన్న విషయాలన్నీ "జ్యోతి' వార పత్రికలో విశదీకరించారు. రేడియో ప్రసంగం కూడా చేశారు.

తన వ్యాపారం, తన జ్యోతి, తన వ్యవస్థ అనుకోకుండా రాఘవయ్యగారు పందొమ్మిది వందల అరవై ఆరు నుంచి అరవై తొమ్మిది వరకు విజయవాడలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్‌గా అవిరామకృషి చేశారు.

అన్ని రంగాలలో అశేష ప్రజ్ఞను సంపాదించిన శ్రీ రాఘవయ్యగారి 'జ్యోతి' మరింత సర్వాంగ సుందరంగా పాఠకులకు అందించాలని పందొమ్మిది వందల డెబ్భై మే నెల మొదటి తారీఖునాడు



స్నేహప్రియులు శ్రీయుతులు ఎస్.రామకృష్ణ(ఏషియాటిక్ ట్రేడర్స్) ఏ. యస్. ఆర్. ఆంజనేయులు, నండూరి రామ్మోహనరావుల మధ్య శ్రీ రాఘవయ్యగారు.

తిరిగి మద్రాసుకు 'జ్యోతి కార్యాలయాన్ని తరలించారు. 'జ్యోతి' ప్రారంభమైన చోటుకే తిరిగి 'జ్యోతి' చేరింది.

కాని—

పందొమ్మిది వందల డెబ్బై ఒకటి ఫిబ్రవరి ఒకటవ తారీఖు 'జ్యోతి' చరిత్ర లోనే మరువ లేని దినం. 'జ్యోతి' ని 'దివ్య జ్యోతి'గా వెలిగించి, రూపొందించిన 'జ్యోతి' పితామహుడు రాఘవయ్య గారి అంతిమ యాత్రకు సిద్ధమైన రోజు! భౌతికంగా 'జ్యోతి' కి, 'జ్యోతి' పాఠక లోకానికి దూరమైన తారీఖు!

అయితే 'జ్యోతి'లో ముద్రింపబడే ప్రతి అక్షరంలో ఆయన నిలచి వున్నారు. అందుకు తార్కాణం—

రాఘవయ్యగారి అస్వస్థత కారణంగా



విజయవాడ మాచవరం జి. డి. నాయుడు స్కూలు ప్రారంభోత్సవ శుభ సందర్భాన ముఖ్య అతిధిగా శ్రీ రాఘవయ్యగారు-తదితరులు.



తమ స్వంత గ్రంథాలయంలో పసి పిల్లల కంటే మిన్నగా మమత పెంచుకొన్న వివిధ సాహిత్య గ్రంథాలతో.

జనవరి 'జ్యోతి' సంచిక ఫిబ్రవరి 7 మొ॥ తారీఖున విడుదలయింది శాశ్వత నిద్రలో వున్న ఆయన భౌతిక దేహం చుట్టు ప్రక్కల పోస్టల్ డిస్పాచ్‌కు తయారుగా వున్న ప్యాకెట్స్ దీనంగా ఆయన్ను పలుకరించాయి. సమాధానంగా, మరణించినా ఆయన వదనంలో చెరగిపోని మహా మందహాసంతో ఆయన ప్రీతిగా నాటిన 'జ్యోతి'ని తర-తరాలు 'దివ్య జ్యోతి'లా వెలగాలని మనసారా దీవించారు

ఇది మరువలేని ఘట్టం.

—వ్యాస్‌చంద్

["జ్యోతి" కార్యనిర్వహణలో తలమునకలుగా వున్నప్పుడుకూడా శ్రీ రాఘవయ్యగారిని గూర్చి విపులంగా విశదీకరించిన శ్రీమతి లీలావతిరాఘవయ్యగారి గత స్మృతులే నాలో భావోద్రేకాన్ని జనింపజేసి, 'సంస్మరణ' రూపంలో తీర్చి దిద్దుకున్నాయి.

—రచయిత]

ఆకలి! ఆకలి!! ఆకలి!!!

ఆకలి! ఆకలి! ఆకలి!
పుట్టగానే ఏడ్చే ఆకలి!
కట్టెకాలే వరకు ఏడిపించే ఆకలి!
కట్టిన పుస్తెను, కట్టుకున్న పెళ్ళాన్ని
తాకట్టు పెట్టే ఆకలి!
రక్తం పంచిన వాడిని
పంచుకున్న వాడిని
ముక్తిని ప్రసాదించే వాడిని
మూడు ముక్కల ఆటలా
మూడు చెరువుల నీళ్ళు తాగించే ఆకలి
మింగిన మూడు ముద్దలను
తాగిన గంజి నీళ్ళను
శ్రమ బిందువులుగా రాల్చే ఆకలి!
తినగా, తాగగా మిగిలిన
ఎంగిలి ఆకులకై ఆశ రగిలించే ఆకలి!
పదవీ వ్యామోహంతో గద్దెల కోసం
కుత్తుకల తెగనరికే గెద్దల ఆకలి!
పరిసరాలకై పరిపరి విధాలుగా
రంగుల మార్చే రాజకీయ ఆకలి!
సొమ్ముల కోసం, రూమ్‌లను
అద్దెకిచ్చే ఆకలి!
చుక్కకై, చుక్కలకై
అమ్ముడు బోయే ఆకలి!
లంచాలకై తలవొంచే ఆకలి!
వంచన పంచన బ్రతికే ఆకలి!
కల్లబొల్లి కబుర్లతో కలాన్ని కదిలించి
కొంగ బ్రతుకులకు కరతాళధ్వనులు చేసే ఆకలి!
గజ్జెకట్టి, గాజులు కదిలించి
కళామ తల్లి కళాసేవలో
కాసులు రాల్చే ఆకలి!
నీచమైన ఆకలి!
నికృష్టమైన ఆకలి!
బ్రతకటానికి! బ్రతికి బట్టకట్టడానికి!
ఆకలి! ఆకలి!! ఆకలి!!!


—ప్రేమ్‌కుమార్

రాజకీయాలు

ఈ మధ్యనే రిపబ్లిక్ దినోత్సవం జరుపుకున్నాము. భారత దేశం స్వాతంత్ర్యము పొంది ఇరవై నాలుగు సంవత్సరాలు గడిచి ఇరవై అయిదవ సంవత్సరం ప్రారంభమైంది. గడచిన ఇరవై నాలుగేళ్ళలో మూడు సార్లు పాకిస్తాన్‌తోనూ, ఒకసారి చైనాతోనూ యుద్ధం చేయవలసి వచ్చింది. 1960 నుండి 1970 వరకూ గడిచిన దశ అతి క్లిష్టమైనది. ఇద్దరు ప్రధాన మంత్రులు మరణించారు రెండు సార్లు కరువు, రెండు-మూడు సార్లు తీవ్రమైన వరదలు వచ్చి పంటలు నాశనమయాయి. కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ, తదితర పార్టీలు చీలిపోయి చిన్నాభిన్నమయాయి. వీటన్నిటిలోంచి కొత్త కాంగ్రెసు పార్టీ శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన అత్యంత బలమైన పార్టీగా బయటికి వచ్చింది. గడిచిన సంవత్సరాంతంలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో భారత దేశం విజయం సాధించి, బంగ్లాదేశ్‌ను విముక్తం చేసింది. దీనికి అయిదు మాసాల ముందు యీ యుద్ధ ప్రమాదాన్ని ముందుగానే వూహించి భారత ప్రభుత్వం సోవియట్ రష్యాతో ఒడంబడిక చేసుకుంది. యుద్ధ సమయంలో యీ ఒడంబడిక బాగా వినియోగ పడింది. ఈ ఒడంబడిక వల్లనే, అమెరికా గాని, చైనా గాని పాకిస్తాన్ తరపున యుద్ధంలో సైనికంగా జోక్యం చేసుకోలేక పోయాయని మనకి తెలుసు గడచిన ఇరవై నాలుగేళ్ళుగా భారత దేశానికి పక్కలో బల్లెంలా వుంటూ వచ్చిన పాకిస్తాన్ రెండు ముక్కలైంది. పశ్చిమ పాకిస్తాన్ బలహీనమై మళ్ళీ భారత దేశం మీద కత్తి కట్టే అవకాశం లేకుండా అయింది. బంగ్లాదేశ్ స్థిరపడి రష్యాతో సహా సుమారు పదిహేను రాజ్యాలచే గుర్తింపబడింది.

ఈ విజయం సాధించడంతో ఇందిరా గాంధీ నాయకత్వం మరింత బలపడింది. ఆమె ప్రతిష్ట బ్రహ్మాండంగా పెరిగింది.

ఈ అవకాశాన్ని జారవిడుచుకోకుండా, మార్చి నెలలో ఎసెంబ్లీ ఎన్నికలు యథావిధిగా జరుగుతాయని ప్రకటించింది ప్రభుత్వం. ఈ ప్రకటన ప్రతిపక్ష పార్టీలకు గొంతుకలో వెలక్కాయలాగ వూపిరి సలపకుండా చేసింది యుద్ధం ముగిసిన మూడు మాసాలలోగా ఎన్నికలు జరిపితే ప్రభుత్వ పక్షం వారికి లాభం కాబట్టి మరి కొన్నాళ్ళు వాయిదా వెయ్యమన్నారు ప్రతిపక్షాల వారు. వాయిదా వెయ్యక పోవడం ప్రజాస్వామ్యం కానేరదన్నారు. ఎన్నికలు జరక్క పోయినా,



జరిగినా ప్రజాస్వామ్యానికి విరుద్ధమేనన్న మాట. అంటే ప్రతిపక్షాల వారికి అనుకూలమైన సమయంలో ఎన్నికలు జరిగితేనే ప్రజాస్వామ్యమవుతుందన్న మాట. ఏమైతేనేం ఎన్నికలు జరగబోతున్నాయి.

అసలే బలహీనంగా ముక్కు చివర వూపిరితో బతుకుతున్న ప్రతిపక్షాల వారికి, ఈ ఎన్నికలతో పూర్తిగా ప్రాణాలు పోతాయేమోననే భయం పట్టుకుంది. కొత్త కాంగ్రెసు యీ ఎన్నికల్లో నల్లేరు మీద బండిలా సునాయాసంగా నడచి పోగలదనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. అందుకనే కొత్త కాంగ్రెసు టిక్కెట్టు కోసం రాష్ట్రాలలో కీచులాట ప్రారంభమైంది ఈ కీచులాటలు రాష్ట్ర స్థాయిలో పరిష్కారం కావడం అసంభవమై ఢిల్లీకి బదిలీ అవుతున్నాయి. రాష్ట్రాల నాయకులు, పార్టీ కర్తలు ఢిల్లీలో మకాం పెడుతున్నారు. శ్రీమతి ఇందిరా గాంధీకి పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధాన్ని

బంగ్లాదేశ్ సమస్యనూ పరిష్కరించడం సులభమైంది గాని పదవుల కోసం కాంగ్రెసు పార్టీవారి కీచులాటలను పరిష్కరించడం కష్టమై పోయినట్టుంది. కాని అంత మాత్రాన అధైర్యపడనక్కరలేదు. ఆమె యిలాంటి చిక్కులు విడదీయడంలో రాటుదేరిన నాయకురాలు. తనకు అండగా వుండే ప్రతిపక్షాల వారికి కావాలంటే ఓ నాలుగు సీట్లు దానం చేసి, మిగిలిన వాట్లలో తను చెప్పిన మాట వినే మనుషుల్ని పెట్టి గెలిపించి యీ ఎన్నికల్ని చక్రం తిప్పినట్టు తిప్పి పారేయ గలదామె. అందులో సందేహమక్కరలేదు.

పాకిస్తాన్ మీద యుద్ధంలో గెలుపు సాధించాము. కాని మన దేశాన్ని పట్టి పీడిస్తున్న దారిద్ర్యం, నిరుద్యోగం, అవిద్య, పెరిగే ధరలు మొదలైన సమస్యల పరిష్కారంలో కొత్త కాంగ్రెసు ప్రభుత్వం గెలుపు సాధించగలదా అనే ప్రశ్న చాలమంది వేస్తున్నారు. ఇవన్నీ పరిష్కరించాలని కొత్త కాంగ్రెసు వారూ అంటున్నారు, ప్రతిపక్షాల వారూ అంటున్నారు. అందరూ సామ్యవాదం ద్వారానే వీటిని పరిష్కరించాలంటున్నారు. ప్రణాళికలు ప్రకటిస్తున్నారు. ప్రతిపక్షాల వారి మీద ప్రజలకు నమ్మకం నశించడం వల్లనూ, పాకిస్తాన్ మీద విజయం సాధించిన శ్రీమతి ఇందిరాగాంధీ యీ మాత్రం సమస్యను పరిష్కరించలేక పోదనే ఆశతోనూ ప్రజలు ఆమెకు అనుకూలంగా వున్నారు. కాని యుద్ధరంగంలో సైనికాధిపతులు, సుశిక్షణతో, ధైర్యసాహసాలతో, దీక్షతో సేనలను నడిపించడం మూలంగా విజయం సాధ్యమైంది. అదే విధంగా, దేశంలోని ప్రతిపక్ష శక్తుల మీద, గుత్త వ్యాపారుల లాభాకాంక్ష మీద, బ్లాక్ మార్కెట్, బ్లాక్ మనీ, లంచగొండితనం మొదలైన వాటి మీద నిర్దాక్షిణ్యంగా దీక్షగా, ధైర్యంగా యుద్ధం సాగిస్తే తప్ప దేశంలోని ఆకలీ, దారిద్ర్యం, నిరుద్యోగం వంటి సమస్యను పరిష్కరించడంలో విజయం సాధించడం సాధ్యం కాదన్నది అజ్ఞానికి కూడా తెలిసిన విషయమే!

—కృష్ణవేణి

లెట్ హార్ డై

''డాక్టర్, నాకు రక్తపరీక్ష చేయించండి. నేను పెళ్ళాడబోతున్నాను!''

డాక్టర్ ఎగాదిగా చూసి, "పెళ్ళా? నీకు ఎన్నేళ్లు?'' అన్నాడు.

''అరవై రెండు .. వధువుకు ఇరవై ఎనిమిది!''

''అలాటి సంబంధం ప్రమాదకరం!'' అని డాక్టర్ హెచ్చరించాడు.

"వధువు ఛస్తే ఛస్తుంది- నా కేం!'' అన్నా డతను.

లేడీ కళ్ళు

'ఈ ప్రపంచంలో అతి ముఖ్యమైనవేమిటని ఏగిరీశమో ప్రశ్నిస్తే అందమైన టీనేజ్ ఆడ పిల్లలని తక్కున జవాబు చెప్పేసే నేను, నువ్వాదే స్థాయిలో అసహ్యించుకొనే వేమిటని మళ్ళీ అడిగితే అంద విహీనంగా వున్న ఆడ పిల్లలని చెప్పేస్తాను.'

ఇది బాబ్జీ సెంటిమెంటు. ఇంతవరకు చాలాసార్లు చెప్పాడు। ఇప్పుడు మళ్ళీ చెప్పడు.

"ప్రపంచంలో అంతా బాబ్జీవంటి యువకులే వుంటే అందంగాలేని ఆడపిల్లలంతా కట్టగట్టుకొని 'బే ఆఫ్ బెంగాల్'లో దూకాలి. అతగాడిమీద సరదాగా ఛలోక్తి విసిరినప్పుడు 'దానికి వీలుగా వుంటుందనేనేమో లేడీస్ హాస్టలు పక్కనే కట్టారు" అని బాబ్జీ తేలిగ్గా నవ్వేసేవాడు.

బాబ్జీ కొన్ని విషయాలను మరీ దారుణంగా అంచనా వేస్తాడు. యూనివర్శిటీ కొచ్చే అమ్మాయిల్లో చాలామంది చదువుకోసంరారట అలాగని రొమాన్సు కోసంకూడా కాదట. ఆ మాత్రం గ్లామరున్న ఆడపిల్లలు కాలేజ్ లెవెల్లోనే పెళ్ళిరయిపోతారట। అందుచేత యూనివర్శిటీ కొచ్చే ఆడపిల్లల్లో తొంభై శాతం డిగ్రీ చదువు, అందవికారంఅనే రెండు అయోగ్యతలు కారణంగా పెళ్ళికాక చేసేది లేక వచ్చేవాళ్లేనట। ముక్కుపుడకలూ, బుట్టలోలకులూ పెట్టుకుని కంచిదో, ధర్మవరానిదో పట్టుచీర కట్టుకొని ముఖంనిండా జుత్తునిండా పసుష, కుంకుమ, పులుము కొచ్చే సాంప్రదాయ వాతావరణంలోంచి వచ్చిపడిన వాళ్ళనీ, గుడ్డికన్ను, నడ్డి వంకర, పీతనడక, స్థూల కాయం— ఇలాంటి అవలక్షణా లున్న ఆడపిల్లల్ని చూసినప్పుడు వీళ్ళకి పెళ్ళిళ్లెలా అవుతాయా అని అమితంగా బాధపడిపోయే వాడు,

"ఆ పుణ్యం నువ్వేమీ కట్టుకోనక్కర లేదు, నువ్వే రంభనో చేసుకుందువుగాని

పైడిపాల

లేరా చిట్టి నాన్నా" అని సముదాయించినా అలాంటి ఆడపిల్లల్ని చూసిన రాత్రి అత గాడికి అన్నం సహించేదికాదు మొదట్లో. కాని తర్వాత యేం చేస్తాడు?—రోజూ ఆ తరహా మనుషుల్ని చూడ్డం తప్పక పోవడంతో కళ్ళతో రాజీపడి అట్టే బెంగ పడ్డం మానేశాడు!

"అందంగా వుండకపోవడం వాళ్ళ తప్పు కానప్పుడు వాళ్ళ నసహ్యించు కోవడం నీ తప్పు. నీకే విస్ఫోటకమైనా వచ్చి నీ ముఖం అందవికారంగా తయా

"అసంభవం. ఆశకీ బ్రతుక్కీ అవినా భావ సంబంధం వుంది. నువ్వు బ్రతుకు తావు. అంతేకాదు ఒళ్ళంతా చెడి ఏ రోడ్డుప్రక్కో పడి మూలిగే కుష్టురోగికి కూడా."

"ప్లీజ్ దయచేసి అటువంటి విషయా ల్లోకి వెళ్ళొద్దు" జీవితాన్నందంగా వూహించుకునే బాబ్జీకి అటువంటి విష యాలను విని సహించే శక్తికూడా లేదు! సుకుమారంగా జీవితాన్ని గడిపేస్తున్న బాబ్జీని సిద్ధార్థుడిలా అంతఃపురానికి

బెదురు చూపులకు లేడి కళ్ళను గూర్చి వర్ణించినట్లే భవి ష్యత్తులో జరుగబోయే కార్యక్రమాన్ని లేడీ కళ్ళలో పసిగట్టవచ్చు!

రయితే నీ లాంటి మనుషులు నిన్నెంత అసహ్యించుకుంటారో ఆలోచించావా? ఆ పరిస్థితులలో సౌందర్య రాహిత్యం నుంచి నువ్వెంత నరక మనుభవిస్తావో వూహించుకొన్నావా?" ఇలాంటి ప్రశ్నలు వేసినప్పుడు బాబ్జీ ముఖం గంభీరంగా మారిపోయేది.

"అవును. అంత సౌందర్యాన్ని చూడలేక పోవడంకూడా మానసిక బల హీనతే. కాని నువ్వు చెప్పినట్టు నేను అందవికారంగా వుండడం సంభవిస్తే ఏ ఆత్మహత్యో చేసుకొనేవాణ్ణి."

పరిమితం చేయక పోయినా కార్డురాసి పారేస్తే కనకవర్షం కురిపించే ఖరీదైన జీవితానికలవాటు చేశారతని తల్లి దండ్రులు.

సుందరి మా క్లాస్‌మేట్. ఆమెలో విశాలమైన చిన్నకళ్లు. స్థూలకాయమూ చూసి పిల్లేషగు అని పేరుపెట్టారు. నిజానికి ఆ నిక్‌నేమ్ తగిలించిన వాళ్ళు సజాతీయులే. ఆమె క్లాసులో చేరినమొదటిలో అటెండెన్సు వేసినప్పుడల్లా ఆమె పేరు వచ్చేసరికల్లా ఘొల్లుమనేవారు. ప్రారంభంలో సుందరంటే బాబ్జీ బోల్డు జా

పడేవాడు. క్లాసులో చూడ్డానికే మనం యిబ్బంది ఫీలవుతున్నప్పుడు ఆవిడ రేపొద్దున్న లెక్చరర్‌గా వెళితే విద్యార్థులకు పాఠం యెలా హితవుగా వుంటుందని. నిజమే పాపం. వాళ్ళకు క్లాసు నమ్మంటే యెలా వస్తుందప్పుడు పైగా సైన్సు సబ్జక్టాయె ఏ మెడిసనో చదవాలంటే సీటురావడం కష్టము. అందుకని ఆ బ్రహ్మాంటూ ఒకడుంటే వాడికి అసిస్టెంటుగా కనీసం విద్యార్థినుల్ని సృష్టించడానికి విన్నప్పు వేసినా బాగుండేది.... ఇలా బాబ్జీ సానుభూతి చూపించినా 'వేళాకోళం కాదు. సీరియస్‌గా చెప్తున్నా' ననేవాడు ఆ వ్యాఖ్య ఆ అమ్మాయి యెక్కడ వినబడుతుందో పలకరిస్తుందోనని యెడం యెడంగా తిరిగేవాడు. ఆ విషయం కనిపెట్టి కావాలని ఆ అమ్మాయి చేత మాట్లాడించడానికి ప్రయత్నించే వాళ్ళు మిగతా అమ్మాయిలు.

మొదటి వాక్యాని కింత వుపోద్ఘాత మెందుకంటే సదరు సుందరికి అరవింద, ఉమ అనే యిద్దరు అందమైన రూమ్మేటులున్నారు. ఉమ మా క్లాస్‌మేట్. అరవింద యూనివర్శిటీ బ్యూటీ. ఆ అరవిందును బయటకు పిలవడానికి నా సహాయ మడుగుతున్నాడు బాబ్జీ. స్కూటరాగిన చప్పుడు విన్న సుందరి, తీరా యితగాడు ఫ్యాన్‌కి చీటీయిచ్చి పంపిస్తే ఆ అరవిందనే అందాలరాశి అలంకారం తెమలేలోపల చరచరా వచ్చేసి అవీ ఇవీ క్లాసుకి సంబంధించినవీ, సంబంధించనివీ అడిగేస్తుందని భయం. గులాబిపువ్వు- ముళ్ళ సామెతగా తయారయింది బాబ్జీ పని.

బాబ్జీ పెద్ద క్వాలిటీని చూడ లేకపోయినా అతడు వేసుకొనే టెర్లిన్ బట్టలు రాసుకొనే కునేగా మరికొళుందు సెంటు అతన్ని మోసే వాహనాన్ని చూసి ప్రేమించకపోయినా అతనంటే యిష్టపడేవాళ్ళు. ఎక్కడ కనిపించినా పలకరించేవాళ్ళు. సినిమాలకు, బీచ్‌లకు అతనితో తిరగడానికి యెగబడే అమ్మాయిలు బోలెడు మంది. అలా యెగిరిపడని అరవింద పరిచయం కోసం బాబ్జీ మా. శ్రీ. బొమ్మల్లో కళ్ళతో యెదురుచూసేవాడు.

అలాంటి బాబ్జీ ఒక రోజు అరవిందని బీచ్‌కిరమ్మని పిలవమంటుంటే ఆశ్చ

ఎడ్వాన్స్‌మెంట్

● ''నాకు మతిమరుపు చాలా అధికమైంది డాక్టరు గారూ!'' అన్నాడు రోగి.

''అలాగా - నా ఫీజు ముందుగానే చెల్లించండి? చికిత్స తరువాత!'' అన్నాడు డాక్టర్.



ర్యంగా వుంది. ఉమ, అరవింద కలిపి ఈ పూట బీచ్ కొస్తామని, వచ్చి పిలవ మని చెప్పారట.

"అరవింద రిజర్వుడుగా వుంటుంది గదా! నీతో బీచ్ కెలావస్తానంది?" వెళ్ళ బోయేముందు సందేహనివృత్తి చేసుకో వడం ఆరోగ్యానికి మంచిదని అడిగేశాను.

"అదే మన ప్రతాపం, మామూలుగా రావడంకాదు. ఈ రోజు అరవిందతో చెయ్యికూడాకలుపుతాను. అదీ ఉమఎదుట" ఛాలెంజ్ విసిరేశాడు.

"ఉమను సాక్ష్యంగా పెట్టి పెళ్ళికాని చేసుకోవడం లేదు కదా!" లేకపోతే పెళ్ళికాని పిల్ల కళ్ళతో కళ్ళయినా కల పొచ్చుగాని యింత తొందరగా చెయ్యి కలిపెయ్యడమే పోనీ అని చెయ్యేస్తే ఆ యయాతిచేతిని పెర్మనెంట్ చేసేసుకున్న దేవయాని కథ గుర్తుకొచ్చింది.

'ఆ ప్రమాదమేమీ లేదు. నీ కమ మానంగా వుంటే బెట్ చేస్తాను."

ఏమో డబ్బున్నపుడు చెయ్యి పట్టడాని కేముంది? అవసరమయితే మనిషినే పట్టె సాడనుకొని బయల్దేరదామని పైకి మాశాను—ఆకాశంలోకి కాదు. అంత కంటె అందమైన లేడీస్ హాస్టల్ టెర్రస్ కేసి అక్కణ్నుంచి బీచ్‌రోడ్‌లో లేడీస్ హాస్టల్‌కి వెళ్ళే స్టాప్ దగ్గర స్కూటర్ పార్క్‌చేసి నిల్చున్న మమ్మల్ని కొన్ని ఆకారాలు తొంగిచూస్తూన్నాయి. చదువు కుంటున్నట్టు పచార్లు చేస్తూనో....చీరలో లంగాలో ఆరవేస్తూనో.

ఇంతలో అప్ దిగివస్తున్న రెండు చీరకుచ్చెళ్ళుతాలూకు అలజడి నా గుండె లకు వినిపించి తీరా పరీక్షగా చూసేసరికి అరవింద, ఉమ అని స్పష్టంచేసి పారే శాయి.

"వాళ్ళే వస్తున్నారు. మరి నేనువస్తాను బ్రదర్, బెస్ట్ ఆఫ్ లక్" వాడుండమం టున్నా వినిపించుకోకుండా ఫుట్ పాత్ మీదుగా రామకృష్ణ మిషన్‌కేసి నడక సాగించాడు.

రామకృష్ణా మిషన్ దగ్గర్నుండి రోడ్డు అడ్డుపడి క్వాలిటీకేసి నడిచి బీచ్‌లో చొర బడ్డాను. బోయ్ మీట్స్ గర్ల్ బాపతు కథలురాసే లర్నర్స్ మొదలు చేయితిరిగిన రచయిత వరకూ తెగవర్ణించిన విశాఖ బీచ్‌ని చూస్తుంటే (మొదటిసారి కాదు) 'మూగ కాంచన కలరీతి' అన్నట్టుగా ఏదో చెప్పాలనుకాని ఏమీ చెప్పలేక పోయినా సాయంకాలపు పిల్లగాలుల్ని మాత్రం ఆస్వాదించగలిగే యువక హృద యానికూరట కలిగిస్తూ వాళ్ళెక్క డున్నారోనని చూసుకుంటూ మళ్ళీ అవైపే నడుస్తున్నాను.

లేడీస్ హాస్టల్ సెంటర్ దాటేను. కొంచెం ముందుకు వెళ్ళాను. ఇసుకలో యిద్దరమ్మాయిలూ ఓ అబ్బాయి కూర్చు న్నట్టు సంధ్య చీకటిలో మసకగా కని

పెన్తోంది. ఆత్రుతతో మరింత ముందుకెళ్లి చూశాను. సందేహం లేదు-వాళ్లే! బాబ్జీ అరవిందచెయ్యి పట్టుకొని వేళ్ళు, గోళ్ళు సుతారంగా మీటుతున్నాడు. అయ్య బాబోయ్, అసాధ్యుడే అనుకుని అబౌటర్న్ కొట్టేసి చీకట్లో కలిసిపోయాను.

* * *

ఆ రాత్రికి బాబ్జీని కలిసే అవకాశం లేకపోయింది. మర్నాడు మామూలుగా క్లాసుకొచ్చాడు బాబ్జీ. నేను మాత్రం ఉమ కనిపిస్తే అదోలా చూశాను. తప్పు చేసిన దానిలా - పోనీ చెయ్యడానికి కారణభూతు రాల్లా తల వంచుకుంటుందనుకున్నాను. కాని ఆ చిహ్నాలే లేవు. కాలేజీల్లోలా యూనివర్శిటీ గోడల మీద బాబ్జీ, అర విందల పేర్లు కనిపిస్తాయేమోనని కించిత్ భ్రాంతి పడ్డ నేను కొంచెం ఆశ్చర్యపడక తప్పలేదు. 'యూనివర్శిటీ స్టూడెంట్సు హృదయాలెంత విశాలం' అనుకున్నాను.

క్లాసయిన తర్వాత కాళ్ళా వేళ్ళా బడి బాబ్జీని బ్రతిమలాడాను విషయం చెప్ప మని. వాడికేమైనా వశీకరణ మంత్రమో, మూలికో దొరికుండాలని నా అనుమానం.

"అరవింద చెయ్యేకాదు గతనెల్లో బాటనీ వాళ్ళతో పిక్నిక్ వెళ్ళినప్పటినుంచి యూనివర్శిటీలో అందమైన ఆడపిల్లల చేతులన్నీ పట్టేశాను" వీడోదో వసంత మాసంలో మన్మథుడిలా మాట్లాడు తున్నాడే!



అవున్నా. అక్కయ్యా (అలా పిలిచే గర్ల్ ఫ్రెండ్) గెస్టుగా పిక్నిక్‌కి పిలిస్తే అక్కడ మరీ చేరబడిన వసంతికి సరదాగా జ్యోతిష్యం చెప్పాను. అంతే— అక్క డ్నుంచి నాకు రాదు మొర్రో అన్నా మీదబడి

చేతులిచ్చారు మిగతా ఆడపిల్లలు. సరే, చిట్కా దొరికిందని అవతారంమార్చాను. వసంత మన ఉమరూమ్‌లో నా గురించి చెబితే అప్పట్నుంచి అరవింద ఉమను చంపేస్తుందట. తనకూ్కడా చెప్పించ మని. అదీ విన్నటి విషయం....'' బాబ్జీ విజయగర్వంతో నవ్వుతున్నాడు.

''నీకు నిజంగా జ్యోతిష్యం రాదా?'' అనుమానం తీరక అడిగాను.

''రాదు సరికదా, నమ్మకంకూడాలేదు. కాని వాళ్లు వింటేగా'' చరిత్రేకాదు. పురాణంకూడా పునరావృతమవుతుం దనుకున్నాను. అర్జునుడులాంటి బాబ్జీని చూస్తూ.

కథా కమామిషూ చెప్పేసి సస్పెన్స్‌కి మంగళం పాడేసిన బాబ్జీ చెయ్యిని 'హాయ్' అంటూ మెత్తగా నొక్కేసి స్కూటర్ ఎక్కేశాను. లైబ్రెరీదగ్గర గుమి గూడిన ఆర్ట్సు కాలేజి అమ్మాయిల తల ల్లోని పూల వాసనలను దూసుకుంటూ స్కూటర్ పరుగెత్తింది.

* * *

లేడీస్ హాస్టల్‌లో మమ్మల్నిద్దర్నీ ప్రేమపక్షులుగా చెప్పుకొనే పాత పరి చయం ఉమది, నాదీ! అందుకే ఆ రోజు వాళ్ళను పిలవమని బాబ్జీ నన్ను కోరడం! ఎప్పుడైనా వాళ్ళ హాస్టలుకి వెళితే గార్డె నులో కూర్చుని చదువుకి సంబంధించిన విషయాలతో బాటు పిచ్చాపాటీ మాట్లాడు కోవడంకూడా పరిపాటి.

ఓ ఆదివారం సాయంకాలం లేడీస్ హాస్టల్ గార్డెన్‌లో కూర్చుని అవీయివీ చెప్పుకుంటున్న సందర్భంలో ఉమ విశ్వ విద్యాలయ విద్యార్థుల శాస్త్రీయ దృక్పథం గురించి లెక్చరు దంచేస్తుంటే సడెన్ బ్రేక్ వేశాను.

''ఈ స్థాయిలో కూడా జ్యోతిష్యాన్ని నమ్ముతున్న వాళ్ళింత మందున్నప్పుడు శాస్త్రీయ దృక్పథం సామాన్యుల కెలా సాధ్యం?''

ఉమ ఆశ్చర్యంగా చూసింది.

''మరో రహస్యం చెప్పనా? మీ రను కుంటున్నట్టు బాబ్జీకి జ్యోతిష్యం రాదు....''

"అంత కంటె మంచి రహస్యం చెప్పనా? మీ రనుకుంటున్నట్టు బాబ్జీకి జ్యోతిష్యం రాదని మాకు తెలుసు"

"మరి మీ రందరూ. ." ఆమె వైపు అయోమయంగా చూశాను సమాధానంగా ఉమ అందమైనా లేడీకళ్ళు (కాదు....కాదు లేడీ కళ్ళు) చిలిపిగా మిలమిల్లాడాయి! *

శ్రీమతి యద్దనపూడి సులోచనరాణిగారి ఆశలశిఖరాలు యథాతీతిగా మార్చి నెల నుంచి ప్రచురించబడుతుంది.

—మేనేజర్

తస్మాత్ జాగ్రత! జాగ్రత!

ఆదేమిటి సార్ ! అలా పారిపోతున్నారు — అతనేం అప్పులు పీల్చే అప్పారావుకాడు — జేబులుకొట్టే జోగారావుకాడు — టీకాలాయనా కాడు — పన్నులాయనాకాడు — భీమారావు — ఏజంటు !

మీ రాబడి, ఖర్చులు, కష్టసుఖాలూ శ్రద్ధగా వింటాడు. మీ ఇరవైఏళ్ల తరువాత రాబోయే సమస్యలను ఊహిస్తాడు. పరిష్కారం ఆలోచిస్తాడు. సులువు పద్ధతిలో వాటికి మార్గాలు చెబుతాడు.

మీ మేలే అతని మేలు.

సర్వేజనాస్సుఖినోభవంతు అని ప్రార్థించడం అతని జీవన వ్యాపారం-జీవిత భీమా వ్యాపారం.

మీ భవిష్యత్తు సమస్యలు అతని చేతుల్లో వుంచండి.

జీవితభీమానం
మించినది మరియేదియుంలేదు



SP LIC 23 71

పెద్ద కధ



(గత సంచిక తరువాయి)

సంక్రాంతి చంకలెత్తనీయడం లేదు. ఎంత చలిగా వున్నా మసక చీకటిలో లేచి పోవడం అలవాటు అయింది హరనాధ్‌కు. లేచి నోట్లో నీళ్లు పోసుకొని నిన్న తెచ్చి పెట్టుకున్న వేపపుల్ల నోట్లో పెట్టుకొని క్రిందికి దిగాడు.

సావిత్రి మంగి ప్రాణం తీస్తోంది వాకిట్లో వాకిట నిండా కళ్ళాపి చల్లిస్తూ

"నీ మొహంలా చల్లావ్. కొండ మంగలి తల గొరిగినట్టు అక్కడింతా-ఇక్కడింతా చల్లితే ముగ్గు ఎలా వేయాలే? నిండా-ఒత్తుగా జల్లు."

"ఇంకెట్లా చల్లేదమ్మా? బాగానే చల్లుతున్నాను కదా?"

"వంగి చల్లు. గోడల మీద పడనీయకు. అసహ్యంగా కనబడమా?"

"ఏ రేతి కింద పని చేయడం చాలా

కష్టమే! ..." అన్నాడు హరనాథ్ హాస్యంగా.

"మీరు రండి ఒకనాడు నా కింటికి. కష్టమో, సుఖమో తెలుస్తుంది అనుభవ పూర్వకంగా!"

వంగి గబగబా ముగ్గు కర్రలు వేసే స్తున్న సావిత్రిని తదేకంగా చూస్తున్నాడు హరనాథ్. "ఏ పని చేసినా చేతిలో ఖచే వడి!"

అందమైన అమ్మాయికి చలాకీతనం మరింత ఆకర్షణీయం!

అడకం తప్ప పూర్వంలా తిరిగి అన్ని పనులూ చేయక పోయినా తన పనులు తను చేసుకోగలవరకైనా వస్తే తిరు పతిలో కళ్యాణోత్సవం చేయిస్తానని మొక్కుకొన్నారు రావుగారు. జరుగ వలసిన వైద్యం సక్రమంగా జరుగుతూనే ఉంది. ఏ మందు వాడకానికైనా ఒక నిముషం అటు ఇటు కాకుండా నర్సు కంటే ఎక్కువ శ్రద్ధ చూపే సావిత్రి ఉండగా జరుగనిదేముంది?

హరనాథ్ తిరిగి వచ్చేటప్పటికి పెరట్లో

పోల్కంపల్లి శాంతాదేవి

సావిత్రి ముగ్గు బుట్ట తీసుకొని ఇంటి లోకి వెళ్ళిపోయే దాకా నిలబడి, పొలానికి వెళ్ళిపోయాడు హరనాథ్.

ఒక్క లోపం తప్ప సంక్రాంతి, విందుగా ఆనందంగా వచ్చింది రావుగా రింటికి. ఏనాడూ చూడని, ఏ మూల చూచినా ధాన్యలక్ష్మి పచ్చగా మెరిసి పోతుంది. కొత్త కొత్త పద్ధతులతో సమృ ద్ధిగా పండించిన హరనాథ్ మీద తల్లి దండ్రుల ప్రేమాభిమానాలు రెట్టింపు అయ్యాయి. అన్నీ ఆనంద జనకంగానే ఉన్నాయి. రావుగారి చెయ్యి మామూలుగా

తులసికోట దగ్గర ఉప చేత పాలు పొంగి స్తోంది సావిత్రి.

నలుచదరంగా ఎర్ర మట్టితో అలికి అంచులకు పచ్చ పిండితో ముగ్గు పెట్టి మధ్య పిడకల మీద సున్నం పట్టించి కంఠానికి తాంబూలకంకణం కట్టిన కొత్త గురిగి పెట్టింది. చుట్టూ పసుపు కుంకు మలు విందుగా మెత్తుకొన్న గొబ్బెమ్మలు కొలువు తీర్చాయి. వాటి చుట్టూ అయిదు వరుసల పసుపు దారాల కైవారం. తులసి కోట పక్కగా పీట వేసి సొమ్ములతో, కొత్త బట్టలతో అలంకరించిన బొమ్మను కూర్చోబెట్టింది. ముందు దీప ధూపాలు,

నుగ్గు పిడకలు రాజీ పొగ చుట్టుకు పోయి కళ్ళలో నీళ్లు తిరుగుతూంటే పారి పోయింది ఉమ.

కుతూహలంగా చూస్తూ నిల్చొన్నాడు హరనాధ్. పాలు పొంగి ఏ దిక్కు పడ తాయోనని.

పుస్సుమని పొంగి చుట్టూ పడ్డాయి పాలు

''అంతటా పాడి పంటలు సమృద్ధిగా ఉంటాయి!'' తృప్తిగా నిట్టూర్చింది సావిత్రి. పెసరపప్పు పాలలో వేసి ఉడి కిస్తూ. ''స్నానం చేయండి తొందరగా. పాయసం ఆరగించరూ?''

''పూర్తిగా చూడనీ! నీ పాయసం ఆ బొమ్మకు నైవేద్యం పెడతావా?''

''అవును మరి.''

''బొమ్మకెందుకు పెట్టాలి?''

''ఆ అర్థాలన్నీ నాకు తెలియవు, బాబూ! నేనేం సర్వజ్ఞురాలినా? ఇది పిల్లల వేడుకలలో ఒకటి'' చిన్నపిల్లలా మూతి తిప్పుతూ చేతులు తిప్పుతూ సావిత్రి చెబు తూంటే ముచ్చటగా నవ్వుకొంటూ కది లాడు హరనాధ్.

పాయసం అందరికీ పెట్టాక మిగిలింది గురిగిలో అలాగే ఉంచుతూ పెద్ద గొంతు కతో మూషికాల్ని సంబోధిస్తూ. 'ఓ ఎలుక రాజుల్లారా! ఈ పాయసం ఆర గించి మా వస్త్రాలు కొట్టకండి. మా ధాన్యాన్ని ఒలిచి పొయ్యకండి. మాయందు అనుగ్రహముంచండి.'' అంటూ విన్న వించింది సావిత్రి

పొద్దుటినుండి వెనుక వెనుకే తిరుగు తూన్న హరనాధ్ ఈ తంతు చూచి ఒకటే నవ్వు! ''మూఢ నమ్మకాలని ఒకరిని విమ ర్శిస్తావు గాని నీ పనేమిటి?''

'మూఢ నమ్మకమే అనుకోండి ఐతే జీవితానికి యిలాంటివి ఒక అలంకారం. ఈ పని చీమకు కూడా హాని తల పెట్టేది కానప్పుడు మూఢ నమ్మకమైతే ఏం పోయింది?''

''సరి, ఎలా మాట్లాడినా చెల్లుతుంది మీ ఆడవాళ్ళకు.''


''ఓహోబ్బో! ఆడవాళ్ళ గురించి భలే తెలుసు!'' నవ్వుకొంది తమాషాగా.

సాయంత్రం బొమ్మల కొలువు, భోగి పళ్ళ పేరంటం అయ్యేప్పటికి రాత్రి ఏడు అయింది.

ముత్తయిదులకు పరిచిన జంబుఖానా ఎత్తి అంతా శుభ్రం చేసి, ముందు పిల్ల లకు అన్నాలు పెట్టేసి తల్లి దగ్గరి పడుకో డానికి పంపింది సావిత్రి. తరువాత రావు గారి భోజనం కూడా అయిపోయింది.

''అమ్మా, వడ్డించనా నీకు?''

''ఇంకా హరి రాలేదెందుకో! చీకటి కాలం. ఇంత రాత్రి దాకా పొలంలో ఉండొద్దని చెప్పాలి. పెట్టు పద. పొద్దుటి



నుండి నువ్వూ అలిశావు. వాడొస్తే నే పెడతా గాని నువ్వూ తినేసి పడుకో,'' వాత్సల్యంగా అంది కళ్యాణి. అన్నదే గాని అందరికీ పెట్టేసికాని సావిత్రి తినదని తెలుసు.

నిజంగా కూడా కొడుకు వచ్చేప్పటికి పిల్లల మధ్య గురక కొడుతూంది కళ్యాణి.

హరనాథ్ రాగా చూచిన సావిత్రి అతడు గుడ్డలు మార్చి వస్తాడని కాస్సేపు ఎదురు చూచింది. పది నిమిషాలు-పావు గంటా గడిచినా అతడు క్రిందికి దిగలేదు. 'తొందరగా భోంచేసి పోతే బాగుండేది. ఉదయం నుండి క్షణం విరామం లేని పనితో అలసి పోయింది దేహం. నిద్ర తోసుకు వస్తూంది' అనుకొంది కాని వెళ్ళి పిలిచేదాక వచ్చేట్టు కనిపించలేదు 'ఓ. మళ్ళీ పైత్యం ప్రకోపించినట్టుంది.''

నెమ్మదిగా మెట్లెక్కి గదిలోకి తొంగి చూచింది సావిత్రి. గుడ్డలు కూడా మార్చకుండా ఏమిటో ఆలోచనగా అవతలికి చూస్తూ నిలబడ్డాడు హరనాథ్. కిటికీ చెంత టేబిల్ మీద విప్పి పరిచిన కర్చీఫ్‌లో దోసెడు సన్నజాజులు తెల్లగా రేకులు విచ్చుకొని ఘుభాళిస్తున్నాయి.

"భోజనానికి రారూ?" మృదువుగా పిలిచిన సావిత్రి పిలుపుకు ఇటు తిరిగాడు.

పుల్ వాయిల్ పువ్వుల చీరలో ఎంత బాగుంది సావిత్రి! ఇంట్లో అందరికీ కొత్త బట్టలు తెస్తూంటే, తల్లి చెప్పింది— సావిత్రికి మంచి చీర తెమ్మని. ఎన్ని చీరలో చూచాక, చివరికీ పుల్‌వాయిల్ పువ్వుల చీర సావిత్రికి బాగుంటుందని తీశాడు హరనాధ్.

తదేకంగా చూచాడు హరనాధ్. నుదుట చెదిరిన కుంకుమ. రేగిన ముంగురులు. అలసిన కళ్ళు. మైకం కమ్మింది హరనాధ్‌కు. యధాలాపంగా కిటికీ అవతలికి చూస్తూ చటుక్కున అరిచాడు: "పాము. తాచుపాము."

"ఎక్కడ?"

"మల్లె తీగల్లో చుటుకొని."

"మరి దూరంగా జరగండి మీరు."

కొట్టుకొంటున్న గుండెలతో గదిలోకి వచ్చేసి కిటికీ దగ్గరికి పోబోతున్న సావిత్రి మీద సన్నజాజుల వర్షం కురిసింది.... 'అమ్మ దొంగా!' నివ్వెరపాటు నుండి తేరుకోక ముందే అతడి బాహువల్లరిలో బంధింపబడి పోయింది. ముఖాన్ని ముద్దులతో ముంచేస్తూ ఆమె సుకుమార తనూవల్లరిని గాఢ పరిష్వంగంలో నలిపివేయసాగాడు కట్టలు తెగిన ఉద్వేగంతో.

కంపిత స్వరాన చెవిలో గుసగుసలాడాడు. "నువ్వు నా దానివి కావాలి, సావిత్రీ! నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నిన్నెలా నమ్మించాలో తెలీడం లేదు. 'నాలో ..అణువణువూ నిన్నే కోరుతూంది''

అతడి కౌగిలిలో-వేడిగా తగులుతూన్న అతడి స్పర్శలో కొన్ని క్షణాలు ఏవో అర్థం కాని భావాలతో, తన్మయత్వంతో సరసి అలలపై సరోజంలా తేలిపోయింది సావిత్రి. కళ్ళు మత్తుగా మూతలు పడిపోతుంటే బలవంతంగా తెప్పరిల్లి విడిపించుకో బోయింది ఆ దొ క ఇనప సంకెల—ఉహుఁ, ప్రణయ శృంఖలం. చిత్రంగా గుండెలు స్పందిస్తూంటే అసహాయంగా, అలసటగా చూచింది సావిత్రి.

"నీకు ఇష్టమైతేనే—బలవంతం చేయను." ఆమెను వదిలేసి వెళ్ళి పక్కమీద వాలిపోయాడు, ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకొంటూ.

దోసిట్లో ముఖం దాచుకొని పరుగెత్తి పోయి తన పక్క బట్టల మీద పడింది సావిత్రి.

ఆ రాత్రి ఆ ఇద్దరికీ భోజనాలూ, నిద్రలూ ఉంటే ఒట్టు.

ఆ తరువాత కొద్దిరోజులకే, మిత్రుడు మురళి పెళ్ళి శుభలేఖ అందుకొని పట్నం వెడుతూ సావిత్రితో నవ్వుతూనే అన్నాడు హరనాథ్: "ప్రియంవదను కలపివస్తాను, నీలకాంత సంగతులేమైనా తెలుస్తాయేమో!"

''తెలిసేదేమిటి? ఎవడినో తీసుకొని లేచిపోయిం దంటిరిగా?''

"అది ప్రియంవద నాటకమోఏమో!'"

"నీలకాంత కనిపించితే?" నవ్వు దాచు కొంటూ అంది సావిత్రి.

''అగుపిస్తే ఆలోచించేది ఏం లేదు' చటుక్కున పెళ్ళాడేసి తీసుకువస్తాను. ఈ సతీసావిత్రి ఎలాగా నన్ను కరుణించడం లేదు. నీ పోలికలో ఆవిడను చూచుకొని అదే సావిత్రి అనుకొంటాను'' అన్నా డతను. వచ్చేనవ్వును పెదవుల మధ్య బిగదీస్తూ.

* * *

సరిగ్గా ముహూర్త సమయానికే వెళ్ళాడు హరనాథ్. తలంబ్రాలు పడుతూనే లేచివచ్చి మిత్రుడిని గదిలోకి తీసుకువచ్చాడు మురళి. ''అబ్బా! ఎన్నాళ్ళకురా చూడడం? కులాసాయే గదా!" అన్నాడు సంతోషాతిశయంతో హరనాథ్ భుజాలమీద చేతులువేసి.

'' లవ్‌మేరేజ్ రా!'' అని అడిగాడు' పెళ్ళిపీటలమిదే వధూవరుల చనువునూ సరసాలనూ సరదాలనూ చూచాడుగనుక

''ఒక విధంగా అంతే అనుకో.''

"అంటే?''

''మా మేనమామ కూతురే కదా. కొంచెం లౌమిడికాం లాంఛనప్రాయంగా ఎలా ఉంది నీ చెల్లెలు?"

''కాకిముక్కుకు దొండపండులా ఈ పుచ్చుమొగానికి అంత చక్కని పిల్లను ఎలా కట్టుకో బుద్ధిఅయిందిరా?'' హాస్యంగా మిత్రుడి భుజం చరిచాడు హరనాథ్.

' నీ పెళ్ళి శుభలేఖ ఎప్పుడు?''

"ఏమో!''

' నీలకాంత జ్ఞాపకముందా?''

"నీలకాంత మా ఇంట్లోనే ఉంది'' తమాషాగా అన్నాడు మొదట్లో సావిత్రిని చూచి నీలకాంత అని తనుచేసిన హంగామా గుర్తుకు వచ్చి.

"తమాషా చెయ్యకు!''

చెప్పాడు సావిత్రి సంగతి.

"నువ్వు పొరపడలేదనిపిస్తుంది. నీలకాంత నిజంగా లేచిపోలేదట. ప్రియంవదతో పోట్లాడి ఇంట్లోంచి వెళ్ళిపోయింది. సంగతేమిటంటే నీలకాంత ప్రియంవద కూతురు కాదట ''

"ఆ!!" ఆత్రంగా వినసాగాడు హరనాథ్ పంటిక్రింద పెదవి అదిమిపెట్టి.

"బ్రాహ్మణ పిల్లను దొంగతనంగా ఎత్తుకువచ్చి పెంచుకొందట తల్లి చిన్నప్పుడే చనిపోయిందట. తండ్రి స్కూల్ మాస్టరట. ఎలా ఎత్తుకురాగలిగిందో,ఎలా పెంచిందో బోధపడని సంగతులు.''

ఆవేశంగా మురళి భుజాలు అదిమిపట్టి అడిగాడు: ''ఈ విషయాలు ఎలా తెలిశాయి నీకు!''

"కొంత ప్రియంవద వల్ల, కొంత అనాధ శరణాలయంలోని యువతులవల్ల"

ఒకనాడు మధ్యాహ్నం గొడ్లకొట్టంలో సావిత్రి ఉబుసుపోకకు తనకథ చెప్పడం గుర్తువచ్చింది హరనాధ్‌కు. 'ఎంత తెలివైంది కాకపోతే అంత పగడ్బందీగా కథ అల్లిందీ? సానిదాని పెంపకంలో జాణతనం అబ్బకుండా ఎలా పోతుంది గాని.' అనుకొన్నాడు ఆశ్చర్యంగా. ఈక్షణంలో సావిత్రి ఎదుట నిలబడితే 'ఎలా తప్పించుకొంటా విప్పుడు!' అని నిలదీయాలన్న ఆవేశం చెలరేగుతోంది. బస్సురేక ఆ రాత్రి అడ్డమైంది గాని....

10

తెల్లగా తెల్లవారింది.

"బాబాయ్ లేచారా? అంటూ రావుగారు లేచీలేవకముందే బొగ్గు, నీళ్ళతో వచ్చి పలకరించే సావిత్రి ఈ వేళ ఇంకా రాలేదు. రావుగారు లేచి చాలాసేపటినుండి ఎదురు చూస్తున్నారు ఆమెకోసం.

"సావిత్రి వచ్చిందా?" అంటూ కళ్యాణి వచ్చింది.

"ఏదీ? అవతల లేదూ!"

"ఎక్కడా కనిపించకపోతే?" అందామె కంగారుగా మరొకసారి అంతటా కలయజూడడానికి వెడుతూ.

గంటా... రెండు గంటలు.... చూడవలసిన చోట్లన్నీ చూచి సావిత్రి ఎక్కడికో వెళ్ళిపోయిందన్న నిర్ధారణకు వచ్చేస్తున్న సమయంలో హరనాధ్ దిగాడు.

"సావిత్రి కనిపించడం లేదు. హరీ ఎక్కడికో వెళ్ళిపోయింది"

"పారి పోయింది" అన్నాడతడు సాలోచనగా దాచుకోలేని ఆవేదనతో.

"పారి పోయిందా? పారి పోవలసిన అవసరమేముంది?" హఠాత్తుగా పెట్టెలో తన సొమ్ములన్నీ చూచుకోవాలని గబగబా వెళ్ళిపోయింది కళ్యాణి.

భారంగా పైకివచ్చి చేతిలో గడ్డం ఆన్చుకొని చాలా సేపు విస్తేజంగా కూర్చుండి పోయాడు హరనాధ్. అంతు లేని విషాదంలో హృదయం మునిగి పోయింది. మనిషిమాయమై పోయాక ఆమెను ఎంతగా ప్రేమిస్తున్నది అందనా అందకుండా పోతున్నట్టవిపించింది. 'నువ్వు సావిత్రివైనా నీలకాంతవైనా నువ్వే నాకు కావాలి. నువ్వే నాకుకావాలి.' తపనగా. ఆర్ద్రంగా అనుకుంటున్నాడు పదేపదే.

"హరీ, సావిత్రి ఈ చీటీలు వ్రాసి పెట్టిపోయింది. దేవుడి అరుగుమీద" అంటూ రెండు కాగితాలు తెచ్చి కొడుకు చేతిలో పెట్టింది కళ్యాణి.

తెలుగులో ఉమాపతిరావుగారికీ, ఇంగ్లీషులో హరనాధ్‌నూ సంబోధిస్తూ వ్రాసింది సావిత్రి.



హరనాథ బాబూ!

సావి తినవే బుకాయించేఅవసరమింక లేదు. అయితే మీకుతెలిసిన నీలకాంతనూ కాదు నాపేరు. పరమపావని ఆ కథ ఇప్పుడు చెప్పడం అప్రస్తుతం అనవసరం. ఎప్పుడో ఒకప్పుడు రహస్యం బయట పడకపోదు అల్లరి పడక ముందే వెళ్ళి పోతున్నాను—పావని''.

రెండో కాగితం తీప్పాడు వణుకు తున్న చేతులతో.

''బాబాయ్‌కి,

తప్పని సరిగా వెళ్ళి పోతున్నాను. మీ గురించి నా కెంతో బెంగగా ఉంది, పరాధీనులైన మీరంటే నా కంతు లేని సాను భూతి. సేవాతత్పరత కలుగుతూంటాయి. అమ్మబొత్తిగా ఓపలేని మనిషి. డబ్బున్న వాళ్ళుగనుక మీ కొడుకులు ఒక మనిషిని పెట్టవచ్చుగావి. అమెలా మీ అంగ విహీనత అసహాయత స్ఫురించకుండా

సేవచేయగలని వస్తుందన్న నమ్మకం లేదు. మిమ్మల్నీ స్థితిలో వదలిపోతున్నందకు నన్ను క్షమించండి. బాబాయ్! ఎక్కడ ఏ స్థితిలో ఉన్నా మంచంలో మీ విశ్రపహాయతే నాకు గుర్తు వస్తుందను కొంటాను. ఇట్లు. పావని.''

రెంటి సారాంశం విని అయోమయంగా ప్రమాన్పడి పోయింది కళ్యాణి." అయితే మధ్యలో ఈ నీలకాంత ఎవరు?''

ఇరకాటంలో పడ్డాడు హరనాధ్. ఒక దుర్భరక్షణంలో జరిగిన పరిచయం నీల కాంతది. ఆ పరిచయం గురించి తల్లికి వివరించే సాహసం ఆతడిలో లేదు. ఆ కథ తెలిపినందువల్లే సావిత్రి తన నెంతో నీచంగా చిత్రించుకొంది. మరోసారి అలాంటి బుద్ధి తక్కువ పని చేయకూడదనుకొని, సావిత్రిలాగే చమత్కారంగా కథ అల్లాడు. ''నీలకాంత అని కాలేజీలో క్లాస్‌మేట్ అంతా సావిత్రి పోలికలోనే ఉంటుంది. సావి వాళ్ళ అమ్మాయి. ఏవో కథలు ప్రచారంలో ఉన్నవి ఆమె గురించి. రెండేళ్ళ క్రితం హఠాత్తుగా ఇంట్లోంచి పారిపోయిందని మాత్రం తెలుసు. ఇక్కడ సావిత్రిని అవే పోలికలలో చూచి ఆ పేరుతో వచ్చి యిలా చేరిందేమోనని భ్రమపడి ఒకసారి నిలదీశాను. కాదంది, తనో పేద బడిపంతులు కూతురనని తల్లి చిన్నప్పుడే పోయిందని, సవతి తల్లి సహజవాత్సల్యంతో చూచినా ఏవో పేదరికమైన ఇబ్బందుల్లో పెరిగానని ఏదో కథ చెప్పింది. ఇప్పుడేమో పరమపావనినంటుంది! అంతా చిత్రంగా ఉంది సావిత్రి సంగతి''.

ఆవిడ బుగ్గన వేలుంచుకొంది. "రాజమ్మ కూడా నాటకమాడిందన్న మాట నాకు మరో విధంగా చెప్పింది సావిత్రి కథ. తల్లి చిన్నప్పుడే పోతే తల్లి వంటలు చేసుకు బతికేదని, ఆ తల్లికూడా ఈ మధ్యే చని పోయి ఆ పిల్ల ఒంటరిదై పోతే జాలిపడి తీసుకు వచ్చానని ఎంత ప్రేమగా చూచుకొంటే అంత ప్రాణమిచ్చే పిల్లని చెప్పి అప్పగించి పోయింది.''

ఇప్పుడు నిజం తేల్చడానికి రాజమ్మ భూమ్మీద లేదు.

సావిత్రి వెళ్ళిపోయినా, పారిపోయినా ఆమె స్థానం తీరనిలోటుగా కనిపించ సాగింది అందరినీ.

ముఖ్యంగా అంతులేని దీనావస్థలో మునిగిపోయారు రావుగారు. సావిత్రి ఇక లేదు. రాదు అనుకొంటే కన్నీళ్ళు బొట బొటా కారి పోతున్నాయి.

''దిగులు పడతారేం. నాన్నా? సుధకు ఇప్పుడే వ్రాస్తాను. మంచి నర్సును పంపించమని. సావిత్రి అన్నీ చూచుకు పోతుంటే నర్సు గురించి ఆలోచన రాలేదింతవరకు" తండ్రికి ధైర్యం చెప్పాడే గాని. సావిత్రి లేని లోటు ఏనర్సూ తీర్చ లేదని తెలుసు హరనాధ్‌కు

(సశేషం)

కొన్ని నిజాలు

—'రాజా'

స్టాలిన్, చర్చిల్, రూజ్‌వెల్టు ఈ ముగ్గురు ప్రపంచ నాయకులు శాంతిచర్చల నిమిత్తమై కలసి కారులో వెళుతున్నారు. కారుకు అడ్డంగా బాగా బలిసిన ఎద్దు వచ్చి నిలబడింది. కారు ఎటు తిరిగితే అటు అది తిరుగుతూవచ్చింది భూమిపై కాలుదువ్వుతూ కొమ్ములతో కారుని ఢీకొనాలని తయారైంది

చర్చిల్ కారుదిగి "ప్రజాస్వామ్యంలో పశువుల పాత్ర" అని చిన్న స్పీచ్ యిచ్చి దాన్ని పొగుడుతూ మాట్లాడాడు.

ఎద్దు ఏమాత్రం కదలలేదు. మీదమీదకు దూకబోయింది. చర్చిల్‌వచ్చి కారులో కూర్చున్నాడు. రూజ్‌వెల్టు కారుదిగి "తను జీవిస్తూ ఇతరులను జీవింపచేయటమే అందరి కర్తవ్యమని శాంతిప్రవచనాలు పలికి దువ్వబోయాడు.

అయినా ఎద్దు మొరాయించింది. కాలు దువ్వుతూ నిలబడింది. చివరలో స్టాలిన్ దిగి ధైర్యంగా దానిదగ్గర కెళ్ళి చెవిలో ఏదో చెప్పాడు. మరుక్షణమే పొడుతీస్తూ పరారై పోయింది. "మీరు దాని చెవిలో ఏం చెప్పారు?" అని ప్రశ్నించారు ఇద్దరూ.

స్టాలిన్ నవ్వుతూ "సమిష్టి వ్యవసాయ కేంద్రానికి పంపిస్తాను జాగ్రత్త! ఆ మాటతో ఎలా పరుగెత్తిపోయిందో చూశారా!" అన్నాడు.

* * * *

ఇద్దరు విద్యార్థులు కలకత్తాలో రైలెక్కి ఒక కుగ్రామంలో దిగారు. వారితో పాటు మరో వ్యక్తికూడా దిగాడు. విద్యార్థులిద్దరూ టిప్‌టప్‌గా దొరబిడ్డలలాగున్నారు. గుడ్డ లెక్కడ నలుగుతాయోనని జాగ్రత్తపడుతున్నారు ప్లాట్‌ఫారంపై నిలబడి ఎవరి కోసమో వెతుకుతూ అటుఇటూ చూస్తున్నారు

వారితోపాటు దిగినవ్యక్తి వాళ్ళదగ్గరకొచ్చి "ఎవరికోసం చూస్తున్నారు?" అన్నాడు.

"కూలివాడికోసం ఇక్కడ ఎవడూ కనపడ్డేం' అన్నా డొకడు.

"అరె! రెండు చిన్న సూట్‌కేసుల్ని మోయడానికి కూలోడు కావాలా! ఎవరి పని వాళ్ళు చేసుకొంటే తప్పేం" అన్నాడు ఆశ్చర్యపోతూ

"మేం కాలేజీలో చదువుకొంటున్నాం! కూలిపనికూడా చెయ్యమంటారా షేమ్ ....షేమ్" అన్నాడు రెండోవాడు.

"ఇంతకీ మీ రీ వూరు ఎందుకొచ్చినట్టు" అడిగాడు ఆయన.

"ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌గారి ఉపన్యాసం వినడానికి వచ్చాంలే" అన్నాడు మొదటివాడు

"సరే! ఆ రెండుపెట్టెల్ని ఇలా ఇవ్వండి! నేను మోసుకొస్తా" అంటూ ఆయన అవి అందుకొని వారు చెప్పినచోటుకి తీసుకొచ్చిపెట్టాడు.

విద్యార్థులు ఆయనకు డబ్బు ఇవ్వబోగా తీసుకోకుండా చిరునవ్వుతో వెళ్ళి పోయాడు. వారి కిదేమీ అర్థంకాలేదు. ఆ సాయంకాలం సభలో అధ్యక్షస్థానంలో కూర్చున్నవ్యక్తి చూసి బిత్తరపోయారు. తాము పెట్టెల్ని మోయించింది ఈశ్వర చంద్ర విద్యాసాగర్‌చేతనని తెలుసుకొని సిగ్గుపడారు.



ఫస్టు

కె మాధురి

'పేపరు రేటు పెరిగిందండీ!' అన్నాడు పేపరు కుర్రాడు సంచీలోంచి ఏదో బయటికి తియ్యబోతూ.

'ఎంతా.' అంది సీత.

'దిన పత్రిక రెండు రూపాయలు.' యింకా ఏదో చెప్పబోయాడు.

'సరే-సరే. మొన్న ఫస్టుకి బిల్లు పట్టుకు పోయావుగా! వచ్చే ఫస్టుకి చెప్పొచ్చుగా యిప్పట్నుంచీ ఎందుకా ముచ్చట' అంది.

'ఈ పదిహేను నుంచే పెరుగుతయ్యని మా సేటు చెప్పమంటే వచ్చానండీ!' అని తుర్రుమన్నాడు.

సీతకి యీ సంభాషణ గుర్తొచ్చింది

ఆమె తీరిక సమయాల్లో యింటి బడ్జెట్ నోటి లెక్కలు వేసుకుంటుంది. అందు లోంచి ఏ ఖర్చయినా తగ్గించ వీలవుతుందా అని. ఎటు తిరిగీ రావు తెప్పించుకునే దిన పత్రికా తను ఆరు రూపాయలిచ్చి పెట్టుకున్న అంట్లు తోమే అచ్చమ్మా తప్ప.... మిగిలినవన్నీ కనీసపు జీవితావసరాలకి సరిపడేవే!

రావు పేపరు ఒక్క రోజు రాకపోతే పిచ్చి గంగిర్లెత్తినట్టు తిరుగుతాడు. పేపర్లో తల దూర్చాడంటే అన్ని చికాకులూ మరచి తన్మయుడై పోతాడు.

ప్లాస్టిక్ బుట్ట పట్టికెళ్ళిన రావు ముచ్చటగా మూడు తెచ్చాడు. అవి కన్నెపిల్ల బుగ్గల్లాగా దోర దోరగా వున్నాయి.

'ఇవేమిటండీ!' అని విస్తుపోయింది సీత.

'అవి పావు కిలో! నలభై పైసలట' అన్నాడు రావు.

చిన్న పెరడుంటే కూరగాయలు కాయించుకోవచ్చు. గిరిగారన్నట్టు యింటింటికీ ఓ కుటీర పరిశ్రమలా—

ఇంటింటా కూరగాయల తోటలని

మనదేశ చరిత్ర పలుమార్లు తిరగేసినా కనుపించేది పైసా కూడా పెరగని గుమాస్తాగిరికి అంకితమైనవారి జీతాలు, తరగని వారి కష్టాలు.

ఆదేమంటే—

'ఓసి పిచ్చిదానా! నువ్విచ్చే పదిహేను ఇరవయ్యి పైసలకి ప్రపంచం మొత్తం వచ్చి తెల్లారేసరికి నీ ఒళ్ళో కూర్చుంటుంది చూడు' అంటాడు.

పోనీ ఆయన ఆల్పానందాన్ని ఎందుకు పాడు చెయ్యాలి. పేపర్ బొత్తిగా దండుగని అనలేం! నెలాఖరుకి అమ్మితే రెండు రూపాయలైనా వస్తాయి' అనుకుంటుంది సర్ది చెప్పుకుంటూ.

'టమాటాలు పట్రాండి' అంటే పెద్ద

గోరాగారు ఏనాడనగా చెప్పారు! ఇంటి చుట్టూ కొత్త కొత్తగా మూసింది. ఇంటి పక్క మురుగు కాలువ తప్పితే ఎలాటి రక్షణా లేదు. దొడ్డికేం కావలసినంత వుంది. గోడయినా పెన్సింగయినా పెట్టాలి. నీటివసతి వుండాలి. వీటికి ఎంత పెట్టుబడి కావాలి. అన్నీ వుంటే నెలకి యాభై రూపాయల కూరగాయలు కాయి. చొమ్మ.. తను చచ్చే చాకిరి చేస్తుంది. ఇవన్నీ ఆలోచనలుగానే మిగిలిపోతాయి సీతకి.

నానిగాడు చెంగు పట్టి లాగేసరికి పాలు

తోడు వెయ్యాలని గుర్తొచ్చింది. అర్ధ శేరు పాలంటే నాలుగు కప్పులు. సీతకి చిన్నతనం గుర్తొస్తుంది. వాళ్ళమ్మ పెరుగుమీద మీగడ తీసి సీత కంచంలో వేసేది. సీత బుబ్బున గోల చేసేది తినలేక.

తల్లి గుర్తొస్తే 'నువ్వెక్కడున్నావమ్మా! నా సౌఖ్యం-శాంతి సీతోనే పోయాయి. నా కష్టాలు చూడు' అనుకుంటోంది ఆవేదనతో.

పంచివాడి పాలూ, తమకి కాఫీ, మజ్జిగా అర్ధ రూపాయి తీసుకుని అంత కటికనీళ్లు పొయ్యటానికి వాళ్ళకి చేతులు ఎట్లా వస్తాయో—అదేదో దేశంలో అసలు పాలల్లో నీళ్ళు కలపటం అంటే ఏమిటో తెలీదట.


'మా ఆయన పెట్రోలు ఖర్చు పెరిగిందని బెంగ పెట్టుకుని మంచం ఎక్కాడు సీతా! నిన్నా-యివ్వాళా లేవలేదు....' అంటుంది ఎదురింటి విమల, వాళ్ళకి స్కూటరుంది వాళ్ళ పరిధిలో వాళ్ళకీ జీవితం యిరుకే కాబోలు.

పై మేడ అతను నెలకి మూడు వందల రూపాయల సిగరెట్లు కాలుస్తాడట కాస్త అటూ-ఇటూగా తమ నెల జీతానికి రెట్టింపన్న మాట. తమకి నెలలో ఒక పది మిగిల్తే ఎంతో ఆదా చేసినట్టూ ఒక పది అప్పు చేస్తే చెప్పరానంత బరువు....

తమ జీవితంలో ఒక నెల మరిచిపోలేనిది సీతకు.

సీత వాళ్ళన్నగారింటికి వెళ్తే అతను వంద రూపాయలు చేతిలో పెట్టాడు. అతను ఒక కలప అడితీలో గుమాస్తాగా వుంటాడు. అందులోనే అతని నిజాయితీకి వ్యాపార దోరణికీ మెచ్చి యజమాని ఒక అర్ధ వాటా ఏర్పాటు చేశాడు. పైన ఎల్. ఐ. సీ. ఏజంటుగా కొంత రాబడి వుంది సీతని తీసికెళ్ళి అంతో యింతో పెట్టి పంపుతూ వుంటాడు. సీత లేనికాలం పాల మినహాయింపులూ అవీ కలిపి పాతిక ముప్పయి మిగిల్చాడు రావు. అవీ యివీ కాస్త అటూ యిటూగా మాటయాభై రూపాయలయ్యాయి అవి ఎంత ధీమా యిచ్చాయి సీతకి.

ఏ వస్తువు చూస్తే అది నేను కొనుక్కోగలను అనుకునేది. ఇంకో యాభై చేరిస్తే రేడియో వస్తుంది. ఫాను కొనుక్కుంటే దోమల బాధ తప్పుతుంది. ఇన్ని ఆలోచనలు వస్తున్నాయి. మా యింటికి ఏ వస్తువు రానున్నదో అనుకునేది. ఏ వస్తువూ రాలేదు కాని పది నెల్ల నానిగాడికి జబ్బు వచ్చింది. ఈ రోజుతో పోతుందేమో - ఇవ్వాళ తగ్గిపోతుందేమో అనుకుంటూ అయిదూ పదీ తీసి ఖర్చు చేశారు. ఈ డాక్టర్లు ఎంత నిర్దయులో...కాగితం ముక్కమీద నాలుగక్షరాలు రాసిచ్చే దానికి అయిదు రూపాయలు ఫీజట....'భగవంతుడా! నాకు రేడియో వద్దు. ఫాను వద్దు. నా వూపిరి తీసుకుని నా బిడ్డను బ్రతికించు. మా చీకటి బతుకుల్లో చిన్న వెలుగు



విచ్చే పనికందు. వీడ్ని మటుకు మాకు దూరం చెయ్యొద్దు' అని వెక్కి వెక్కి ఏడ్చింది.

ఇరవై రోజులకి వాడికి తగ్గి యింట్లో తిరగటం మొదలు పెట్టినపుడు సీత మొహంలోకి జీవకళ వచ్చింది.

వెనకటి రోజుల్లో రూపాయి పెడితే చీరా-రూపాయిన్నర పెడితే బస్తా బియ్యం వచ్చేవట। అలాటి స్వర్ణ యుగం మళ్ళీ వస్తుందా? ఈ ఆధునిక యుగంలో ఎన్ని సౌకర్యాలున్నాయి. అన్నీ డబ్బున్న వాళ్ళకే గవి. నిజానికి సామాన్యుడు అందుకో ఏం అనుభవిస్తున్నాడు. కడుపులో కరకరలాడుతుంటే టైమ్ చూసింది. పన్నెండే। ఇంకా ఆయన రావటానికి గంట టైముంది. ఇవ్వాళ అప్పుడే ఆకలిగా వుంది. ఇంట్లో వున్నదాన్ని నాకే యిట్లా వుంటే ప్రొద్దుననగా గుక్కెడు కాఫీ నీళ్లు తాగి అంత దూరం ఆఫీసుకు నడుచుకుంటూ వెళ్ళిన ఆయనకి ఎంత ఆకలేస్తుందో అనుకుంటే ఆమె మనసు జాలితో కరిగి నీరయ్యింది

'ఇవాళ ఫస్టు గదూ-మరిచే పోయాను' అనుకుంది ఏదో గుర్తొచ్చినట్లు. 'ఇవ్వాళో రేపో జీతాలొస్తే సరుకులు తెప్పించాలి. డబ్బాలన్నీ వెల్తిపడి యింట్లో ఒకటుంటే ఒకటి లేక యిల్లు అయ్యవారి నట్టిల్లులా వుంది ఎవరో వాడూ మాలాటి వాడే నేమో।' అనుకుంది.

'సరిగ్గా ఒకటో తారీకు నాటికి఼ ఠంచనుగా ధరలు పెరిగి తీరుతాయి. ఏ నెలకా నెల ఒక రూపాయి పెరగటమే కాని ఒక పావలా ఆ బడ్జెట్ లోంచి మిగలటం జరగదు. మధ్య తరగతివాళ్ళ నడ్డి విరగ్గొడుతున్నారు' అనుకుంది. కవర్ల ధర, బియ్యం ధర, బట్టల ధర, పెట్రోలు-పప్పులు—అన్నీ నిష్పక్షపాతంగా పోటీలు పడి పెరిగాయి.


రావు ఎప్పుడొచ్చాడో లోపలికి—చొక్కా విప్పి హాంకీకి తగిలించి, జీతం తీసి సీత చేతిలో పెట్టాడు.

సీత మొహంలో ఆలోచన్లు అతను చదివాడేమో।

'ఇవొక్కటే పెరగలేవు. మన జీతం నూట అరవయ్యే సీతా।' అన్నాడు. *

ట్రాప్

ఐ.ఆర్. శశిధరుడు



రావు చూస్తున్నాడు.

సిగరెట్ పొగలు

సీతాలి అందం!

చూస్తున్నాడు.

సీతాలు గదివి ఊడుస్తోంది పైట ముందునించి నేలమీదపడి ఊగుతోంది.

సీతాలి అందం వొంపులు!

అనుకొంటున్నాడు —

'సీతాల్లో యవ్వనం వుంది అందం వుంది డబ్బులు లేవు. డబ్బు అవును తనదగ్గఱ చాలా వుంది డబ్బుతో అన్నీ సులువుగా సాధించొచ్చు. ట్రాప్ పన్నాలి.'

సీతాలు పని ముగించేసింది. బయటకు అడుగుపెడుతూ, వెనక్కు తిరిగి నవ్వింది. రావూ నవ్వాడు. సీతాలు వెళ్ళిపోయింది.

'-ఆనవ్వులో ఎంతగా ఆకర్షణవుంది! మరి, శరీరంలోవి ఒంపుల అందం! సీతాలి అందం తనకి పిచ్చి!'

టైం చూసుకున్నాడు. ఎనిమిది దాటి పదినిమిషాలు. ఆఫీసుకు టైం చాలావుంది.

మంచంమీద వెలకిలా పడుకున్నాడు. కళ్ళు మూసేసుకున్నాడు. సీతాలు గిరగిరా తిరుగుతోంది. నవ్వుతూ వెక్కిరిస్తోంది.

'నేను నీకు కావాలా మరి' అంటోంది తను దగ్గరగా వెళ్ళాడు. జడపట్టుకొని తనమీదకు లాక్కుంటున్నాడు. కెవ్వున అరిచేసింది సీతాలు.

కళ్ళు తెర్చాడు. నవ్వుకున్నాడు

'ఎలాగైనాసరే అదృష్టాన్ని పొందాలి. ఇంతవరకూ ఎందుకు ముందడుగు వెయ్యలేక పోయాడు తను? ఇంటివాళ్ళు రేపు సాయంత్రానికిగాని రారు. డాబా అంతకూ తను ఒకడు ఇపుడు. మంచి అవకాశం. వృధా చెయ్యకూడదు.'

నట్లుగా ఒప్పుకుంటుంది. వస్తుందా మరి? డబ్బు. సీతాలుకు పేదరికం దెయ్యం బయటపడాలంటే- డబ్బు!

—తనపని చాలా సులువు.

టైం చూసుకున్నాడు.

ఆఫీసుకు టైం అయిందే! రోజూ వెళ్ళే ఆఫీసు. వెధవ ఆఫీసు. ఈ రోజు వెళ్ళక పోతేనేం? అవును. తను ఆఫీసుకు వెళ్ళడు.

సీతాలు—

రేపు తను సీతాల్ని కొంటాడు! తినేస్తాడు అది ఖాయం!

ఊడిగం చేసుకు బ్రతికే అబలల జీవితాలను డబ్బుతో
వెలగడ్తే ఎదురయ్యేది అవమానం.
చక్కటి గుణపాఠం!

సిగరెట్ వెలిగించాడు. సిగరెట్ పొగలో సీతాలు సీతాలి అందం.

ఆఫ్టరాల్-సీతాలు సర్వెంట్-గరల్. తను సీతాల్ని సాధించటం చాలాసులువు!

-తను పెటికోట్ చీరను సీతాలి చేతిలో పెడతాడు. నవ్వుతూ తీసుకుంటుంది. తను దగ్గరగా జరిగి నడుంచుట్టూ చెయ్యేస్తాడు. ఓవేళ, ఒప్పుకోపోతే?- రెండు పదుల్ని చేతుల్లో పెడతాడు. ఛా! సీతాలి అందం రెండు పదులేనా? ఆరు పదులు కాదు వంద?

అవును. వందిస్తాను. అపుడు వచ్చి

ఖర్మ తను ఇలా ఆలోచిస్తున్నాడేమిటి? వళ్ళంతా బద్ధకం. సీతాలు తికేస్తోంది. సన్నగా తీగలా వుంటుంది. చక్కటిరంగు అందం అంతా కళ్ళల్లో వుంది, నడక మాత్రం?

—తను రోజూ ఎంతమందిని చూట్టం లేదు. సీతాలుకు పెటికోట్ శారీని చుట్టబెట్టేసి- రోడ్డుమీద నడిపిస్తే అందరూ చూసేది సీతాల్నే! ఎవరు పనికివస్తారు సీతాలి ముందు?

ఎందుకు తను డేర్‌గా ఎప్రోచ్ కాలేక పోతున్నాడు. చాలామందిని చూశాడు

ఇల్లాంటి ఆలోచన రాలేదేం? ఎందువల్లో? తను విజయం పొందగలడా? డబ్బు వుండగా ఆయుధం. తను గెలుస్తాడు. అవును తప్పక గెలిచేస్తాడు. దేర్ చెయ్యటంలో వుంది అంతా! తల బరువుగా వుంది. ఆలోచించటం మానెయ్యాలి.

కళ్లుమూసుకున్నాడు. నిద్ర కోసం చూస్తున్నాడు.

సీతాలుకు ఏరంగు చీర కొనాలి? ఏ రంగులోనైనా బాగుంటుంది. తనకు బ్లూ కలరంటే యిష్టం అవును బ్లూ కలర్‌లో తియ్యాలి. ఎంతడబ్బయినా సరే!

ఏమిటీ. మళ్ళీ ఆలోచిస్తున్నాడు! అపుడే పదకొండవస్తుంది. ఆకలి!

తనకు ఆకలి రోజూ ఉండేదేగా? వెధవ హోటలు కూడు అసలది కూడా అది? అయ్యరు డబ్బుల్ని తినేస్తున్నాడు? జేబుల్ని నింపుకుంటున్నాడు ఒకసారన్నా తృప్తిగా భోజనం కానివ్వాలు తను? ఎప్పుడూ అర్ధాకలే! అయ్యరుగాడు నరకానికి పోతాడు జనాలికడుపులు మాడుస్తూ వాడు మాత్రం బాగా పెంచేశాడు. రాక్షసపు వెధవ మొహానికి రెండంతస్థుల మేడ వాడి గదికి ఎయిర్ కండిషన్ కూడానూ!

ఏమిటీ వాడి గూర్చి ఆలోచిస్తున్నాడు తను? నరకపు కంపు వెధవ!

రేపు సీతాలుకు జ్వరం వస్తే? ఇక్కడకు రాదు. రాకపోతే తను ఎలా నక్సస వుతాడు! మళ్లీ అవకాశం వస్తు అసలు సీతాలికెందుకు జ్వరం వస్తుంది? రాదు రాకూడదు?

ఇవ్వాళ పాస్ చెయ్యాల్సిన బిల్లువుంది కంట్రాక్టరు వెధవది. రెండు చేతుల్తో పోగు చేసుకుంటున్నాడు. ఆఫీసరుకు వాడంటే తెగ యిష్టం. ఆఫీసరు....

కోతిలా గంతులేస్తూ ఉంటాడు కంట్రాక్టరు గాడిని నరకాని నవుతాడు. ఆఫీసరూ తింటున్నాడు. నువ్వూ తిన వోయ్ పర్లేదు.

తనకు డబ్బుంది పైగా. అమ్మా నాన్నలకు తను ఒకడే అ స్థంతానవదేగా! తను కంట్రాక్టరు దగ్గర తినాల్సిన అవసరం ఏముంది అసలు?

'కొంచెం మర్యాదగా మాట్లాడు పిచ్చి వేషాలెయ్యక'


మొహం చిన్న బుచ్చుకున్నాడు. ఆఫీసరుతో చెప్పుకొని వుంటాడు. ఆఫీసరు అవి వుంటాడు.

'అతనికి చాలాపరపతి వుంది. హాయిగా చేస్తున్నావు ఉద్యోగం. అతని జోలికి వెళ్ళొద్దు నువ్వు

తనంటే హడల్!

టైం పరిగెత్తేస్తుందేం? అపుడేమూడా? సీతాలు

అప్టరాల్ సీతాలికోసం ఇంతగా ఆలోచిస్తున్నాడేం తను? సర్వెంట్ గర్ల్!



తను చాలా యింపార్టెన్స్ యిస్తున్నాడు. ఇదంతా తను నచ్చినవటం వరకే తరువాత? బైటకు గెంటేస్తాడు. అది తర్వాత విషయం!

సీతాలు తనని గూర్చి ఆలోచిస్తూ వుంటుందా? ఏమో! ఏ మనస్సులో ఏముందో ఏం చెప్పగలం? తను సీతాలుకు శారీ యిచ్చేసి. డబ్బు చూపిస్తే ఎగిరి గంతెయ్యదూ?

అసలు తను ప్రయత్నం చెయ్యగలడా? ఎందుకు చెయ్యలేడు?

బ్లూ కలర్ శారీ-డబ్బూ!

తలనొప్పి ఎక్కువవుతూంది. కాఫీ! రోడ్డు మీదకు అడుగెట్టేయాలి. ముందుగా స్నానం చెయ్యాలి బడలిక అన్నా తగ్గుతుంది

రావు రోడ్డు మీదకు అడుగెట్టాడు. బస్సుమీద ఎటిప్స్ చేరాడు. స్వాగత్ లో టిఫెన్ కానిచ్చాడు. సిగరెట్ వెలిగించాడు. కారిడార్ లో నుంచొని రోడ్డుకు చూస్తున్నాడు. క్లాత్ ఎంపోరియం అర్చిల్లో అల్లుకు పోతూ చాలా చీరెలు రంగులవీ. డిజైన్లవీ!

మెట్లు దిగి క్రిందకొచ్చాడు. క్లాత్ ఎం

పోరియంలోనికి అడుగు పెట్టాడు. శారీ పెకెట్‌తో బైటకొచ్చాడు. సాయంత్రం వేళ చల్లగా వుంది అనుకున్నాడు.

తనకేనా యిలా వుంది? అందరికేనా? గదికెళ్ళి చెయ్యాల్సింది ఏముందసలు?

నడుచుకుంటూ టాంక్‌బండ్ చేరాడు బ్రిడ్జిపొడుగ్గా వెడల్పుగా! బ్రిడ్జిని తాకుతూ నీళ్ళ చప్పుడు. చల్లటి గాలి.

అప్పుడే వెలిగిన దీపాల వరుస ఆహ్లాదంగా వుంది. నౌబత్ పహాడ్ గోపురం ఎత్తుగా కనపడుతూంది. మెల్లెక్కి గోపురానికి దగ్గఱగా వొచ్చాడు. గొడుగు లాంటి గోపురం క్రిందగా నుంచున్నాడు. సిటీ అంతా కళ్ళకు కనపడుతూంది. అంతా దీపాల మెఱుపు.

సీతాలనడుం చుట్టూ చెయ్యేసి-నౌబత్ పహాడ్ మీదకు తీసుకొస్తే—? ఎంత బాగుండును? తను చెయ్యగలడా ఆ పని? ఊహూం! తనకూ సీతాలుకూ మధ్యగా పెద్ద అడ్డుగోడ. సీతాల్ని వెంట బెట్టుకొని రోడ్డు మీద త్రిప్పుతే తను ఎవరన్నా చూసేస్తే తన పరువేంగాను?

రేపు ప్రొద్దున్న తను సీతాల్ని....

సిగరెట్ వెలిగించి చుట్టూ చూస్తు న్నాడు చెవులకు తాకిన గాజుల చప్పుడు మెత్తటి నవ్వులు కళ్ళు చిన్నగా చేసి చూస్తూన్నాడు.

క్రోటన్స్ వెనకాల-చీకట్లో!

ఆడా—మొగా!

మెత్తని భాష. ఏమిటి మాట్లాడు కొంటున్నారు వాళ్ళు? అరె ఒకళ్ళ కౌగిలింతలో మరొకళ్ళు.

అంతగా ఎక్సైట్‌మెంట్ పొందుతున్నాడేమి టీతను? తనలాంటివాళ్ళుచాలా మంది ఫర్లేదు. తనొక్కడే కాదు. తనూ వాళ్ళ అడుగుజాడల్లో నడుస్తాడు. ఇక యిక్కడ వుండనే కూడదు. మెట్లు దిగేయాలి. తనెందుకు పానకంలో పుడుకలా వాళ్ళమధ్య!

మెట్లు దిగి క్రింది కొచ్చేశాడు. రోడ్డు మీద నడుస్తున్నాడు. చేతిలోని క్రొత్త శారీసీ చూస్తూంటే సంతోషం ఇది తన ప్రయత్నానికి ఎర?

హోటల్లో మెతుకులు కెలికేసి. గది కొచ్చేసరికి పది. చీరను టేబుల్ మీద జాగ్రత్తగా పెట్టాడు. ఇవ్వాళ పూర్తిగా అలిసి పోయాడు.

రావు చూస్తున్నాడు.

సీతాలు గదిని ఊడుస్తోంది. పైట ముందు వించి నేల మీదపడి ఊగుతోంది.

సీతాలి అందం పొంపులు!

మంచం దిగాడు గదిబయట కొచ్చాడు అంతా నిశ్శబ్దంగా వుంది. లోనికొచ్చి గడియ బిగించాడు. సీతాలు ఏమీ పట్టించుకున్నట్లుగా లేదు. తనపనిలో నిమగ్నమై వుంది. టేబుల్ మీదున్న శారీ తీశాడు.



మెత్తగా హాయిగా వుంది. జేబును తడిమి చూసుకున్నాడు. వంద రూపాయిల కాగితం జేబులో భద్రంగా వుంది.

సీతాలుకు దగ్గరగా నుంచున్నాడు సీతాలు చూస్తోంది. సీతాలి కళ్ళల్లో తన బొమ్మ స్పష్టంగా కనపడుతూంది.

చీరను సీతాలి చేతుల్లో పెట్టాడు. చెయ్యి పట్టుకున్నాడు బిత్తర పోయింది సీతాలు. సీతాలు రెండడుగులు వెనక్కి వేసింది. రావులో వణకు. మాట్లాడాలనుకుంటున్నాడు గొంతుక మాటల్ని నొక్కేస్తోంది. రావులో ఉద్రేకం పరవళ్ళు త్రొక్కుతూంది. రెండడుగులు ముందుకు వేశాడు. జేబులోంచి వందకాగితాన్ని తీసి సీతాలి చేతుల్లో కుక్కాడు. చెయ్యి మళ్ళీ పట్టుకున్నాడు.

—సీతాలి మొహం ఎఱ్ఱబడింది. కళ్లు ఎఱ్ఱబడ్డాయి. పెదాలు వణుకుతున్నాయ్. సీతాలి కళ్ళల్లోని తీక్షతకు రావు భయపడ్డాడు. రావుచేతుల్లోంచి చెయ్యి లాగేసుకుంది సీతాలు. చీరనూ. వందకాగితాన్నీ గదిమూలకు విసిరికొట్టింది. విసురుగా చెయ్యెత్తి రావుచెంపమీదబలంగాకొట్టింది.

ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు రావు. శరీరం వణుకుగా వుంది. చుట్టూ చీకటి. మంచం దిగి స్విచ్ నొక్కాడు. గది కాంతివంతమైంది. కూజాలోని నీళ్ళను వంచుకొని త్రాగాడు. కొంచెంగా మామూలు మనిషయ్యాడు.

—తను యివ్వాళంతా సీతాలి గూర్చి ఆలోచనలలో వ్యగ్రీపడిపోయాడు. అందుకనే యిలాంటి కలవచ్చింది. ఆఫ్టరాల్-సర్వెంట్ గరల్! తనను కొట్టటమా!

సీతాలుకు సేఫ్టీకోసం అమ్మా నాన్నా లేరు. కానీ. బాధపెట్టేసే అత్తమ్మ ఉంది. అత్తమ్మ నోరుముయ్యాలంటే డబ్బు కావాలి. అది తనదగ్గర పుష్కలంగా వుంది.

తనకోరికను తను కళ్ళల్లో తెల్పాడు. సీతాలు తనంటే పడి చస్తుంది. లేకపోతే. ఎందుకు నవ్వుతూ చూస్తోంది తనవంక?

—బోడికల! కల నిజమవటం కల్ల! స్విచ్ ఆఫ్‌చేశాడు. వెల్లకిల్లా పడుకొని కళ్ళు మూసేసుకున్నాడు.

* * *

రావు చూస్తున్నాడు.

సీతాలు గదిని ఊడుస్తోంది.

మంచం దిగాడు. గదిబయటికొచ్చాడు. అంతా నిశ్శబ్దంగా వుంది. లోనికొచ్చి గడియ బిగించాడు. సీతాలు ఏమీ పట్టించుకున్నట్లుగా లేదు. తనపనిలో నిమగ్నమై వుంది. టేబిల్ మీదున్న శారీ తీశాడు. జేబును తడిమి చూసుకున్నాడు! వంద కాగితం జేబులో భద్రంగా వుంది.

సీతాలుకు దగ్గరగా నుంచున్నాడు. సీతాలు చూస్తోంది. సీతాలి కళ్ళల్లో తన బొమ్మ స్పష్టంగా కనపడుతూంది.

చీరను సీతాలిచేతుల్లో పెట్టాడు. చెయ్యి పట్టుకోబోతున్నాడు. కల మసగ్గా గుర్తుకొస్తూంది. కొంచెం అనుకొని ఫీలవుతున్నాడు. కలను మరవటానికి ప్రయత్నిస్తున్నాడు.

చెయ్యిపట్టుకున్నాడు. బిత్తరపోయింది సీతాలు. రెండడుగులు వెనక్కి వేసింది సీతాలు.

కల మెదడును తొడిచేస్తోంది మళ్ళీ. సీతాలు తనను ఫూల్‌ని చెయ్యదుగదా!

'అబ్సర్డ్! అది కల. ఇది జీవితం. సీతాలుకు ఎంత గుండెధైర్యం? డబ్బంటే చేదా?'

రావు మాట్లాడా లనుకుంటున్నాడు. గొంతుక మాటల్ని నొక్కేస్తోంది. రావులో ఉద్రేకం పరవళ్ళు త్రొక్కి

తూంది. రెండడుగులు ముందుకు వేశాడు. జేబులోంచి వందకాగితాన్ని తీసి సీతాలి చేతుల్లో కుక్కాడు. చెయ్యి మళ్ళీ పట్టుకున్నాడు.

—సీతాలు ఏం చేస్తుందో ఇప్పుడు? తను జాగ్రత్తలో ఉండాలి.

రావు చేతుల్లోంచి చెయ్యిలాగేసుకుంది సీతాలు. చీరనూ, వంద కాగితాన్నీ నేల మీదకు వదిలేసింది. చేతుల్లో మొహం దాచుకొని వెక్కి వెక్కి ఏడుస్తూంది సీతాలు.

రావు ఆశ్చర్యపడ్డాడు.

సీతాలు ఏడుస్తుందేమిటి? తను ఏదీ మాట్లాడలేక పోతున్నాడు.

సీతాలు వెక్కిళ్ళమధ్య మాట్లాడింది-

'మీరు నన్ను తప్పుడుగా ఊహించుకున్నారు. పేదరికంలో బ్రతుకుతున్న నేను లొంగిపోవాలి కదూ మీకు?'

రావు పెదవి విప్పనేలేదు.

'నాకూ న్యాయంగా, నీతిగా బ్రతకాలని ఉంటుందని ఎందుకు అనుకోరుమీరు? పేదరికంలో మునిగితేలుతున్నా- నా పవిత్రత గర్వం నాకు. నా మానాన్ని మీ డబ్బుతో కొల్లగొట్టేసి- నన్ను భ్రష్టురాల్ని చేసేసి రోడ్డుమీద నుంచో బెట్టేయాలని చూస్తున్నారు మీరు.'

రావు చూపులు సీతాల్ని స్థిరంగాచూస్తున్నాయ్. సీతాలు ఇంతగా ఎలా మాట్లాడగలుగుతోంది? చదువులేని సీతాలు. సర్వెంట్ గరల్ సీతాలు!

'నాకూ పెళ్ళి అవ్వాలనీ, నా మనస్సునూ. శరీరాన్ని అతనికే అర్పించాలనీ -నేను ఉబలాట పడుతుంటానని ఎందుకు అనుకోరు మీరు? సంఘంలో ఇల్లాలిగా నా స్థానంకొఅకు నా మనస్సులోని కోరిక మీకు నవ్వుగా వుంటుంది నాకు తెల్సు-'

—గిరుక్కున వెనక్కి తిరిగి వడివడిగా అడుగులేసింది సీతాలు. గడియ తీసేసి- బైటకు వెళ్ళిపోయింది.

రావులో చైతన్యంలేదు. కొన్నిక్షణాల తర్వాత తేరుకున్నాడు. తల కొట్టేసినట్లయింది. తన చదువూ, ఆస్తి తనను వెక్కిరిస్తున్నాయ్—సిగ్గుగా వుంది

అక్నాలెడ్జ్

"యీ హాస్పిటల్లో చేరి మీ సపర్యలు పొందాలని వుంది" అన్నాడో నవనాగరిక యువకుడు ఒక నర్సుతో వేళాకోళంగా.

"నాకుకూడా మీకు సపర్యలు చేయాలనే వుంది. కానీ, మీకు యిప్పట్లో కేన్సర్వ్యాధి వచ్చేలా లేదు" అంది నర్సు నవ్వుతూ.

—వెలిచేటి శ్రీనివాసరావు. కాకినాడ.

—ఇలా జరిగిందేమిటి? ట్రాప్‌లోంచి తప్పించుకొని బైటకు అడుగు పెట్టేసింది సీతాలు. సీతాల్లో తెలివుంది. పదునుగా మాట్లాడింది నయం. తనని అల్లరి పెట్ట లేదు, అల్లరిచేస్తే ఏమయ్యేవాడు తను? అందరూ తనను చూస్తూ నవ్వుతూంటే ఎలా బ్రతికేవా డతను? స్లీపింగ్ పిల్స్ మింగేసి చచ్చిపోయేవాడు.

—రావు కళ్ళల్లో నీళ్లు గిర్రున తిరి గాయి. కుర్చీలో కూలబడి ఫాన్‌బటన్ నొక్కాడు.

గిరగిరా తిరుగుతూంది ఫాన్. చల్లటి గాలి మొహాన్ని ముద్దెట్టుకుంటూపోతుంది.

తను సీతాలి చేతుల్లో వోడిపోయాడు ఘోరంగా పరాజయం పొందాడు తను ఇలా జరుగుతుందని ఎందువల్లో ఆలో చించలేక పోయాడు తను.

చీరనూ, నలిగి పోయిన వంద కాగి తాల్ని అందుకున్నాడు. వాటిని చూస్తూంటే సీతాలు గుర్తుకొస్తుంది.

తను తప్పుడుగా ఊహించాడు డబ్బుతో సీతాల్ని గెల్చుద్దామనుకున్నాడు. కానీ, జరిగిందేమిటి?

సీతాలుకు వ్యక్తిత్వం ఉంది. మానాన్ని రక్షించుకుందామనే తాపత్రయం వుంది. నీతిగా బ్రతకాలనే ఆలోచన ఉంది. మరి, అందం?

సీతాలు రబ్బరు బొమ్మ. ఇంతగా అందాన్ని ఎలా సమకూర్చుకో గలిగింది? సీతాలు సర్వెంట్ గర్ల్ అయినా దేవత లక్షణాలన్నీ ఉన్నాయ్.

సీతాల్ని పొందలేక పోయాడు. సీతాల్ని పొందకుండా వుండగలడా తను? అంతటి అందం తనకు కాకుండా పోగూడదు. ఎలా మరి?

సీతాల్ని పెళ్ళి చేసుకొంటే? అవును- అప్పుడు సీతాలి అందం పూర్తిగా తనది.

మరి—

తమ మధ్య వున్న అడ్డు గోడలు? నాన్న ఆస్థిని గుడికో, సత్రానికో రాసే స్తాడు. సంఘంలో తన పరువు తగ్గు తుంది. తనను సాదా మనిషిలా చూస్తుంది. ఆఫీసరూ, కంట్రాక్టరూ తన మీద పడగ లెత్తేస్తారు. చచ్చినట్లు పడుండాలి. అలాంటి బ్రతుకు బ్రతకగలడా తను?

బుర్ర వేడెక్కి పోతూంది. బద్దలై పోతున్నట్లుగా వుంది.

తను పూర్తిగా దెబ్బ తినేశాడు. చదువు వల్ల ఏం నేర్చుకున్నాడు తను? నథింగ్. తన ప్రయత్నం గ్రేట్ ఫెయిల్యూర్.

క్రోటన్స్ వెనకాల—చీకట్లో,

ఆడా-మగా....

తను సీతాలును కామించాడు. అందు కనే ఓడిపోయాడు. వెధవ పని చేశాడు తను.

తూంది. రెండడుగులు ముందుకువేశాడు. జేబులోంచి వందకాగితాన్ని తీసి సీతాలి చేతుల్లో కుక్కాడు. చెయ్యి మళ్ళీ పట్టుకున్నాడు.

—సీతాలు ఏం చేస్తుందో ఇప్పుడు? తను జాగ్రత్తలో ఉండాలి.

రావు చేతుల్లోంచి చెయ్యిలాగేసుకుంది సీతాలు. చీరనూ, వంద కాగితాన్నీ నేల మీదకు వదిలేసింది. చేతుల్లో మొహం దాచుకొని వెక్కి వెక్కి ఏడుస్తూంది సీతాలు.

రావు ఆశ్చర్యపడ్డాడు.

సీతాలు ఏడుస్తుందేమిటి? తను ఏదీ మాట్లాడలేక పోతున్నాడు.

సీతాలు వెక్కిళ్ళమధ్య మాట్లాడింది-

'మీరు నన్ను తప్పుడుగా ఊహించుకున్నారు. పేదరికంలో బ్రతుకుతున్న నేను లొంగిపోవాలి కదూ మీకు?'

రావు పెదవి విప్పనేలేదు.

'నాకూ న్యాయంగా, నీతిగా బ్రతకాలని ఉంటుందని ఎందుకు అనుకోరుమీరు? పేదరికంలో మునిగితేలుతున్నా- నా పవిత్రత గర్వం నాకు. నా మానాన్ని మీ డబ్బుతో కొల్లగొట్టేసి- నన్ను భ్రష్టురాల్ని చేసేసి రోడ్డుమీద నుంచో బెట్టేయాలని చూస్తున్నారు మీరు.

రావు చూపులు సీతాల్ని స్థిరంగాచూస్తున్నాయ్. సీతాలు ఇంతగా ఎలా మాట్లాడగలుగుతోంది? చదువులేని సీతాలు. సర్వెంట్ గరల్ సీతాలు!

'నాకూ పెళ్ళి అవ్వాలనీ, నా మనస్సునూ, శరీరాన్ని అతనికే అర్పించాలనీ -నేను ఉబలాట పడుతుంటానని ఎందుకు అనుకోరు మీరు? సంఘంలో ఇల్లాలిగా నా స్థానంకొరకు నా మనస్సులోని కోరిక మీకు నవ్వుగా వుంటుంది నాకు తెలుసు-'

—గిరుక్కున వెనక్కు తిరిగి వడివడిగా అడుగులేసింది సీతాలు. గడియ తీసేసి- బైటకు వెళ్ళిపోయింది.

రావులో చైతన్యంలేదు. కొన్నిక్షణాల తర్వాత తేరుకున్నాడు. తల కొట్టేసినట్లయింది. తన చదువూ, ఆస్తీ తనను వెక్కిరిస్తున్నాయ్—సిగ్గుగా వుంది.

అక్నాలెడ్జ్

"యీ హాస్పిటల్లో చేరి మీ సపర్యలు పొందాలని వుంది" అన్నాడో నవనాగరిక యువకుడు ఒక నర్సుతో వేళాకోళంగా.

"నాకుకూడా మీకు సపర్యలు చేయాలనే వుంది. కానీ, మీకు యిప్పట్లో కేన్సర్‌వ్యాధి వచ్చేలా లేదు" అంది నర్స్ నవ్వుతూ.

—వెలిచేటి శ్రీనివాసరావు. కాకినాడ.

—ఇలా జరిగిందేమిటి? ట్రాప్‌లోంచి తప్పించుకొని బైటకు అడుగు పెట్టేసింది సీతాలు. సీతాల్లో తెలివుంది. పదునుగా మాట్లాడింది నయం. తనని అల్లరి పెట్ట లేదు, అల్లరిచేస్తే ఏమయ్యేవాడు తను? అందరూ తనను చూస్తూ నవ్వుతూంటే ఎలా బ్రతికేవా డతను? స్లీపింగ్ పిల్స్ మింగేసి చచ్చిపోయేవాడు,

—రావు కళ్ళల్లో నీళ్ల గిర్రున తిరి గాయి, కుర్చీలో కూలబడి ఫాన్‌బటన్ నొక్కాడు.

గిరగిరా తిరుగుతూంది ఫాన్. చల్లటి గాలి మొహాన్ని ముద్దెట్టుకుంటూపోతుంది,

తను సీతాలి చేతుల్లో వోడిపోయాడు ఘోరంగా పరాజయం పొందాడు తను ఇలా జరుగుతుందని ఎందువల్లో ఆలో చించలేక పోయాడు తను.

చీరనూ, నలిగి పోయిన వంద కాగి తాన్నీ అందుకున్నాడు. వాటిని చూస్తూంటే సీతాలు గుర్తుకొస్తుంది.

తను తప్పుడుగా ఊహించాడు దబ్బుతో సీతాల్ని గెలుద్దామనుకున్నాడు. కానీ, జరిగిందేమిటి?

సీతాలుకు వ్యక్తిత్వం ఉంది. మానాన్ని రక్షించుకుందామనే తాపత్రయం వుంది. నీతిగా బ్రతకాలనే ఆలోచన ఉంది మరి, అందం?

సీతాలు రబ్బరు బొమ్మ. ఇంతగా అందాన్ని ఎలా సమకూర్చుకో గలిగింది? సీతాలు సర్వెంట్ గర్ల్ అయినా దేవత లక్షణాలన్నీ ఉన్నాయ్.

సీతాల్ని పొందలేక పోయాడు. సీతాల్ని పొందకుండా వుండగలడా తను? అంతటి అందం తనకు కాకుండా పోగూడదు. ఎలా మరి?

సీతాల్ని పెళ్ళి చేసుకొంటే? అవును- అప్పుడు సీతాలి అందం పూర్తిగా తనది.

మరి—

తమ మధ్య వున్న అడ్డు గోడలు? నాన్న ఆస్థిని గుడికో, సత్రానికో రాసే స్తాడు. సంఘంలో తన పరువు తగ్గు తుంది. తనను సాదా మనిషిలా చూస్తుంది. ఆఫీసరూ, కంట్రాక్టరూ తన మీద పడగ లెత్తేస్తారు. చచ్చినట్లు పడుండాలి. అలాంటి బ్రతుకు బ్రతకగలడా తను?

బుర్ర వేడెక్కి పోతూంది. బ్రద్దలై పోతున్నట్లుగా వుంది.

తను పూర్తిగా దెబ్బ తినేశాడు. చదువు వల్ల ఏం నేర్చుకున్నాడు తను? నథింగ్. తన ప్రయత్నం గ్రేట్ ఫెయిల్యూర్.

క్రోటన్స్ వెనకాల—చీకట్లో?

ఆదా-మగా....

తను సీతాలును కామించాడు. అందు కనే ఓడిపోయాడు. వెధవ పని చేశాడు తను.

సీతాలును పెళ్ళి చేసుకోగలడా తను?

సొసైటీలో తను చులకనగా చూడబడతాడు. తను సాదా గుమాస్తాగా మారిపోతాడు తన మాటకు విలువుండదు. తను నగటు మనిషి!

ఇపుడు తను దర్జాగా బ్రతుకుతున్నాడు. కానీ సుఖపడలేక పోతున్నాడు. అంతా వొట్టి అబద్ధం బ్రతుకు.

సీతాల్ని పెళ్ళి చేసుకుంటే—? అవును.... సీతాల్ని పెళ్ళి చేసుకుంటే— సీతాలుకు తను అందటం కల. ఎంతగా సంతోషపడి పోతూంది? సంఘంలో తన స్థానాన్ని చూసుకొని ఎంతగా సంతోషిస్తుందో? జీవితాంతం తనే దైవం. జీవితం రోజులు స్వర్గం!

'ఆఫ్ట్రాల్—ఆస్థి. ఆస్థి కోసం బాధ అనవసరం తనకు రెక్కలున్నాయ్. సీతాలూ, తనూ, ఆనందంగానే రోజుల్ని గడపగలరు. వెధవ సంఘం. అరవటమేగా దీని పని. అరవనీ! అరచీ అరచీ అలిసి పోనియ్.'

తనూ-సీతా చెట్టా పట్టాలేసుకొని—

రావు మనస్సు ఆనందంతో గెంతుతోంది.

సీతాలు గూర్చి తియ్యటి ఊహలు.... తనూ-సీతా!

'అవును. తను తప్పకుండా సీతాల్ని పెళ్ళాడతాడు'

* * *

టైం పది అవస్తోంది రావు ఆఫీసుకు వెళ్ళే వేళ. రావు గుమ్మం మెట్లు దిగాడు. బైట కాస్తూన్న ఎండలానే రావు మనస్సు వెచ్చగా వుంది. సీత గుమ్మం వెలుపల నుంచొని రావును చూస్తోంది రావు నవ్వాడు. సీత నవ్వింది. రావు వెనక్కి తిరిగి నడుస్తున్నాడు. దూరం అయిపోతున్నాడు. సీత దృష్టి రావు మీదనే వుంది. రావు మలుపు తిరిగేశాడు. సన్నగా నవ్వుకుంది సీత. లోనికి అడుగు వేయబోతూంది. అంతలోనే దృష్టి వస్తూన్న వ్యక్తిమీద పడింది. వ్యక్తి నవ్వాడు. సీతా నవ్వింది. అతను దగ్గఱకొచ్చేస్తున్నాడు. సీత లోనికొచ్చేసింది. అతనూ లోనికి వచ్చేసి గడియ బిగించాడు. సీత నడుం చుట్టూ చెయ్యేశాడు. సీత అతని భుజం మీద తల ఆనించింది. సీతను నడిపించుకుంటూ మంచానికి దగ్గరగా వచ్చేస్తున్నాడు అతను. సీత దృష్టి టేబుల్ మీదున్న ఫొటో మీద పడింది. ఫొటోలోని రావు కళ్ళు సీతను నవ్వుతూ చూస్తున్నాయ్.

"ఈ ప్రేమ ఎంత పిచ్చిది!"

నీ మీది కాంక్షతో నీకు బానిసనైన నేను
గంటలూ, దినాలూ అలా గడపటం కంటే చేసేదేముంది?
గడుపుటకు ఇంతకంటే అమూల్యమైన కాలమంటు వేరేలేదు నాకు
నీవు ఆజ్ఞాపించేంతవరకు నేను చేయవలసిన సేవలూలేవు అలాగని,
విసుగెత్తించే ఈ అనంత ప్రపంచాన్నీ, కాలాన్నీ కూడా తిట్టుకోను.
ఓ. హృదయ సామ్రాజ్ఞీ!
నీ పరోక్షంలో అసహనంగా క్షణాలు
లెక్క పెట్టుకుంటూ గడుపుతూ కూడా
'కాలమెంత కఠినమైంది' అని ఒక్కసారైనా అనుకోను.
నీ ఈ సేవకునికి నివు వీడ్కోలు చెప్పిన నాడు కూడా
నేను ఈర్ష్యతో నిన్ను ప్రశ్నించటానికి సాహసించలేదు.
నా ఈ విషాదంలో నేను ఒక్కటే ఆలోచిస్తాను.
"నీవెక్కడున్నా' ఏ వ్యవహారాల్లో మునిగి తేలుతున్నా
నీ చుట్టూ ఉన్న వాళ్ళని మాత్రం
నీవెంత సంతోషంలో ముంచుతావని!"
నిజంగా నీ అధీనంలో ఉన్న నా 'ఈ ప్రేమ ఎంత పిచ్చిది!'
నీవేం చేసినా తప్పెన్నడూ కాదనేంత మంచిది ఇది!

[ఆంగ్ల మూలం : విలియమ్ షేక్స్పియర్]

[స్వేచ్ఛానువాదం : సాలగ్రామ్]


కుటుంబము అంతటికి
ఫోస్‌ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును
SQUIBB
Phosfomin
VITAMINS ELIXIR
There's health in Phosfomin for all the family
ఫోస్‌ఫోమిన్‌లో విటమిను బి కాంప్లెక్సు మరియు
మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉండుట వలన అది మీ
కుటుంబమును బలముగా, చురుకుగా మరియు ఆరోగ్య
ముగా ఉంచుతుంది. మీయింట్లో శక్తినిచ్చే టానిక్ అగు
ఫోస్‌ఫోమిన్ ఉండే అలసట మరియు నీరసము అనే
మాట ఉండదు. ఫోస్‌ఫోమిన్ చురుకుదనమును తిరిగి
ఇస్తుంది, ఆకలిని అధికము చేస్తుంది, శక్తిని పెంపొంది
స్తుంది, దేహములో రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది.
ఫోస్‌ఫోమిన్‌తో మీ కుటుంబములో అందరూ
ఆరోగ్యముగా ఉంటారు.
ఫోస్‌ఫోమిన్ —
ఆకుపచ్చని పండ్ల రుచిగల
విటమిన్ టానిక్
Shilpi-HPMA-34A/71 Tel.

మనసు జారితే

(కేంద్ర ప్రభుత్వ అవార్డు పొందిన నాటకం)

(గత సంచిక తరువాయి)

మధు : బాబాయి!

రఘు : ఈ రోజునుండీ నీకూ నాకూ ఏ సంబంధమూ లేదు.

మధు : బాబాయి! సంబంధం లేదనుకున్నంత మాత్రాన తెగిపోయే బంధం కాదు మనది. పెద్దవాడివి, తండ్రిలాంటివాడివి. నా జీవితంలో నీకు ఎంతో ఋణపడి వున్నాను. నీతో అబద్ధం చెప్తానా? నీ మధు అంత నీచంగా ప్రవర్తిస్తాడని నిజంగా భావిస్తున్నావా?... బాబాయి! నా మాట నమ్ము. ఆ అమ్మాయిలోగాని, నాలోగాని ఎలాంటి చెడ్డతలపూ లేదు.

రఘు. కొద్ది క్షణాల ముందు వచ్చిన ఈ అమ్మాయి సంగతి నీకేం తెలుసురా?

మధు : ఆమెని చూస్తే తెలియడం లేదా బాబాయి?

రఘు : ఆడదాన్ని చూడగానే తెలుసుకోగలిగిన వాడివి యిప్పటికి పుట్టావు ఈ ప్రపంచంలో! అదంతా ఎందుకు, నువ్వు దాన్ని పంపించేస్తే నేను వుంటాను. దాన్ని పంపిస్తావో, నన్ను వెళ్ళమంటావో తేల్చుకో!

మధు : నువ్వు ఎంత చెప్పినా నేనామెని పంపించలేను బాబాయి! క్షమించు.

రఘు : సరే. అయితే నేనే వెళ్తాను' (బయలుదేరాడు)

మధు : బాబాయీ! (అడ్డుపడ్డాడు)

మనో: రఘురామయ్యగారు! అడ్డుపడ్డాడు.)

రఘు : (ఇద్దర్నీ కాదని వెళ్తూ వున్నాడు)

శార : (రఘురామయ్య కాళ్ళపై పడ్తూ) బాబాయీ! అన్నయ్య ఏ తప్పూ చేయలేదు. దీనికంతటికీ కారణం నేను. నా దురదృష్టంవల్ల ఆ రాజారావు మాటలు నమ్మి, యిప్పుడు మీ మధ్య కలతలకు కారణమైనాను. దురదృష్టవంతుల్ని ఎవరూ బాగుపర్చలేరు. నేనే వెళతాను. ఇప్పుడే వెళ్ళిపోతాను. మీరు వెళ్ళొద్దు. నామూలంగా మీ సంబంధాలు తెంచుకోవద్దు. మీ కాళ్ళకి మొక్కుతాను. అన్నయ్య మనస్సు బాధ పెట్టకండి.

రఘు : నీ నక్క వినయాలూ, నాటకాలూ నా దగ్గర పనికి రావు. ఇదిగో, వున్నారుగా నవయువకులు. వాళ్ళ దగ్గర నటించు, తైతక్క లాడించు.

మధు : బాబాయి! చెప్పాకు. మాటలు బాగా పని చేసి మా మాటలు వినే స్థితిలో లేవు.

రఘు : నువ్వు చెప్పినట్లు నే వినే స్థితి ఏ రోజూ రానివ్వనురా! వస్తాను.

శార : బాబాయి! దయ చేసి నా మాట వినుం బాబాయి!

రఘు : ఓహో! వాళ్ళ మాటే కాకుండా నీ మాట కూడా వినాల్నా?

వుండాల్సిన మీ బంధాలు తెంచుకోవద్దు నేను ఎప్పటికైనా వెళ్ళిపోవలసిన దాన్నే! కొద్ది రోజులకు బదులు కొద్ది క్షణాలున్నాను. అంతే చాలు. నువ్వేం బాధ పడకన్నయ్యా! అభాగ్యురాల్ని. నీలాంటి అన్నయ్యతో కలిసి ఒక్క రోజైనా గడిపే భాగ్యం నాకు లేదు. వస్తానన్నయ్యా! వస్తాను బాబాయి! వస్తానండీ! (అందరికీ నమస్కరించి వెళ్తూ వుంది)

మధు : (ఒక నిర్ణయానికొచ్చి) చెల్లాయ్! ఆగు. ఏనాటి బంధమో యీనాడు 'అన్నయ్యా' అని పిలుస్తూంటూ.

రచన: విజయబాబు

శార : అది కాదు బాబాయీ! నే వెళ్ళిపోతాను. అన్నయ్యాని దూరం చేయకండి. అతని హృదయాన్ని గాయపర్చకండి. మీరు వుండండి.

రఘు : వాళ్ళకి కావలసింది నువ్వే! నువ్వే వుండు. నే వెళ్ళిపోతాను.

శార : కాదు_వెళ్ళొద్దు. (మధు దగ్గరకొస్తూ) అన్నయ్యా! నన్ను వెళ్ళనియ్. బాబాయిని కాదనకు. అపాయంలో నన్ను ఆదుకున్నావు. అనాథనని ఆదరించావు. నీకు ఎంతో ఋణపడి వున్నాను. ఈనాడు వుండి రేపు వెళ్ళిపోయే నాకోసం, కలకాలం కలిసి

వచ్చావు. అర్ధరాత్రి వేళ ఒంటరిదాన్ని చేసి నీలాంటి చెల్లెల్ని వదులుకునే దౌర్భాగ్యపు అన్నయ్యని కానమ్మా! చేజేతులా రాజారావు లాంటి కామాంధుల కౌగిళ్ళలోకి నిన్ను పోనివ్వనమ్మా! నిన్నిక్కడే వుంచుతాను. బాబాయే కాదు, ఈ లోకమంతా ఎదురు తిరిగినా నిన్ను దూరం చేయను. (రఘురామయ్యతో) బాబాయి! ఈమె నా చెల్లి. నాతోనే వుంటుంది. అందుకు నీకు యిష్టం లేకపోతే__(బయటికి పో అనబోయి_ఆపుకుంటూ) నీ యిష్టం.

రఘు : సంతోషం. కాని ఒక్క

మాట. అది ఎవరో_ఏమిటో, ఏ ఎత్తుతో నీదగ్గరికొచ్చిందో_జాగ్రత్తగా మెలుగు. నీ క్షేమం కోసమే చెబుతున్నాను.

మధు : నా క్షేమాన్ని నేను కాపాడుకోగలననే నమ్మకం నాకుంది. సంబంధాలే తెంచుకుపోయే వాళ్ళకి క్షేమాల సంగతి అనవసరం.

రఘు : సరే_నా అవసరం నీకు కలిగినప్పుడే వస్తాను. (వెళ్ళబోయాడు)

శార : బాబాయ్! (అంటూ అడ్డం వెళ్ళబోయింది)

[మధు, ఆమెని ఆపాడు. రఘు రామయ్య చరచరా వెళ్ళిపోయాడు. మధు బాధతో దిగజారి పోయాడు. మనోహర్, మధు దగ్గరికొచ్చి---]

మనో : మధూ! ఏమిటిరా అంత దిగజారి పోయావు?

మధు : (బాధ పడ్తూ) మనూ! నాకున్న ఆ ఒక్క ఆధారం పోయిందని నీకు తెలుసుగా! ఇన్నాళ్ళూ నన్నాదరించి, పెంచి, పెద్ద చేసి, ఇప్పుడు నన్నీ సముద్రంలో విడచి వెళ్ళిపోయాడు. చిన్నప్పటినుండీ నా సంగతి తెలిసీ నా [illegible] వెళ్ళిపోయాడు.

మనో : [illegible] నమ్మకపోతే అది అతని ఖర్మ. నువ్వేం దిగులు పడకు. నీకు ఏ కొరతా కలగకుండా అన్ని విధాలా ఆదుకునే ఈ స్నేహితుడున్నాడని మరచిపోకు. నా మాట మీద నమ్మకం వుంటే విచారాన్ని తీసి ఆ హేంగరుకి తగిలించి, కొత్త ఉత్సాహాన్ని తీసి తొడుక్కో! నేను రాజారావు యింటికెళ్ళి ఆ హ్యాయి సూట్‌కేస్ తీసుకొస్తా! టాటా! చీరియో!

[అంటూ మనుని హుషారు కలిగించి బయటికి నడిచాడు. మధు, ముఖంలోంచి తేరుకొని, పక్కవైపు చూశాడు. శారద వైపు చూశాడు. నేపథ్యంలో పాట వినిపించింది]


ఏ మొక్కలో పూచిన పువ్వో
ఏ సుందరి సిగలో నవ్వో!
ఏ చెట్టున కాచిన పండు
ఏ దేవుని కడుపు పిండో!
ఎవరికి తెలుసు?
ఎవరికి తెలుసు-ఏ నరునికి తెలుసు
తెలిసిన నా దేవుడు?_వివరం
తెలిపే వారెవరు?

[పాట ముగిసే లోపలే శారద, మధు దగ్గరికొచ్చి బాధ పడ్తూ]

శార : అన్నయ్యా! నన్ను క్షమించు అన్నయ్యా! (ఏడ్చింది)

మను : చెల్లాయ్! అదేంటమ్మా... ఇందులో నీ తప్పేం వుంది. నువ్వేం బాధ పడకు. ఇన్నాళ్ళూ 'నా' అనేవాడు ఒక బాబాయి వున్నాడనుకునే వాణ్ణి. ఇప్పుడు ఒక చెల్లెలుందనుకుంటాను.

శార : (సంతోషంగా) అన్నయ్యా! నేను కూడా కలకాలం నీకు తోడుగా వుంటానన్నయ్యా! నిన్నెప్పటికీ విడిచి పెట్టను.



మధు : కలకాలం! నువ్వు పెళ్ళి చేసుకున్న తర్వాత?

శార : మనతో కలసి వుండే షరతుతోనే పెళ్ళి చేసుకుంటాను. మరి, నువ్వు పెళ్ళి చేసుకుంటేనో! వదిన నన్ను వుండనిస్తుందా అన్నయ్యా?

మధు : నీకా భయం అక్కరలేదు నేను పెళ్ళే చేసుకోను.

శార : ఏమన్నయ్యా? జీవితమంతా బ్రహ్మచారిగానే వుండిపోతావా?

మధు : అదే నా ఆశయం.

శార : ఎందుకని? ఆడవాళ్ళంటే ద్వేషమా?

మధు : కారణాలేమీ అడగొద్దు.

శార : బాబాయి నిన్ను పెళ్ళికి బలవంతం చేయలేదా?

మధు : నేనొక నిర్ణయానికి వచ్చిన తర్వాత బాబాయే కాదు, బ్రహ్మదేవుడు కూడా దాన్ని మార్చలేడు.

శార : భీష్మ ప్రతిజ్ఞ చేశావన్నమాట...అన్నయ్యా! అమ్మ-నువ్వు పుట్టగానే—

మధు : చెల్లాయ్! ఆ విషయాలేవీ అడగొద్దు.

శార : సరే అన్నయ్యా!

మధు : ఆఁ...అలా కుర్చీలో కునుకు తీస్తూ వుండు. మనోహర్ సూట్ కేస్ తెచ్చినాక...

మనో : (ప్రవేశిస్తూ) తెచ్చి నాక ఏమిటరా, తెచ్చేశాను. ఇదిగో!

మధు : అరె! అప్పుడే వచ్చేశావా?

మనో : ఎంత స్పుట్నిక్ అయినా అంత త్వరగా ఎక్కడ రాగలనురా! వాడే!

(అంటూ పక పకా నవ్వుతున్నాడు)

మధు : వాడెవడు?

మనో : వాడేరా! (నవ్వుతూ నే) రాజాగాడు. సూట్ కేస్ పట్టుకని ఎగు రయ్యాడు. 'ఎక్కడికిరా?' అంటే— 'అది జారిపోయిన తర్వాత దాని సూట్ కేస్ నాకెందుకు. తీసుకెళ్ళి యిచ్చేస్తా!' అన్నాడు. 'నీకా శ్రమ ఎందుకు, నా సైకిలు పైన పెట్టు, నేను తీసుకెళ్ళి యిచ్చేస్తా'నన్నాను. ఒప్పడే... 'నేనే తీసుకెళ్ళాలి, నా చిలక చేతిలో పెట్టాలి' అంటాడు. మనిషి మళ్ళీ ఫుల్ గా త్రాగి నట్టున్నాడు. మరీ తూలుతూ వున్నాడు. ఎలాగో నచ్చజెప్పి, వాడినటు యింటికి పంపించి, నేను యిటు సూట్ కేస్ తో వచ్చాను.

శారద : మీకు శ్రమ కలిగించానండీ! క్షమించ...

మనో : శ్రమా? నో-నో! ఇటీజ్ ప్లెజర్. ఆఁ...ఇదిగోండి! (సూట్ కేస్ అందిచ్చాడు) బట్టలు మార్చుకుని ఆ గదిలో రెస్టు తీసుకోండి. మేమిద్దరం యిక్కడ పడుకుంటాం. గుడ్ నైట్... (మధుతో) ఆఁ...గుడ్ నైటా? గుడ్ మార్నింగా? టైం పన్నెండు దాటిం దిరా?

మధు : దాటింది.

మనో : అయితే గుడ్ మార్నింగ్.

రాజా : (వస్తూనే) వెరీ-వెరీ గుడ్ మార్నింగ్! (మధు దగ్గరికొచ్చి) ఒరేయ్ మనోహర్! ఏడిరా ఆ విలన్? ఎక్క డరా నా గువ్వ?

మనో : (అడ్డం వచ్చి) ఒరేయ్ రాజా!

రాజా : (మనోహర్ ని చూసి) ఓ! నువ్వు యిక్కడున్నావా?

మనో : (ముక్కు మూసుకుని) అంత చెప్పి పంపించినా మళ్ళీ వచ్చావురా!

రాజా : రావడానికి అసలు వెళ్ళిం దెవరురా? ఈ రోజు నేను తేల్చుకో వాలి, వెళ్ళాలి. నువ్వే చెప్పరా న్యాయం! గువ్వని పట్టుకొచ్చిన గండడిన్ని నేను వెళ్ళి వంటరిగా పడుకోవాలా? గూటిలో కునుకుతూ కూర్చున్న గబ్బి లాయి వీడు-దాంతో కులాసాగా కులుకు తాడా? ఇది న్యాయమా? ఈజ్ యిట్ జస్టిస్?

మనో : కాదురా, గ్రేట్ యిన్ జస్టిస్! చాల అన్యాయం. మరి మహేష్ గాడితో ఈ అమ్మాయిని మధు తీసు కొచ్చాడని చెప్పావంటగా?

రాజా : ఎవడా చెప్పింది? రమ్మను వాడిని. నేను తెచ్చానా దాన్ని! వీడే తీసుకొచ్చాడు. మహేష్ గాడే గాలి

చాను. పందెం కట్టిన ఆ ఐదొందలూ యివ్వమను, పార్టీ చేసుకుంటాం. ఫారిన్ సరుకు యిప్పుడే దిగింది. ఊఁ, తీసుకో!

మనో : వాడి దగ్గర యిప్పుడు డబ్బు లేదంట. ప్రొద్దున్నే యిస్తాడులే, పద వెళదాం!

రాజా : డబ్బు లేదూ? డబ్బు లేక పోతే ఆ పిల్లనివ్వమను, పార్టీ చేసుకుంటాం.

మధు : (విసుగ్గా) మనూ! వాణ్ని బయటికి తీసుకు పోరా!

మనో : నేను చెప్తే వెళతాడా! నువ్వే మళ్ళీ నాలుగు వడ్డించు, వెళ్ళి పోతాడు.

రాజా : నాలుగెందుకురా! ఒక్కటిస్తే ఆ ఒక్కటైనే యివ్వమనరా! నోరు మూసుకుని, దాని కొంగు పట్టుకుని వెళ్ళి పోతాను.

మధు : అలాగే వాగుతూంటే పోలీసుల్ని పిలిపించి, బేడీలు వేయించి పంపిస్తాను. మర్యాదగా వెళ్ళమను.

రాజా : పోలీసులొస్తే నన్నేం చేస్తారు? నేనేం తాగానా? అమ్మాయిల వెంట పడ్డానా? దొంగతనం చేశానా? వీడే! నేను తెచ్చిన సరుకుని దొంగిలించాడు రిపోర్టిస్తాను. పోలీసు రిపోర్ట్ యిస్తాను.

మనో : సరే, పద వెళదాం పోలీస్ స్టేషన్‌కి.

రాజా : పద, (బయలుదేరి వెళ్ళి, వెంటనే తిరిగొచ్చి) ఆరేయ్ మధూ! నేను నీ లవింగ్ ఫ్రెండ్‌ని. నే నడిగితే దాన్ని యివ్వనంటున్నావు! పోలీసులకి ఒప్పజెప్తానంటున్నావు. ఒరేయ్! చాలా మంచి అమ్మాయిరా! పోలీసులు తీసుకు పోతారురా! నా మాట వినరా! ఒరేయ్ మనూ! నువ్వైనా రికమెండ్ చెయ్యరా! పాపం, అనవసరంగా పట్టుకెళ్ళి గదిలో పెడ్తారురా!

హేర్ డిటరీ

● స్క్రీన్‌తార (గ్రీన్‌రూంలో):—

మీరు సినీఫీల్డులోకి అడుగుపెట్టకముందు ఏం చేస్తుండేవారు?

హెయిర్ స్టైయిలిస్ట్ :—

కుప్పిసవరాల్ కడుతుండేవాడిని.

—గద్దం వెంకటస్వామి. తెనాలి

మధు : (కోపంతో) మనూ! వాడు వెంటనే యిక్కడి నుంచి వెళ్ళకపోతే ఓర్చుకోవడం నా చేతకాదు.

రాజా : ఒరేయ్ మనూ! చేతకాని పనులు ఎందుకు చెయ్యాలిరా? ఇలాంటి పనులు వాడికి అలవాటు లేదు కదరా! నువ్వు చెప్పరా, ఏమిటిరా ఊరుకుంటావు మూగ్ లాగ!

మనో : చెప్పమంటావా?

రాజా : చెప్పరా.

మనో : అయితే మర్యాదగా యింటి కెళ్ళి పడుకో! రేపు అన్నీ సంగతులూ మాట్లాడి అన్ని ఏర్పాట్లూ చేస్తాను.

రాజా : అన్ని ఏర్పాట్లూ?

మనో : అన్నీ!

రాజా : ప్రామిస్! (చెయ్యి చాచాడు)

మనో : ప్రామిస్! (చెయ్యి వేసి, అలాగే ఆ చేతిని పట్టుకుని రాజారావుని బయటికి లాక్కుపోతూ వుండగా)

రాజా : ఒరేయ్ మధూ! మను ప్రామిస్ చేశాడు. మాట తప్పితే ఒప్పుకోను. అందాకా గుడ్ బై! నేను— ఇదిగో—గుడ్ బోయ్ లాగ వెళ్ళిపోతున్నాను, రాజా మంచి బాలుడు. రాజా గుడ్ బోయ్...గుడ్ ... (ఇద్దరూ బయటకు నడిచారు. మధు నిట్టూర్పు విడిచి)

మధు : అమ్మయ్యా! వాన వెలిసింది.

శార : వాన కాదు, తుఫాన్... ఎందుకో నాకు చాల భయంగా వుందన్నయ్యా!

మధు : ఎందుకు భయం! హుం... త్రాగుడుకు అలవాటు పడ్డ యిలాంటి జీవాలు ఎవర్నీ ఏమీ చెయ్యలేవు గాని, నువ్వేం భయపడక పోయి నిశ్చింతగా నిద్రపో!

శార : అలాగే అన్నయ్యా!

(శారద, లోపలికి నడిచింది. మధు కాస్సేపు ఆలోచిస్తూ అటూ యిటూ పచార్లు చేశాడు. కుర్చీలో కూర్చుని పుస్తకం తీసి చదువుతూ వుండగా— తెర)

[రెండవ రంగం]

స్థలం : అదే—సమయం : సాయంత్రం

(తెర తీసేసరికి అదే రూము కనిపించింది. వస్తువులన్నీ బాగుగా సర్ది పెట్టబడివున్నాయి. టేబిల్ పైన టేబిల్ క్లాత్, కొన్ని అలంకరణలు వున్నాయి. మధు చేతిలో ఒక ఉత్తరంతో కుర్చీపైన కూర్చుని, దీర్ఘంగా ఆలోచిస్తూ వున్నాడు. అతనిలో ఏమాత్రం చలనం వుండదు. కొన్ని క్షణాల తర్వాత కొంచం కదలిక కలిగి చేతిలోని ఉత్తరం ఒకసారి తీరికగా చదివాడు. చదువుతూ వుంటే అతనిలో కోపం, దు:ఖం తెరలు తెరలుగా వస్తూ వుంది. ఇంతలో శారద లోపలినుంచి హుషారుగా 'అన్నయ్యా', అంటూ పిలుస్తూ వచ్చి, మధులో చలనం

లేకపోవడం చూచి, ఆశ్చర్య పడి, మెల్లగా అతని దగ్గరికొచ్చి, భుజంపైన చెయ్యి వేసింది. మధు ఉలిక్కి పడి, ఉత్తరం గబుక్కున దాచేశాడు. శారదకు ఏమీ అర్థం కాక)

శార : ఏమన్నయ్యా అలా ఉన్నావు? ఉత్తరం ఎక్కడినుంచి?

మధు : (తడబడుతూ) ఆఁ...ఏం లేదు చెల్లాయ్. ఉత్తరం, ఓ ఫ్రెండ్ వ్రాశాడు,

శార : ఏదైనా విషాద వార్తా?

మధు : ఆఁ...అవును. అతని అత్త గారి ఆరోగ్యం బాగులేదని వ్రాశాడు. అందుకే కొంచం...

శార : నిజంగా వెన్నలాంటి మన స్సన్నయ్యా నీది! ఎవరో స్నేహితుడి అత్తగారికి బాగులేదని యింత బాధ పడుతున్నావే, యిహ స్వంత మనుష్యులకు కష్టం కలిగితే...

మధు : కష్టాలకి స్వంతమనీ పరాయి అనీ ఏముందమ్మా!...అందరి బాధా ఒకటే!

శార : అని నీలాంటి ఉత్తములు

సున్నిత హృదయం గలవారు భావిస్తారు. కాని కొందరు రాక్షసులు యితర్లని హింసించి, వాళ్ళు బాధ పడుతూంటే చూసి సంతోషిస్తూంటారు. అలాంటి వాళ్ళని ఏమనాలో అర్థం కాదు.

మధు : నువ్వే అన్నావుగా రాక్షసులని!

శార : కాదు, అంత కంటే దుర్మార్గులు. రాక్షసులు యితర్లని హింసించినా వారి స్వజనాన్ని, సంతతిని, తమ తల్లిదండ్రుల్ని ఆదరిస్తారు—ఎంతగానో ప్రేమిస్తారు. వాళ్ళ కోసం ఏమైనా చేస్తారు. వాళ్ళ కష్టాల్ని పంచుకుంటూ, తప్పుల్ని సహించి సర్దుకు పోతారు. కానీ, ఈ నరులకు తమతరభేదం లేదు. హింసే ప్రధానం! అదే వాళ్ళకి ఆనందం. కన్న తల్లిని కూడా హింసిస్తూ ఆమె బాధ పడుతూ వుంటే సంతోషించే మహానుభావులున్నారు ఈ లోకంలో! అలాంటి వాళ్ళని...

మధు : (ఇంత సేపూ ఆమె మాటలకు అతనిలో మార్పు కలుగుతూ, ఒక్కసారి ఉద్రేకంగా) షటప్! ఏమిటి నీ వాగుడు? (అరిచాడు)

శార : (ఆశ్చర్య-భయాలతో) అన్నయ్యా! ఏ—ఏమిటి?

మధు : (తేరుకుంటూ) ఆఁ...

శార : నేనన్న మాటల్లో—పొరపాటేమైనా...

మధు : (మామూలు మనిషై) లేదు. పొరపాటు నాదే! అనవసరంగా ఉద్రేకపడ్డాను. క్షమించు చెల్లాయ్! నా మనస్సేమీ బాగులేదు. నేనలా వెళ్ళొస్తాను. (పోబోయి ఆగి) ఆఁ...మనోహర్ వస్తే రాత్రికి రమ్మని...వద్దులే, కూర్చోమని చెప్పు, యిప్పుడే వచ్చేస్తాను.

శార : అలాగే అన్నయ్యా! (గుర్తు వచ్చి) ఆఁ...అన్నయ్యా! కాఫీ తీసుకు వెళ్ళు.

మధు : వచ్చాక తాగుతాలే! (బయటకు వెళ్ళిపోయాడు)


రాజా : (తూలుతూ వచ్చి) గుడ్ ఈవినింగ్ బ్రదర్! కాదు—బ్రదర్—యిన్‌లా! (శారదని చూసి) హలో! గుడ్ ఈవినింగ్ బ్రదర్—యిన్‌లా సిస్టర్!

మధు : రాజా! నీకెన్నిసార్లు చెప్పానురా యిక్కడికి రావొద్దని. మనిషన్న తర్వాత సిగ్గూ, అభిమానం వుండాలి. ఛీ—ఛీ!

రాజా : ఆ రెండూ వున్నవాడెవడు బాగు పడ్డాడురా ఈ లోకంలో?... వాటిని వదిలేసిన వాళ్ళే సుఖపడుతున్నారు, అనుకున్నవి పొందగలుగుతున్నారు... (శారదను చూపించాడు)

మధు : అందుకే పట్టపగలు కూడా త్రాగి తందనాలాడుతూ వీధుల్లో పడ్డావు.

రాజా : ఏం చేసేది! నువ్వు యింటిలోనే వుండి అన్ని పనులూ సాగించేస్తున్నావు. నేను వీధుల్లో పడ్డా పని జర



గడం లేదు. పైగా యింకోటిరా బ్రదర్ యిన్‌లా! ఇక్కడికి నేను వస్తూంటే నువ్వు మరీ లాలెస్‌గా ప్రవర్తిస్తున్నావు. నువ్వు తిడ్తావని, కోపమొస్తే కొడతావని ఫియర్. అందుకే డియర్! డోస్ కొట్టేస్తే యిక నువ్వు ఎంత కొట్టినా, తిట్టినా డోన్ట్ కేర్.

మధు : నీ ప్రవర్తన బాగుంటే నేనలా ప్రవర్తించాల్సిన అవసరం ఎందుకుంటుందిరా! సరే, యిక దయ చేయ్.

రాజా : ఉండరా బ్రదర్-యిన్‌లా! ఇంకా నీ సిస్టర్ని సరిగ్గా చూడలా... అప్పుడే బయటికి వెళ్ళాలా?

మధు : ఒరేయ్ దారూవాలా! పళ్ళు రాలాలా?

రాజా : ఒరేయ్! నీ కోపం కాలా? ఎప్పుడూ మంటల్లోనే వుంటావేలా?

మధు : మరి నువ్వెప్పుడూ మురికి గుంటల్లోకే పోతావేలా?

రాజా : నువ్వి నాటకమెందుకాడాలా?

మధు : (సీరియస్‌గా) నాటకమా?

రాజా : ఊఁ...అన్నా-చెల్లెలు నాటకం, బ్రదర్ అండ్ సిస్టర్! ఇలా నాటకం ఆడే కంటే ధైర్యంగా బయట పడి, దాన్ని పెళ్ళి చేసుకోరా గట్సుంటే!

మధు : రాజూ! ఇన్నాళ్ళూ నువ్వేం పేలుతున్నా ఊరుకుంటూంటే మితిమీరుతూనే ఉన్నావు. ఇకమీదట యిక్కడికొచ్చినా, మా గురించి ఏం మాట్లాడినా సహించేది లేదు. నడు.

రాజా : వెళ్ళక నీతోనే వుండ

డానికి నేను ఆడదాన్ని కానులేవోయ్! ఆఁ...ఆడదాన్ని అయివుంటే, నువ్వసలు వెళ్ళనిచ్చే వాడివా? "సిస్టర్...సిస్టర్" అంటూ బిస్తరు పరిచేవాడివి!

మధు: (కోపంగా)యూ డ్రంకర్డ్! గెటవ్‌ట్ ఫ్రం హియర్ ఐ సే. ఊఁ గెటవ్‌ట్.

రాజా: థాంక్ యూ! థాంక్స్యూ! డోంట్ ఓమిట్ ఫైర్, నిప్పులుకక్కకు వస్తా.

మధు: వస్తే, మళ్ళీ యికమీదట రాకుండా కాళ్ళు రెగ్గొడ్తాను, అది దేముడుకూడా తప్పించలేడు.

రాజా: నో, నో, పాపం ఆ దేముడికి ఎందుకురా ట్రబుల్! నేనే తప్పించుకుంటానులే.

మధు: ఎలా తప్పించుకుంటావో నేనూ చూస్తాను. నీ మూలంగా జైలుకెళ్ళినా సరే ఆ పని చేసితీరుతాను.

రాజా: పూర్ ఫెలో! జైలు కెళతావంటూ వేమిటిరా యింత బ్యూటిఫుల్ సిస్టర్ని వదిలి! నో డోంట్.

మధు: గెటవ్‌ట్ (పెద్దగాఅరిచాడు)

రాజా: గోయింగ్! గోయింగ్! వస్తారా బ్రదరేయిన్ లా! (శారదతో) వస్తా బ్రదర్‌యిన్‌లా సిస్టర్! (భయపడి జారుకున్నాడు)

(మధు, విసుగ్గా కూర్చున్నాడు కుర్చీమీద. శారద బాధ పడ్తూ అతని దగ్గరికొచ్చి)

శార: క్షమించన్నయ్యా! నా వల్లనే...

మధు: (విసుగ్గానే) నువ్వేంటి చెల్లాయ్, ఎప్పుడూ నీమీదే వేసుకుని బాధ పడ్తావు! వాడినలా ప్రవర్తించమని చెప్పావా?

శార: (ఆశ్చర్యపోతూ)అన్నయ్యా!

మధు: మరి ఎందుకలా బాధ పడతావు?

శార: క్షమించన్నయ్యా! (కళ్ళ నీళ్ళు తిరగబోయాయి)

మధు: సరే, సరే! నా మనస్సేమీ బాగులేదు, నేనలా వెళ్ళొస్తాను.

శార: అలాగే!

(మధు, గబగబా బయటికి నడిచాడు. శారద, అతను వెళ్ళినవైపే చూస్తూ నిలుచుంది. నేపథ్యంలో పాట రిపీట్ అయింది)

[పాట: చరణం-1]

ఎవరి మనసులో ఏమి తలపులో!
ఎవరి చేతలో ఏమి ఎత్తులో!
ఎవరు మంచియో ఎవరు వంచకులో!
ఎవరి పంచన పంచుకుందురో:
ఎవరికి తెలుసు?
ఎవరికి తెలుసు-ఏ నరునికి తెలుసు?
తెలిసిన వారెవరు?—మర్మం....
తెలిసే వారెవరు?

(పాట అవుతూ వుండగానే శారద

ఆలోచిస్తూ కుర్చీ మీద కూర్చుంది, ఆ తర్వాత పాట చివర లోపలికి వెళ్ళింది. మనోహర్ బయటి నుండి దూరంగా చూస్తూ ప్రవేశించాడు. తర్వాత లోపలికి చూచి, గొంతు సవరించుకుని పిలుస్తూ)

మనో : మధూ! ఒరేయ్ మధూ!

శార : (లోపలినుండివస్తూ) లేరండీ! ఇప్పుడే అలా బయటికి వెళ్ళారు. మీకు ఎదురు పడలేదా?

మనో : లేదే! ఎటువైపు వెళ్ళాడు?

శార : ఇటు. (అంటూ ఒక వైపు చూపించింది)

మనో : ఓహో! నేను అటువైపు నుండి వచ్చాను. (మరోవైపు చూపించాడు)

శార : మీరొస్తే వెయిట్ చేయమని చెప్పమన్నారు. ఇప్పుడే వచ్చేస్తానన్నారు.

మనో : ఓ యస్, అలాగే! (కుర్చీ మీద కూర్చున్నాడు)

శార : అన్నయ్యా ఈ రోజంతా అదోలా వున్నారండీ! ప్రొద్దున్న ఏదో ఉత్తరం వచ్చింది. దాన్ని చూసిన దగ్గర్నుంచీ ఏదో బాధ పడ్తున్నారు. ఏమిటని అడిగితే, ఎవరో స్నేహితుడి అత్తగారి ఒంట్లో బాగులేదని చెప్పారు. కానీ...

మనో : స్నేహితుడి అత్తగారా!... ఆశ్చర్యంగా వుందే! అలాంటి అత్తగారున్న స్నేహితుడు ఎవరూ లేరే! అయినా ఒక ఆడది, అనారోగ్యంగా వుందంటే మధు బాధ పడుతున్నాడా? ఏమండీ! మీరు కూడూ వాడిని చాల మార్చేశారండీ!

శార : అదేమిటి!

మనో : అవును. మును పు ఆడది అంటేనే అసహ్యంగా, నీచంగా, ఒక పురుగుని చూసినట్టు చూసేవాడు. అలాంటిది, మీరు వచ్చింతర్వాత పూర్తిగా మారిపోయాడు. మీరంటే వాడికి ఎంత అభిమానం–గౌరవం! ఎప్పుడూ మీ మంచితనాన్ని గురించే చెబుతూ వుంటాడు. మా సీనియర్, వాసంతని వుంది లెండి. ఆమె మనవాడ్ని మనసారా ప్రేమించింది. కానీ వీడు ప్రేమిస్తేగా! కనీసం ఆమె వైపు మూడైనా చూసేవాడు కాదు. కానీ ఈమధ్య ఆమెతో కొంచం

స్టెప్ బై స్టెప్

● "ఒక సిగరెట్ ఇవ్వు" అన్నాడు ఒక మిత్రుడు.

"నువ్వు సిగరెట్లు మానేశావనుకున్నానే!"

"మానేసే ప్రయత్నమే ఇది. మొదటి మెట్టుగా కొనటం మానేశాను!"

చనువుగా మాట్లాడుతున్నాడంటే కారణం మీరే!

శార : ఎవరమ్మాయి ఆమె?

మనో : ఈ ఊర్లో లీడింగ్ డాక్టర్, రామచంద్రరావని, వాళ్ళ అమ్మాయి... లక్షల ఆస్తి వుంది. వెరీ కల్చర్డు ఫేమిలీ! వెరీ వెరీ బ్యూటిఫుల్ అమ్మాయి!

శార : అంత బ్యూటిఫుల్‌లా?

మనో : ఫుల్! ఏం కొరత లేదు... కాలేజ్_కాలేజ్ అంతా ఆమె కోసం పడి ఛస్తుంటే! అచ్చం మీలాగే వుంటుంది. ఆ ముక్కు, ఆ మొహం, ఆ కలర్, ఆ హైట్, ఆ నడుము...

శార : మరి అన్నయ్యకి ఎందుకు నచ్చలేదు?

మనో : కర్మ! దురదృష్టం! చెప్పాగా వాడికి ఆడదంటేనే పడదని! అలాంటి వాణ్ని మీరు ఈ కొద్ది రోజుల్లో మార్చారంటే నిజంగా మీ సామర్థ్యాన్ని మెచ్చుకోవాలి. పాపం_వాడి తల్లి వాడిచేత 'అమ్మా' అని పిలిపించుకోకుండానే వెళ్ళిపోయింది. కనీసం ఆమెని జ్ఞాపకం తెచ్చుకోనైనా 'అమ్మా...' అనడు. ఎందుకో వీడికి ఆమె పైన అంత కసి! (శారద కళ్ళల్లో నీళ్ళు చూసి) అరె! మీరేమిటి ఏడుస్తున్నారు! ఏమండీ! (ఆమె దగ్గరికి వెళ్ళి ఓదార్చబోయాడు)

శార : (దూరంగా జరిగి) ఏం లేదండీ! మా అమ్మ...

మనో : ఓహో! మీ అమ్మ గుర్తొచ్చిందా! పాపం, మీ తల్లి కూడా పోయిందన్నారు కదూ! పోయిన వాళ్ళ గురించి బాధ పడి ఏం లాభం? ఈ చావులూ_పుట్టుకలూ ఎప్పుడూ వుండేవే!' ఎన్ని కోట్ల సంవత్సరాల నుండో మనిషి పుడుతున్నాడు_చస్తున్నాడు. ఇంకా ఎన్ని కోట్ల సంవత్సరాలు యిలా పుట్టి చస్తాడో ఎవరికి తెలుసు! కానీ చచ్చే ఈ మనిషి, ఉన్న ఈ నాలుగు రోజులూ యిక్కడే శాశ్వతంగా వుండపోయేటట్లు విర్రవీగుతాడు, ప్రవర్తిస్తాడు. అదే వాడిలోని ప్రత్యేకత, గొప్పతనం!

శార : మీరు వేదాంతం...

మనో : బాగా మాట్లాడుతున్నాను కదూ! అవును, చివరికి మిగిలేది వేదాంతమే! ఆఁ... మీకు యిష్టం లేకపోతే వెంటనే మానేస్తాను. ప్రస్తుతం మరో గొప్ప పని చేస్తున్నాను. ఎందుకంటే___ "కామి కానిదే మోక్షగామి కాడు" అన్నారు. కనక, ఓ కామినీ హృదయ కావ్యాన్ని పఠిస్తున్నాను.

శార : అది మీ ఎం. బి. బి. యస్. కోర్సులో భాగమా?

మనో : కాదు. ఆ హృదయం వుంది చూశారూ? మీరెలా మూస్తారు. అది ఎంత గ్రేట్ డాక్టరు కైనా కనిపించనిది. ఏ మెడిసన్ పుస్తకాల్లోనూ లేనిది!

శార : మరి మీరెలా చదువుతున్నారు?

మనో : ఇంకా చదవలే! చదవాలని ప్రయత్నిస్తున్నాను, మీరు పెర్మిషన్ యిస్తే!

శార : ఏమిటండీ ఆ మాటలు!

మనో : వట్టి మాటలు కాదు శారదా, నిండు నిజాలు...శారదా! నీ వొచ్చిన దగ్గరి నుండీ నా హృదయం నా నుండి విడిపోయి, నీ అందమైన శరీరం చుట్టూ ప్రదక్షిణం చేస్తూ తిరుగుతూ వుంది... ఎల్లప్పుడూ నిన్నే ధ్యానిస్తూ నిన్నే కోరుతూ వుంది. నువ్వు అనుగ్రహిస్తే, నా జీవితం పూల దారుల్లో నడుస్తుంది. వెన్నెల వెలుగుల్లో, స్వర్గసీమల్లో విహరిస్తుంది. నీవు దయతలిస్తే—

(అంటూ ఆమెవైపు వెళ్తూవున్నాడు. శారద వెనక్కి జరుగుతూ వుంది. ఇంతలో మధు వచ్చి, మనోహర్‌ని రౌద్రాకారంతో ఆ చెంపా, ఈ చెంపా వాయిస్తూ)

మధు : యూ రాస్కెల్! ఇదా నువ్వు చేస్తున్న పని—ఇందుకా నువ్వు మాటి-మాటికీ వస్తున్నది. నీ ఆటలు నా దగ్గరా స్కౌండ్రల్!

(శారద భయపడుతూ లోపలికి జారుకుంది)

మనో : మధూ! మధూ! వినరా!... మధూ! అది కాదురా!

మధు : (కొడ్తూనే) షటప్! మాట్లాడితే పేగులు తోడుతాను. దారిన పోయే బజారు మనిషనుకున్నావురా, నీ అతుకు మాటలకు లొంగిపోయి బజారు బ్రతుకు బ్రతకాలనుకోడానికి!

మనో : మనూ! నే చెప్పేది...

మధు : నోర్ముయ్! నీ మాయ మాటలతో నమ్మించి ఆమెని వలలో వేసుకోవాలని చూస్తే ప్రాణం తీస్తాను. ఆమె నా తోడబుట్టినది కాకపోయినా, అంతకంటే ఎక్కువే నాకు. అలాంటి నా చెల్లెల్నే చీట్ చెయ్యాలని...

మనో : మధూ! నే చెప్పేది కాస్త వినిపించుకోరా!

మధు : నో-నో! నువ్వేం చెప్పినా వినదలచుకోలేదు. గెట్-అవుట్ ఫస్ట్!

మనో : ఓ. కె. (మెల్లగా కదిలాడు. తర్వాత ఆగి) మధూ!

మధు : గెటవుట్! ఐ సే! (పెద్దగా అరిచాడు)

మనో : (ఒక నిర్ణయానికొచ్చి)— మధూ! నేను చెడ్డవాడినే! అమ్మాయిలంటే నాకు పిచ్చె వుంది. నిజమే, నేను ఒప్పుకుంటాను. నా జీవితంలో ఎందరో అమ్మాయిల్ని అనుభవించాను. కొందర్ని డబ్బుతో కొన్నాను. కొందర్ని మాయ మాటల్తో నమ్మించాను. కాని ఈ అమ్మాయిని, నువ్వు చెల్లెలిగా గౌరవిస్తున్న ఈ శారదని చూసినప్పటి నుంచీ నా మనస్సు చలించింది. ఈ నాటికి చంచలమయిన నా మనస్సు స్థిరంగా ఈమె పైన నిలిచింది. ఈమెని నా నిండు హృదయంతో ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకుని స్థిరమైన సంసార జీవితాన్ని గడపాలనుకుంటున్నాను. ఈ మాటలు త్రికరణశుద్ధిగా చెబుతున్నాను. ఈమె నా పాత జీవితాన్నే మార్చివేసింది. దేముడు సాక్షిగా చెబుతూన్నాను.

మధు : నువ్వు నిజంగా శారదని పెళ్ళాడాలనుకుంటున్నావా!?

మనో : నా ప్రియమయిన తల్లి సాక్షిగా...!

[సశేషం]



చలి.

చల్లని చలి

వెచ్చదనం కోరుకునే చలి.

నిర్మానుష్యంగా వున్న బీచ్ రోడ్.

స్కాండల్ పాయింట్.

ఎదురుగా రామకృష్ణ మిషన్.

అలలకు కొద్ది దూరంలో పొడి యిసుక.

తెల్లని పొడి యిసుక.

దానిమీద సుశీలా హనుమంతరావులు.

ప్రక్కనే సముద్రం.

దానిమీద వెన్నెలగీతలు

నీలంగా మెరిసిపోతున్నది.

వెన్నెల.

పిండిలాటి వెన్నెల.

మల్లెదండలవంటి వెన్నెల.

ఇద్దరి తలలమీదనుంచి జారి యిసుకలో పడుతున్నది.

రెండు చేతులతో కాళ్ళను బంధించి కూర్చుంది సుశీల

"మజుందార్"

ఎడమచేయిమీద తల వాల్చుకుని ఆమె ముఖంలోకి చూస్తూ హనుమంతరావు

ఇద్దరి క్రింద మెత్తని ఇసుక.

దానిమీద మనుషుల పీడలు.

దూరంగా కారేదో సన్నని తారురోడ్డు మీదనుంచి జారిపోతోంది.

నిశ్శబ్దం.

ఇద్దరిమధ్య అందమైన నిశ్శబ్దం.

సన్నగా కదులుతూ ఆగిపోయింది.

''అలలువచ్చి తడుపుతాయేమో!''

''ఒక మాట చెప్పనా?''

''ఊఁ'' అంది.

''నీవు చాలా బావుంటావ్.''

ఆమె పకపకా నవ్వింది.

''ఇంకేదో అనుకున్నాను ఇదేనా?''

హనుమంతరావు కాస్త యిబ్బంది పడ్డాడు.

''ఊఁ వర్ణించు! వెన్నెలలో సముద్రం అంత అందంగానా?''

''నేను చెబితే నమ్మకం లేదు కాబోలు!''

సభ్యతకు కట్టుపడి చొరవచేయని పురుషులంటే కొంత మంది ఆడవాళ్ళకు అనుమానం!

తియ్యని కలలను కరిగించేస్తారు కూడా!

కాలికివున్న నల్లని చెప్పులు ప్రక్కన పెట్టింది.

''కాళ్ళనేగా ముందు అవి ము....''

మాట పూర్తి చేయకుండానే నవ్వింది.

''నాటీగా అవుతున్నావ్ హనుమంత రావ్!'' అంది.

పచ్చని తన పాదాలపైన చీరచెంగు కప్పింది.

తెల్లని జార్జెట్ చీరకు ఎర్రని పట్టు బార్డర్.

ఆమెవైపు తదేకంగా చూస్తూ ఉండి పోయాడు హనుమంతరావు.

ఆమె ఏం మాట్లాడలేదు.

ఒక నిముషం యిద్దరిని పలుకరించి వెళ్ళిపోయింది.

''నిన్ను నమ్మలేకపోతే నన్ను నేను నమ్మనట్లేగా!'' అంది చుట్టూ గీతలు గీచు కుంటూ.

''నీవు అలావుంటే నాకూ ఎలానో వుంటుంది.

సుశీల పాలవెల్లిలా నవ్వింది. పైనుంచి వెన్నెల మనుపు బుగ్గలపైన పడి పెదాలమీదకు జారి మునిపంటిపైన చిట్లి పోయింది.

"ఏది వెన్నెలో, ఏది యిసుకో ఏవి పాదాలో తెలీటం లేదు."

"యమ్మేలో-తెలుగు తీసుకోల్సింది."

"మనసుకు చెప్పగలిగింది డిగ్రీ కాదు."

"మరి"

"వార్డెన్‌తో చెప్పివచ్చావా?" మాట మార్చి అడిగాడు హనుమంతరావు.

"అమ్మో! ఏమని? నీ....తో...." మాటలు పూర్తిచేయలేదు.

"ఇంక ఏమైనా వుందా? ప్రొఫెసర్ గారింటి కన్నాను."

"రేపు తెలిసి అడిగితే....?"

"రేపటి సంగతి యివ్వాళ ఎందుకు హనుమంతరావ్?"

"నీ పనలు అర్థంకావు. ఆ మాట కొస్తే ఆడవాళ్ళంతా యింతే...."

"....అంటే నీకు...."

"....అనుకోవాలి నిన్ను చూసి" హనుమంతరావు తొందర తొందరగా తప్పు సరిచేసుకున్నాడు.

సుశీల తొట్రుపాటు చూసుకుని పెద్దగానే నవ్వింది

నవ్విన ఆయాసం.

గుండెలు ఎగిసి పడుతున్నాయి.

మెడలోని గొలుసు పక్షంమీద లాకెట్ శుర్రితిగా వూగాయి.

హనుమంతరావు ఆమెవైపు చూసి సముద్రంవైపు దృష్టి మరల్చాడు.

సముద్రం నిశ్శబ్దాన్ని చూసి హోరుగా నవ్వింది.

సన్నని గాలి.

చలిగా....

సుశీల ముడుచుకు కూర్చున్నది.

తలచుట్టూ చెవులమీద ఎర్రని. చీర కొంగు.

"చలిగా వుందా?"

"హనుమంతరావువైపు చూస్తూనే తలూపింది."

"అబద్ధాలు చెబితే ముందు ముందు మనకే ప్రమాదం."

స్వెట్టర్ తీసి ఆమె భుజం చుట్టూ కప్పాడు.

"నీకో?"

"నీవు వూహల్లోకి వస్తేనే చాలు వెచ్చగా వుంటుంది. ఎదురుగావుంటే..."

"నీలో భావుకత ఎక్కువైంది."

"నేరం నాదికాదు."

సుశీల నవ్వింది.

కళ్ళల్లో ప్రేమ క్రిందపెదవిని తడుపుతున్నది.

దానిమీద వెన్నెల చార.

ఆమె కుడిచేతికున్న ఎర్రనిగాజు కదిలిస్తూ అన్నాడు.

"నీ కన్నా నీ ఊహలే నయం."



"ఏమో."

"పిలిచినా నీవు ఎప్పుడోగాని రావు. అవి పిలవకుండానే వస్తాయి, నీవు వెంటనే వెళ్తావు. అవి పొమ్మన్నా పోవు"

"సిగ్గులేకపోతే సరి- వాటికి."

"అంతేగదా!" రిలీఫ్‌గా అన్నాడు

మెత్తగా నురగలా నవ్వింది.

మీదనున్న స్వెట్టర్ జారి క్రింద పడింది.

అతను మళ్ళీ భుజంచుట్టూ సర్దాడు.

"ప్రాక్టికల్స్ ఎప్పుడయిపోతాయి?"

చెప్పింది.

నా నీలి లెటర్‌కు జవాబివ్వలేదేం?"

జవాబుగా నవ్వింది. లాకెట్ పళ్ళ మధ్య దాస్తూ.

హనుమంతరావు గుప్పిటలోకి ఇసుక తీసుకుని జారవిడుస్తూ అన్నాడు.

"మనం మ్యారేజయ్యాక సుఖపడగలం గదూ!"

"ఊఁ" అంది చేతిలోని యిసుక చెప్పులమీద పోస్తూ.

"నిజంగా యిష్టంగదూ నేనంటే?"

లోగొంతుకలో అస్పష్టంగా అంది.

"నీకేం తెలీదు.... నీకేం తెలీదు...."

ఇద్దరి మధ్య.... మళ్ళీ ఓ నిశ్శబ్దం.

ఇద్దరి కళ్లలో ప్రేమ.

ఇద్దరి చుట్టూ వెన్నెల నీడ.

నిర్మానుష్యంలో సముద్రపు హోరు.

అల వొకటి ఆమె పాదాలను స్పృశించబోయి తప్పుచేస్తున్నట్లు ఆగి వెనకు వెళ్ళిపోయింది.

"ఇక వెళ్దామా?" అంది బద్ధకంగా వొళ్లు విరుచుకుంటూ.

హనుమంతరావు చేయి అందించాడు.

ఆమె సుతారంగా దాని ఆధారంతో లేవబోయింది.

అల తడిపిన తడి యిసుక. తూలి పడబోయింది.

హనుమంతరావు నడుం చుట్టూ చేయి వేసి గట్టిగా పట్టుకున్నాడు.

"థ్యాంక్స్" అంది మెల్లగా.

ఆ చేతిని అలాగే గట్టిగా నడుంచుట్టు వేసి మరింత దగ్గరకు తీసికుందామనుకున్న కోరిక బలవంతాన చంపుకున్నాడు.

ఛాన్స్

● "మన కొత్త పనిమనిషి చూపులు నాకేం బాగాలేవు. అందుకని సాయంత్రం పని మానిపించాను" అన్నది భార్య.

"అంత తొందరగానా? ఆమెకు ఒక అవకాశమన్నా ఇవ్వకుండానా?" అన్నాడు భర్త.

"ఆమెకుకాదు—మీకు అవకాశం ఇవ్వకుండా అంటే బాగుంటుంది." అన్నది భార్య.



అతను జవాబివ్వలేదు.

ఆమెవైపు చూస్తూ నిల్చున్నాడు.

సుశీల తల పైకెత్తి అతన్నే చూస్తూ నిల్చోంది.

క్రింద ఇసుకలో ఏదోపాకినట్లయింది.

ఆమె అతనికి చాలదగ్గర కొచ్చింది.

సముద్రం హోరు లేకపోతే చేతి గడియారం శబ్దం వినపడేది.

నిశ్శబ్దంలో ఆమె.

చక్కని వెన్నెల.

కాటుకలాటి చీకటి మింగే వెన్నెల.

"థ్యాంక్స్ యింకా చెప్పాలా?" అన్నాడు.

"…………………"

"నీ కష్టం నాదిగా, నా సుఖం నీదిగా ఎప్పుడొస్తుంది సుశీలా ఆ రోజు?"

అతని గొంతులో వుద్విగ్నత.

ఆమె సుతారంగా అతని పెదవిమీద చూపుడువేలితో కొట్టింది.

"ఇప్పుడు కాదా?"

అతను.

ఆమెకు గాలికి మధ్య అతను.

చుట్టూ ప్రశాంతత.

సన్నని చలిగాలి.

సముద్రం వెన్నెలను చూసి కేరింతలు కొడుతోంది.

దూరంగా రెండు కొబ్బరిచెట్లు ఊసు లాడుకుంటున్నాయి.

మబ్బుల కొంగుతో చంద్రుడు ముఖం తుడుచుకుంటున్నాడు.

దూరంగా సముద్రంలో ఎవరో ఇద్దరు పాటపాడుకుంటున్నారు పడవనడుపుతూ.

హనుమంతరావు మనసు సముద్రంలా వుంది.

కోరికల కెరటాలు ముందుకు వస్తు న్నాయి.

చలి వెచ్చదనం కోరుతోంది.

సుశీల వైపు చూశాడు.

మెరిసే కళ్ళతో....

చక్కని వెన్నెల్లో....

ఏదో మెరుపు.

ఏదో భావం

'సుశీలా!'' మత్తుగా పిలిచాడు.

''ఊఁ'' అంది అస్పష్టంగా.

ఆ గొంతులో తమకం.

ఆమె పెదాలు అదురుతున్నాయి

మరింత దగ్గర కొచ్చింది.

''సుశీలా!'' మరింత ప్రేమగా పిలి చాడు చూపుడు వేలితో ఆమె క్రింద పెదవిరాస్తూ.

సుశీలా ఏ జవాబివ్వలేదు.

తడిసిన క్రింద పెదవి మీద వెన్నెల గీత.

దానిలో కొద్ది స్పందన.

అర్ధ నిమీలితంగా చూసింది.

పై పంటి క్రింద కింద పెదవి నలుగు తోంది.

ఇద్దరూ ముందుకు నడిచారు.

* * *

ఈ జ్ఞాపకాలన్నీ పచ్చగా వుండగానే, వూహలు రెక్కలు విప్పుకుంటూండగానే హనుమంతరావు సుశీల నుంచి ఒక ఉత్త రం అందుకున్నాడు. సుశీల నుంచి పెద్ద ఉత్తరాలు ఆశించే అతనికి మూడు వాక్యాలే వుండటం ఆశ్చర్యం గొలిపింది.


''హనుమంతరావు!

సభ్యత తెలిసినా చొరవలేని మగ వాడు సుఖపెట్టగలడని ఆడవానిగా నాకు నమ్మకం కుదరటం లేదు. డిసపాయింట్ చేస్తున్నందుకు.... అయామ్ వెరిసారీ!''

సుశీల.

మరోమాట. కల వచ్చినప్పుడు చూడు ఎప్పుడో వచ్చేమంచి కల కోసం యిప్పుడే నిద్రపోవటం మానేయ్! సుఖపడతావ్! సుఖపడతావ్! సెలవ్.

సుశీల


NEW! SUPER
Surf
సూపర్ సర్ఫ్‌తో
ఒక్కసారి ఉతికితే ఏ ఇతర
ఉతికే పౌడర్‌కన్నా
ఎక్కువ తెల్లదనం ఇస్తుంది.
సూపర్ సర్ఫ్ అన్నిటికంటే
అతి తెల్లగా ఉతుకుతుంది
(మరే ఇతర తెలుపు చేసే పౌడర్నూ చేర్చక్కర్లేదు.)
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
లింటాస్ SU. 116-77 TE.

పాపం ప్రకాశం

డి. కామేశ్వరి

మెయిలు అరగంట ఆలశ్యంగా వచ్చి ఆగింది. థర్డ్‌క్లాస్ స్లీపర్ కంపార్టుమెంటు దగ్గర గుంపుని తోసుకొని ముందుకెళ్ళి తనబెర్తు నెంబర్ చూచుకుని కంపార్టుమెంటులోకి ప్రవేశించాడు ప్రకాశం.

నెంబరు వెతుక్కుంటూ వెళ్తున్న ప్రకాశం ఒక్కసారిగా ఏదో భూతం ప్రత్యక్ష్యమైనట్టు ఒక అడుగు వెనక్కి వేశాడు కమలని చూసి. కమల! ఛెళ్లున చెంప దెబ్బ తగిలినట్టు మొహం త్రిప్పేసుకున్నాడు కమలని గుర్తుపట్టి

అతని సీటు కమలకి ఎదుట సీటే అవడంతో అతనిగాభరా మరికాస్త ఎక్కువయి ఏం చెయ్యాలో తోచక కంగారు పడిపోయాడు.

ఆ క్షణంలో చదువుతున్న పుస్తకం లోంచి తలెత్తి ప్రకాశాన్ని చూసింది కమల. ఆమె మొహంలో రంగులు గబగబ మారాయి క్రింది పెదవి పంటితో నొక్కి ప్రకాశం వంకతీక్షణంగాచూసింది. మరు క్షణం ఆమె పెదాల మీద ఓ చిరునవ్వు కదిలింది.

ఆ వ్యంగ్యపు చిరునవ్వు చూచిన ప్రకాశరావుకి వళ్ళు కంపర మెత్తింది. రుమాలు తీసి మొహం చాటు చేసుకున్నాడు తుడుచుకునే నెపంతో! ఆ తర్వాత ఏం చెయ్యాలో తోచక చేతిలో సూటుకేస్ చటుక్కున సీటు క్రిందకు

త్రోసి గబగబ కంపార్టుమెంటు నించి దిగి ప్లాట్‌ఫాం మీదనిలబడ్డాడు. అప్పటికి కాస్త ఊపిరి అందినట్టయింది అతనికి.

ఛా....యీవిడగారేమిటి యిలా తటస్థ పడింది?....ఖర్మకాక పోతే ఆవిడ సీటుకి ఎదుటి సీటు కావాలా తనది? సీటు మార్చేసుకుంటే బాగుండును. రైలు కదిలాక కమలకి ఎదుటి సీటులోనే కూర్చోక తప్పలేదు ప్రకాశానికి. కూర్చుంటూ తనకి తాను ధైర్యం చెప్పుకున్నాడు. ఛా.... యీమెకు భయపడడం ఏమిటి తిడుతుందా కొడుతుందా? మొగాడ్నినే నిలా బెదరడం ఏమిటి అనుకుంటూ కమల వంక ధైర్యంగానే చూశాడు కూర్చుంటూ.

ప్రకాశం కమలని చూడగానే కళ్ళెగరేసి గుర్తించానులే అన్నట్లు ఓ నవ్వు విసిరిన కమలని చూసి ఆ ధైర్యానికి విస్తుపోయాడు. ప్రకాశం గుర్తుండక ఏమవుతాడు!? పట్టుమని ఏడాదన్నా కాలేదు చూసి!

కమల ధైర్యం సంగతి తెలియడం యిదేం మొదటి సారికాదు ప్రకాశంకి. ఆ రోజు....ఆరోజు ఆమె ధైర్యం ఎలాంటిదో స్వయంగానే చూశాడు. ఎంత ధైర్యం లేకపోతే.... పెళ్ళి చూపులకొచ్చిన పెళ్ళికొడుకుని, పెళ్ళికూతురు నచ్చింది. కట్న కానుకల సంగతి మాట్లాడుకుందాం అన్న పెద్దలందరూ వుండగా తిరస్కారంగా పెళ్ళికొడుకు వైపుచూసి మీతో ఓ ఐదు నిమిషాలు మాట్లాడాలి అభ్యంతరం లేకపోతే ఆగదిలోకి రండి అంటూ ఆహ్వానిస్తుందా? తెల్లబోయి చూస్తూన్న పెద్దలందరిని నిర్లక్ష్యంగా చూసి పెళ్ళికొడుకుని గదిలోకి తీసి కెళ్ళి మర్యాదగా కూర్చోమని చెప్తూనే నీవు ఎమ్మే చదివావు. నేనూ ఎమ్మేని. నీకంటె దేన్లో తక్కువని నేను నీకు కట్నం యివ్వాలి? బజారొందలు తెచ్చుకుంటున్నావు ఇలా ఆడపిల్ల డబ్బుకి ఆశ పడడానికి నీకేం హక్కుంది అంటూ అడుగుతుందా? చదువు సంస్కారం వుందనుకునే ఓ సంస్కారం యింతేనా అని సవాల్ వేస్తుందా? అమ్మ. నాన్న చెల్లి పెళ్ళి అంటూ సంజాయిషీ ఈయబోయే పెళ్ళికొడుకుని మరింత తిరస్కారంగా చూసి ఆమాట అనడానికి మీలాంటి యువకులు సిగ్గుపడాలి. అమ్మ

కాలం మారింది—అంటూకూడా పురాతన ఆచారాన్ని మరువలేక కట్నాలు ఆశించి అమ్ముడు పోయే చదువుకొన్న తెలివి హీనులు కళ్లు తెరిచిననాడే కాలం పూర్తిగా మారుతుంది! స్త్రీని సమానంగా గుర్తించటం జరుగుతుంది!

నాన్నల వెనక దాక్కొనే మీ పిరికితనం చూసి ఆడపిల్ల మిమ్మల్ని పెళ్ళాడదు అవి కుండ బద్దలు కొట్టినట్లు అంటుందా? నీ లాంటి పెళ్ళికొడుకు లందరూ కట్నం తీసుకోంఅనుకుంటే చెల్లెలి పెళ్ళని కట్నం అనే వంక అందగా వుంటుందా? కోపం తెచ్చుకొని ఆడదానివిగాదూ నీకింత అహంకారం వుంటే నీకీ జన్మకి పెళ్ళి కాదు. మొగాడ్ని నిలబెట్టి యిలా ప్రశ్నించే ఆడదానిని నిన్నెవరు పెళ్ళాడుతారు అన్న పెళ్లికొడుకు కోపానికి బెదరక పోగా.... ఓ వ్యంగ్యపు చిరునవ్వు పారేసి నీలెక్క ఏమిటి అన్నట్టు చూస్తుందా? నీవు కాక పోతే మరోడు ఎవడూ లేకపోతే యిలాగే వుంటాను. కాని కట్నం తీసుకొని అమ్ముడు పోయే నీలాంటి వాడిని చస్తే పెళ్లాడను అంటుందా? పట్టరాని కోపంతో విసవిస వెళ్లి పోయే పెళ్ళికొడుకుని వెనక్కి పిలిచి సరే కట్నం ఇస్తాను. కాని నేను గీచిన గీత దాటకుండా నా కను సన్నలలో మెలుగుతావా మరి నిన్ను నేను కొనుక్కుంటున్నాను గదా అంటుందా? బుసలుకొడ్తూగదిలోంచిబైటకి వెళ్ళపోయే పెళ్ళికొడుకు వెనక నవ్వు తుందా!....యింత ధైర్యమా ఆడపిల్ల కింత తెగువా అని పెళ్ళికొడుకు పళ్ళు పిండుకుటుంటే ధైర్యంగా ధిక్కారంగా హేళనగా చూస్తూ విసవిస లోపలికి వెళ్ళి పోతుందా?

ఏడాది క్రితం జరిగినది గుర్తువచ్చి మళ్ళీ ఓసారి పళ్లుపిండుకున్నాడు ప్రకాశం. మరీసారి కమల వంక చూసేసరికి యీ పారి నవ్వుతూ సూటిగా అతని కళ్ళ లోకి చూస్తోంది కమల.

"మర్చిపోయారా నన్ను....గుర్తుపట్ట లేదా?" కమల అడిగింది. ఆడదాని కింత ధైర్యం ఏమిటబ్బా అనిమరోసారిఆశ్చర్య పోయాడు ప్రకాశం.


"ఆ....ఆ....గుర్తెందుకు లేదు...." అన్నాడు ఆక్వర్డ్‌గా నవ్వుతూ.

"అవునవును ఎలా మర్చిపోతారు లెండి! అంది కవ్విస్తున్నట్టు.

ఇది ఆడపిల్లగాదు బాబూ ఓ రాక్షసి గానే అనిపించింది కాస్త తీక్షణంగానే చూశాడు కమలవంక. నీకోపానికి నేనేం బెదరనులే అన్నట్టు కమల మళ్ళీ నవ్వింది.

"పెళ్ళి చేసుకున్నారా? కట్నం ఎంత పుచ్చుకున్నారు?" చాలా చనువుగా పెద్ద పరిచయస్తురాలుగా అడుగుతున్న కమల చూపులని తప్పించుకుంటూ తల అడ్డంగా ఊపాడు. జవాబు చెప్పకూడదు. చెప్ప నవసరం లేదు. అనుకున్నా ప్రకాశం తనకి తెలియకుండానే తల తిప్పాడు.

"అదేం?..." మహా ఆశ్చర్యకర మైన సంగతి విన్నట్టు ఆశ్చర్యం నటిం చింది కమల. 'అదేం' అంటే ఏం జవాబు చెప్పలేదు ప్రకాశం! మొగాడన్న వాడికి మెడమీద తలకాయ వున్నవాడకి అందులో చదువు, ఉద్యోగ్యం వున్నవాడికీ



పెళ్ళిచేసుకోడానికి చూస్తున్న వాడికి ఓ సంవత్సరం పెళ్ళికాక పోవడమా? సంబంధాల కేం కొదవ కనీసం ఓ అరడజను అమ్మాయిలని చూసి వుంటారు పిల్లనచ్చితే కట్నం నచ్చక కట్నం నచ్చితే పిల్లనచ్చక ఇలా ఒకటినచ్చి మరోటి నచ్చక ప్రకాశానికిఇంకా వివాహం కాలేదు. చూసిన అరడజను అమ్మాయిలలో ముగ్గురు పిల్లలు నచ్చిన కట్నం యీయలేక వెనక్కి తగ్గిన వారే అంచేత అదేం అన్న ప్రశ్నకి జవాబు యీయలేక ప్రకాశం తల తిప్పుకుని వూరుకున్నాడు.

కమల కాసేపు వూరుకుంది. ప్రక్కన ఇద్దరు ముగ్గురు వీళ్ళద్దరి సంభాషణని ఇంటరెస్టింగ్‌గా వినసాగారు. ప్రకాశం అది గమనించి ఆడపిల్ల తనని పట్టుకొని అలా ఏలేసినట్టు ప్రశ్నిస్తుంటే తను చవట దద్దమ్మలా వూరుకోడం ఏమిటి అనిపించింది.

పౌరుషంగా తలెత్తాడు ప్రకాశం. కమల వంక సూటిగా చూశాడు.

"మరి మీరు? ... కట్నం కోకుండా వచ్చి ఎవరన్నా పెళ్ళాడారా మిమ్మల్ని? చాలా వ్యగ్యంగా ఘాటుగా అడిగానను కొని సంతోషిస్తూ జవాబు చెప్తమన్నట్లు చూశాడు ప్రకాశం. పెళ్లయిన గుర్తులు అంటే నల్ల పూసలు, మట్టెలు, మంగళ సూత్రం వగైరాలు ఏవీ కనబడలేదు ప్రకాశానికి. మెళ్లోఏదో బంగారు గొలుసు వుంది. కాని కట్టుకున్న చీర దళసరది అవడంవల్ల మంగళసూత్రం వుందో లేదో కనబడలేదు

ప్రకాశానికి. అంచేత పెళ్లి అయివుండదని తీర్మానం చేసుకొని, ఆ... ఎవడు యీ విడ గారి ఆశయాలన్ని ఆమోదించి పెళ్లాడుతాడు అని నిబ్బరంగా అనుకొని, ఈవిడిగారి గర్వం అణిచే ప్రశ్న వేశానని సంతోషిస్తూ జవాబు చెప్పమన్నట్టు చూశాడు ప్రకాశం.

కమల ఒక్క క్షణంలో సగం సేపు మాత్రం కలవరపడి వెంటనే తడబాటు అణచుకుంటూ, మెరుస్తున్న కళ్ళతో నవ్వుతూ ఏదో పరధ్యానంగా వున్నట్టు 'ఆఁ... ఏమిటండిగారు' అంది. ''అదే మీకు పెళ్ళయిందా? అయితే, మీ షరతులన్నీ అమలులో పెట్టే పెళ్ళాడారా అని అడుగుతున్నా ను:''

''ప్చ్....లేదండీ! పెళ్ళెలా అవుతుంది చెప్పండి?'' విచారం నటిస్తూ అంది కమల.

''ఏం?....'' అన్నాడు అర్థం కాక ప్రకాశం.

''ఏం, ఏమిటి అని నన్నడగడం ఏమిటి? మీ మగాళ్ళ గురించి నా కంటే మీకే బాగా తెలియాలి గదా!'' అంది

ప్రకాశం మొఖం వికసించింది.... విజయగర్వం తళుక్కున అతని మొహం మీద మెరిసింది. ''చూశారా? యిప్పుడైనా వప్పుకొంటారా? నేను ఒక్కడినే లోక విరుదమైన కోరిక కోరలేదని యిప్పటికయినా గ్రహించారా? అందరూ కోరే కోరికలని మీరేదో పెద్ద ఆశయం అంటూ తిరస్కరిస్తే నష్టం ఎవరికో గ్రహించారా?'' అన్నాడు.

కమల అదోలా నవ్వింది. ''ఆ నష్టం ఏదో భరించగలను లెండ నేను....ఇంతకీ నేను నష్టపోయానని అనుకోవడం లేదు లెండి'' అంది.

ప్రకాశానికి ఏం జవాబీయాలో తెలియక వూరుకున్నాడు.

''అదిసరే గానీ ఎక్కడికి బయలు దేరారు? ఎక్కడిదాకా ప్రయాణం? కమలే మళ్ళీ సంభాషణ ఆరంభించింది.

''విజయవాడ దాకా....''అన్నాడు ప్రకాశం''ఆహా అలాగా నేనూ విజయవాడ సుమండీ. పనిమీద బయలుదేరారా?''అంది ''చచ్చాం చివరివరకు యీవిడి గారితో ప్రయాణము తప్పదు. ఎదురుగా కూర్చోడం అది తప్పదన్నమాట అని కాస్త బెంగపడ్డాడు ప్రకాశం. పెళ్ళి చూపులకి వెడుతున్నాను,'' అని చెప్పదలచ లేదు. ప్రకాశం అంచేత ...'' ఆ....పనేలెండి అన్నాడు ముభావంగా.

తరువాత పంభాషణ సాగలేదు. కమల మళ్ళీ పుస్తకం తెరిచింది. పేజీ పేపరు తెరిచి మొహానికి అడ్డం పెట్టుకొని మధ్య మధ్య కమలని దొంగతనంగా చూస్తూ ఆలోచిస్తున్నాడు, ప్రకాశం కమలని చూస్తూంటే....యీ అమ్మాయిని కట్నం



కోసం తను వదులుకొని పొరపాటు చేయలేదుగదా అన్న వూహ ప్రవేశించింది. అతనికి అతను చూసిన అరడజను అమ్మాయిలలో కమల్లాగా అన్నీ కుదిరి బాగున్న అమ్మాయే కనపడ లేదు అతనికి. ఒక అమ్మాయి పొట్టి మరో అమ్మాయి పీలగ వూపిరిలేనట్టు మరో అమ్మాయికి అడ రూపమేలేదు! మరో అమ్మాయికి మీసాలు మరో అమ్మాయి నల్లగావున్న మొహం విండాగంట్లు ఇలా తనుచూసిన అమ్మాయి లందరూ కళ్ళముందు నిలిచి వాళ్ళ మధ్య కమలని ఊహిస్తే రంభలాగే కన్పించ సాగింది. కుటుంబం మంచి పెడాహోదా అమ్మాయి అందం చదువు చందం అన్నీ నచ్చి కేవలం కట్నం కోసం వెనక్కి తిరిగి పోవడం తను తప్పు చేయలేదు గదా? అన్పించ సాగింది. ఏడాది నుంచి చూస్తూన్నా కమల మాదిరి సంబంధం ఏది కనపడ లేదు. ఒకరిద్దరు ఓమాది రిగా నచ్చినా వాళ్లు తమ కట్నం అంతె చూసి వెనక్కితగ్గారు! ఈ వరస చూస్తుంటే సంబంధాలు వెతుకుతూ చూస్తూండటం వగైరా ఇంక కాస్త చిరాకు గానే వుంది ప్రకాశానికి! ఆ చిరాకు యిప్పుడు కమలని చూసిన మరి కాస్త ఎక్కువయింది. కమల ధైర్యం కమల చలాకీ తనం ముందు వాళ్లు మండించినా యిప్పుడెందుకో ఆ ధైర్యం మెచ్చతగింది గానే కన్పించసాగింది కమలని చూస్తున్న కొద్ది! ఛా.... చెల్లెళ్ళ పెళ్ళి బాధ లేకపోతే యీ కట్నం గొడవ లేకపోతే హాయిగా యీ అమ్మాయిని పెళ్లాడేసే వాడిని కదా అనుకున్నాడు! అసలు కమల అన్నట్టు తనెందుకు పుచ్చుకోడం. చెల్లెళ్ళకెందుకు యీయడం.... ఏమిటో యీవలయం.... ఛా.... అమ్మా నాన్న.... చెప్పినా వినరు. అర్థం చేసుకోరు.... ఎలా యీ గొడవల్లో వేగడం! యీ సమస్యకి పరిష్కారం ఏమిటీ....

ఆలోచించి ఆలోచించి ప్రకాశానికి చిరాకనిపించింది. ఈ కమల యీ కమలని గురించి తనిలా ఆలోచించడం ఏమిటి? యీ అమ్మాయి తప్ప తనకింకెవరూ పెళ్ళాడడానికి దొరకరన్నట్టుబెంగపడడం ఏమిటీ? ప్రకాశంలోని పురుషాహంకారం మళ్ళీ తలెత్తి అతన్ని మందలించింది. ప్రకాశం ఆలోచనల్లో వైజాగ్ స్టేషను రావడమె గుర్తించలేదు. కంపార్టు మెంటు లోకి నలుగురమ్మాయిలు బిలబిలలాడుతూ కిలకిల నవ్వుతూ సీటు దగ్గరకే వచ్చి పెట్టెలు బెడ్డింగులు క్రిందకు తోసే హడ విడిలో ప్రకాశం మెలుకువ తెచ్చుకుని చూశాడు. వచ్చిన నలుగురమ్మాయిలు కమల సీటు మీద ఇద్దరు కూర్చుని గల గల మాట్లాడేస్తున్నారు. చచ్చాం యీ ఆడ మళయాళం మధ్య పడ్డాను ఏమిటా అను కున్నాడు ప్రకాశం. ఫరవాలేదు. అమ్మాయిల కంపెనీ యింటరెస్టుగానే వుండచ్చు అని మళ్ళీ తృప్తిపడ్డాడు.

తరువాత ఓ పావుగంట వరకు

అమ్మాయిలందరూ కమల కలిసి ఎక్కడెక్కడికి వెళ్తున్నదీ. ఏం చేస్తున్నదీ వగైరా కుశల ప్రశ్నలు అడుక్కుంటూంటే ఆ కబుర్ల మీద ఇంటరెస్ట్ లేక పేపరు తెరిచి చదవడంలో మునిగాడు ప్రకాశం.

వాళ్లు గలగల మాట్లాడు కుంటున్న కొంతసేపటికి పెళ్ళిళ్లు. కట్నాలు వగైరా ముక్కలు చెవిలోపడి పేపరడ్డం పెట్టుకునే ఓ చెవి అటువుంచాడు ప్రకాశం.

''మొన్న ఓ మంచి తమాషా జరిగింది లెండి. మా శశిని చూడ్డానికి ఓ పెళ్ళికొడుకు వచ్చాడు ఇంజనీరు. ఆరొందలు జీతం. అమ్మాయి అబ్బాయికి నచ్చింది. కట్నం పదివేలు లాంఛనాలు రెండు వేలు కావాలి పెళ్ళిబాగా చెయ్యాలి వగైరా కోరికలు బయటపెడుతుంటే శశి ఏం చేసిందో తెల్సా గబుక్కున లేచి ''నీకు నేను నచ్చానే మోగానీ. నీవునాకు నచ్చలేదు. యింక మాట్లాడకుండా వెళ్ళండి'' అందిట. తల్లితండ్రులుభయంతో వారిస్తూ ఏదో అంటూంటే మీరూరుకోండి నాన్నగారూ. వాళ్ళకిచ్చే పన్నెండు వేలు పెళ్ళిఖర్చు మరో పదివేలు యీ డబ్బంతా బ్యాంకిలో వేసుకుంటే వడ్డీతోనే నా బ్రతుకు గడవచ్చు. నన్ను పోషించేందుకుగా ఆ డబ్బు వాళ్ళకిచ్చుకోడం అంత పెళ్ళాన్ని పోషించలేని మగాడ్ని నేనుడబ్బిచ్చుకుని పెళ్ళాడక్కర లేదు మరింక వెళ్ళమనండి అంది వాళ్ళ మొఖాలలో నెత్తురుచుక్క లేదుట....'' ఓ అమ్మాయి గట్టిగా నవ్వుతూ అంది.

''మరే. యీ మధ్య యిలాంటి సంబంధం నాకూ వచ్చింది. నేను నా చదువు అందం చందం నచ్చాయిట. మా నాన్న ఇచ్చేకట్నమే నచ్చలేదట. కనీసం పదివేలయినా యీయక పోతే చేసుకునేది లేదు. అనిరాశారు. ఎలాగో మా నాన్న అంత యీయలేడు. ఎలాగో యీ పెళ్ళి కాదు. అంచేత ఓ ఇరవై పేజీల వుత్తరం పెళ్ళికొడుకుని దులిపేస్తూ ఘాటుగా

డైజెస్టివ్ సిస్టమ్

● ''డిటెక్టివ్ నవలా పఠనంలో నేను ఎక్కువ సారాన్ని అందుకుంటాను-'' అన్నా డొకడు.

''ఎట్లా?''

''నేను పుస్తకం మధ్యనుంచీ చదవటం మొదలుపెడతాను. అందువల్ల పుస్తకం ఎలా పూర్తయిందా అనే ఆరాటంతోపాటు. ఎలా మొదలైందో నన్న ఆరాటంకూడా ఉంటుంది!''

రాసి పడేశాను. నీలాంటి వెధవని పెళ్ళాడడం కంటె నేనిలా వుండడమే ఆనందం అంటూ రాశాను. పెళ్ళికొడుకు గారు మొహం మాడ్చుకుని నాన్నకి చూపించుకున్నాడట ఆ ఉత్తరం. ఆ నాన్నేమో మా నాన్నకి ఆడపిల్ల యింత బరి తెగిస్తుందా మీ పిల్లకి మరి యీ జన్మలో పెళ్ళికాదు అంటూ రాశాడు. మా నాన్న నన్ను తిట్టారనుకో అయినా వాళ్లకి శాస్తి చేశానని సంతోషించాను...." మరో అమ్మాయి గర్వంగా అంది.

వాళ్ల మాటలు వింటూంటే ప్రకాశం శరీరం కుచించుకు పోసాగింది. కమల మొహం ఎక్కడ చూడాల్సి వస్తుందో నని పేపరు దించలేదు. కొంపదీసి యీ కమల కూడా తన అనుభవం చెప్పేసి. యీ ప్రబుద్ధుడే అని అందరికి చూపించదు గదా అని భయపడ్డాడు. అను కున్నంతా అయింది. కమల చెప్పడం ఆరంభించింది. ప్రకాశంకి చెమటలు పట్టసాగాయి. గాభరాగా పేపరు తీసి కమల వంక చూశాడు. కమల కొంటెగా ప్రకాశం వంక చూసి నవ్వింది. కాసేపు ప్రకాశం అవస్థ చూస్తూ వినోదిస్తూ కథ పూర్తి చేసింది. తనని వేలెత్తి చూపనందుకు ప్రకాశం రిలీఫ్‌గా నిట్టూర్చి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు ప్రకాశం.

"యిలాగే చెయ్యాలండీ, మనలాంటి అమ్మాయిలం అందరం కలసి ఈ విధంగా బుద్ధి చెబితేకాని యీ మగాళ్ళు మారరు. యీ కట్నాలబెడద పోదు. మనం యిస్తున్నన్ని రోజులు చక్కగా పుచ్చుకుంటారు. లాభంలేదు. యీ నాటి ఆడపిల్లలు కట్నాలిచ్చి పెళ్లిళ్ళు చేసుకోరు. అవి వాళ్ళకి అర్థం కావాలి. అప్పటికిగాని దారికిరారు. లేకపోతే యింతింత చదువుకుంటున్నాం. ఉద్యోగాలుచేస్తున్నా. అన్నింట్లో వాళ్ళతో సరిసమానంగా వున్నా యిలా కట్నాలేమిటి? యిన్నేసివేలు పుచ్చుకుని ఆడపిల్లల తలిదండ్రులని పీడించడం ఏమిటి దీనిఅంతు ఏదో మనలాంటి వాళ్ళమే చూడాలి....ఓ అమ్మాయి చాలా ఆవేశంగా అంది.

"అందరం కూడబలుక్కున్నట్టు ఈ యడం మానేస్తే, యీ మగాళ్ళు ఎన్నాళ్ళు పెళ్ళిళ్ళు మానేస్తారో చూద్దాం" మరోఅమ్మాయి అంతకంటే ఆవేశంగా అంది.

"చదువుకుంటున్నాం. ఏదో ఉద్యోగం చేసుకొని బ్రతకలేకపోం. యీ కట్నాల బాధతగ్గేవరకు మనలా అమ్మాయిలందరం కట్నమిచ్చి చస్తే పెళ్ళాడం అన్న శపథం చేసుకుంటే యిప్పుడు కాకపోయినా మరో ఐదారేళ్ళకేనా యీ గొడవ తగ్గుతుంది."

"అసలు మన అమ్మలు, నాన్నలని అనాలి. ఆడపిల్ల యింట్లోవుంటే, వూరికే బాధ పడిపోయి, భయపడిపోయి ఎలాగో వదుల్చుకోవాలన్న ఆత్రంతో ఎంతడిగితే

అంతఅప్పోసప్పో చేసి కట్నాలీయడం అలవాటు చేశారు. మరి పుచ్చుకునేవారు వాళ్ళెందుకు పుచ్చుకోరు? ప్రతీయింట్లో ఆడపిల్లలు యీ కట్నాల దురాచారాన్ని నిర్మూలించాలి. అవసరమైతే తల్లిదండ్రులకి నచ్చచెప్పాలి. లేకపోతే తిరగబడాలి. అందరూ కలసి ఓ త్రాటిమీద నడిస్తే ఈ సమస్యకి అసలు తావేవుండదు.

"అవును. అమ్మాయికిస్తున్నాం. మరి అబ్బాయికి పుచ్చుకోకపోతే ఎలా అందం ప్రతీయింట్లోనూ వింటున్నాం. అబ్బాయికి పుచ్చుకోం. అమ్మాయికీయం. ఇద్దరికీ చదువులు చెప్పిస్తాం. కట్నాలీయం. తీసుకోం. పెళ్ళికాకపోయినా వాళ్ల బ్రతుకులు బ్రతికే చదువు చెప్పించాం. మన బాధ్యత తీరిపోయింది అని ప్రతి తల్లీ తండ్రీ అనుకుంటే అసలు యీ గొడవే వుండదుగా... "

"అలా అనుకోకపోబట్టే గొడవ. మన మనుష్యులకి ఎప్పటికి పరివర్తన వస్తుందో గదా. అమ్మాయికి యీయడం, అబ్బాయికి పుచ్చుకోడం అన్నీ నిషవలయంలో పెట్టుకుంటూనే తిరుగుతున్నారు కాని, ఆ వలయాన్ని ఛేదించుకు రావాలని ఎవరూ అనుకోకపోవడం ఆశ్చర్యం...."

"ఆ వలయాన్ని ఛేదించే శక్తి సామ

ర్థాలు. ధైర్య సాహసాలు మన పెద్ద వాళ్ళకి లేకపోయినందుకు మన యువ తరమే దీనికి పూనుకోవాలి.

"హియర్. హియర్...." చప్పట్లు కొట్టారు అమ్మాయిలు.

కంపార్టుమెంటంతా ఆ నలుగురు అమ్మాయిలు కమల మాటలతో చైతన్యం పుంజుకున్నట్టు అయింది. వాళ్ళ మాటలని వింటూ వాళ్ళకి సపోర్టుచేస్తూ అందరూ ఒకేమాట అంటున్నది. ఆ మాటలతో వాదనలతో అంతా గోలగా తయారైంది.


ఆ మాటలతో, గోలమధ్య ప్రకాశంకి చెమటలు పట్టి, ఊపిరి ఆడనట్టు అనిపించింది. అందరూ వేలెత్తి తననే చూపుతూ అంటున్నట్టు కలవరపడ్తూ సిగ్గుపడిపోతూ కమల మొహంకేసి చూడలేకపోయాడు. అందుకే కమల ఒక్కొక్క వ్యాఖ్యానం మధ్య-మధ్య విసురుతూ.. కొంటెగా. హేళనగా ప్రకాశం వైపు చూసి నవ్వుతూంది. అదంతా భరించలేక ప్రకాశం చటుక్కున సీటులోంచి లేచి తలుపు దగ్గరకి వెళ్ళి నిలబడ్డాడు. ఆ తరువాత మరికాసేపు ఇంకెవరి బెర్తుమీదో వెళ్ళి కూర్చున్నాడు. అక్కడికి కూడా అమ్మాయిల వాగ్ధోరణి, వాళ్ళ ఆవేశం, వాళ్ళ మాటలు, వాళ్ళ నిర్ణయాలు అన్నీ వినిపిస్తూనే వున్నా ఎదురుగా ముఖాముఖి తటస్థ పడకుండా తప్పించుకుని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు ప్రకాశం. ఆ మాటలన్నీ వింటున్న ప్రకాశం 'బాబోయ్ యీ ఆడపిల్లలు.... ఈనాటి ఆడపిల్లలు తెలివి మీరుతున్నారు. వీళ్ళతో నెగ్గలేం బాబూ!' అనుకున్నాడు. వీళ్ళు అన్న మాటలన్నీ ఆచరణలో పెట్టేస్తారా ఏమిటి చెప్మా? అన్పించింది వాళ్ళ ఆవేశం చూస్తే! వాళ్ళు చెప్పుకున్న నాలుగయిదు సంఘటనలు విన్నాక. కమల మొదలయిన అమ్మాయిలు పెళ్ళికొడుకులకి కట్నం యీయం అని ధిక్కరించటం విన్నాక ప్రకాశంలో ఏదో కలవరం బయలుదేరింది. ఆ తర్వాత చాలా సేపు అలా ఆలోచిస్తూ కూర్చున్నాడు

ఏలూరులో ఆ నలుగురు అమ్మాయిలు దిగి వెళ్ళాక తుఫాను వెలిసినట్టు అన్పించింది ప్రకాశానికి. మళ్ళీ వెళ్ళి తన బెర్తు మీద కూర్చున్నాడు. "ఎక్కడికి వెళ్ళిపోయారు ఇందాకటినించి?" నవ్వుతూ అడిగింది' కమల.

"అలా ...అక్కడ కూర్చున్నాను."

"ఏం, అంత బోర్ కొట్టిందా మా సంభాషణ మీకు. నాకు మాత్రం భలే కాలక్షేపం అయింది లెండి. ఆ నలుగురమ్మాయిలు మంచి కంపెనీ యిచ్చారు."

"ఏం కంపెనీలో గానీ నాకు మాత్రం పరమ బోరు కొట్టింది. పెద్ద ఏదో ఊడబొడిచేవారిలా ఎంత పెద్ద కబుర్లు చెప్పారు ఆచరణలో పెట్టినా. మానినా నిర్ణయాలు మాత్రందాలాఆవేశంగాచేసేసుకున్నారు." హేళనగా నవ్వాడు.



"ఏం, ఆచరణలో పెట్టలేమన్న అనుమానం మీకెందుకు వచ్చిందీ?" నుదురు చిట్లించింది కమల.

"ఎందుకొచ్చిన కబుర్లండీ! కట్నాలు, ఈ ఆచారాలు, అలవాట్లు ఒక రోజులో పొమ్మంటే పోతాయా? ఎవరో నలుగురు మీలాంటి వాళ్ళు ఆవేశంగా అరిచినంత మాత్రాన...." వ్యంగ్యంగా అన్నాడు. "కట్నాలు యీయక తప్పదు, పెళ్ళాడకా తప్పదు ఎలానో... ఎన్నాళ్ళు పెళ్ళిళ్ళు-పెటాకులు లేకుండా వుండగలరు యీ ఆడవాళ్ళు...."

"ఆఁ-ఆఁ....అదే మేమూ అంటున్నాము. కట్నాలీయకపోతే ఎన్నాళ్ళు మీ మగాళ్ళు మాత్రం పెళ్ళిళ్ళు మానేసి కూర్చుంటారో చూద్దామనే మేమూ అనుకుంటున్నాం...." దృఢంగా అంది కమల తిరస్కారంగా చూస్తూ. "అయినా మీ లాంటి చదువు-సంస్కారం వున్న యువకులు యిలా కట్నాలని సపోర్టు చేస్తూ మాట్లాడడం చాలా ఆశ్చర్యంగా వుంది. పెద్దలంటే, కాదని ధిక్కరించాల్సిన మీరే యిలా మాట్లాడుతూంటే- మరింక యీ దేశం బాగు పడేది, యీ మనుష్యులు మారేది అబద్ధమే లెండి" కఠినగా అంది కమల.

ప్రకాశరావు కాస్త తిరబడి సర్దుకున్నాడు. బలవంతంగా నవ్వాడు. "నేను జనరల్‌గా చెప్పమన్నాను గాని, ఇవన్నీ నా అభిప్రాయాలే అని గాదు .. మీరూ

నేనూ ఏదో అనుకున్నంత మాత్రాన ఒక్క రోజులో యిలాంటి ఆచారాలు, అలవాట్లు పోవు అంటున్నాను అంతే!" సంజాయిషీ యిస్తూ సమర్థించుకున్నాడు.

"ఎవరి సంగతో మీకెందుకు? మీరు మీ సంగతి ఆలోచించుకోండి. అందరూ అలా ఎవరి సంగతి వారు చూసుకుంటే, కొన్నాళ్ళకీ సమస్య దానంతట అదే పరిష్కారం అవుతుంది గదా?"

'ఏమిటో లెండి. మీ రన్నంత సుళువుగా యీ విషయం తేలిపోతుందనుకో లేకపోతున్నాను....'

కమల తరువాత ప్రకాశరావుతో వాదన పెంచకుండా ముభావంగా ఏదో పుస్తకం చదువుకుంటూ కూర్చుంది. విజయవాడ స్టేషను దగ్గరపడుతున్నకొద్దీ ప్రకాశంకి ఏదో గాభరా ఎక్కువయింది. అతని మనసు ఆ కాసేపటిలోనే ఏవేవో నిర్ణయాలు చేసుకుని కమలతో ఏదోచెప్పాలన్న ఆరాటం మొదలైంది అతనిలో! కాని అతను తన మగఅహాంవిడిచి, అంత తేలికగా చెప్పలేక తటపటాయిస్తూ, ఓ ప్రక్క రైలు గడిచిపోతుందని గాభరా పడిపోతూ ఎటూ తేల్చుకోలేక అవస్థ పడడం ఆరంభించాడు. విజయవాడస్టేషన్ సమీపిస్తుంటే ఆగలేకపోయాడు ప్రకాశం. గొంతు సవరించుకున్నాడు. కమలవైపు చూశాడు. కమల అదేం పట్టనట్టు స్టేషన్ సమీపిస్తుందని సామాను సర్దుకోవడం ఆరంభించింది.

"చూడండీ!" అన్నాడు ఆఖరికి ప్రకాశం ధైర్యంచేసి. కమల తలఎత్తి అతనివంక ఆశ్చర్యంగా, ప్రశ్నార్థకంగా చూసింది.

"మీరు... మీరు .... మీ రెక్కడుంటున్నారు ప్రస్తుతం?" ఒకటి చెప్పబోయి మరోటి అడిగాడు గాభరాగా.

"ఎందుకో?"

"అబ్బే....ఏం లేదు లెండి .... మీ ఎడ్రసు ఓసారి యిస్తారా?"

"నా ఎడ్రసా? ఎందుకు? ఎందుకో జవాబు చెప్పలేక పోయాడు ప్రకాశం. నోటితో ఎదురుగా చెప్పలేని విషయం ఉత్తరంద్వారా అయితే సుళువుగా రాయవచ్చని అతను అనుకున్నాడు. ఆవిషయం కమలకి ఏంచెప్పాలో అర్థంకాలేదు.

"అబ్బే....ఏం లేదులెండి మీ కో విషయం రాయా లనుకుంటున్నాను...." అని అనడానికి చాలాసేపే పట్టింది ప్రకాశంకి. కమల చిత్రంగా చూసింది.

"నా కో విషయం రాస్తారా? మనిషిని ఎదురుగా ఉండగా చెప్పకుండా, తరువాత ఉత్తరం ఎందుకు' ఆ చెప్పేదేదో యిప్పుడే చెప్పచ్చుగా!"

"ఆ .... ఆ....ఏం లేదు లెండి .." అన్నాడు ప్రకాశం తడబడుతూ.

"ఫరవాలేదు చెప్పండి" కమల అతన్ని అతనిగాభరాని కుతూహలంగా గమనిస్తూ.

అంది. ప్రకాశం మాట్లాడలేదు. ఒక్క నిమిషం. రైలు స్లో అవుతున్నకొద్దీ ప్రకాశం ఆత్రుత వేగంఅవసాగింది ఈ ఒక్కక్షణం జారిపోతే మళ్ళీ ఛాన్సు దొరకదు. ఈ అవకాశాన్ని వృధా పుచ్చితే చాలా నష్టపోవలసి వుంటుందని అతని మనసు హెచ్చరించసాగింది.

ఒక్కొక్క ప్లాట్‌ఫారం వెనక్కివెడుతూంటే....ఆఖరికి కమలవైపు చూడకుండానే ప్రకాశం...."మీకు నా అభిప్రాయం మార్చుకున్నానన్న సంగతి ఉత్తరం రాద్దామనుకున్నాను. అంతకంటె ఏం లేదులెండి...."

కమల విచిత్రంగా చూసింది. "ఏం అభిప్రాయం?"

"అదే .... అదే .... ఏడాదిక్రితం మిమ్మల్నిచూశాక....మీ అభిప్రాయం.... అదిప్పుడు మార్చుకున్నాను...."

కమలకి నిజంగానే అర్థం కాలేదు, అతను చెప్పదలచింది ఏమిటో! "నా కర్థం కాలేదు. మీరనేదేమిటి....?"

"కమలగారూ! అప్పటి నా మాట వెనక్కి తీసుకున్నాను. మీ కభ్యంతరం లేకపోతే యిప్పుడు నా కేం అభ్యంతరం లేదు...."

కమలకి కాస్త అర్థమయింది విషయం. ఆమెమొహం ఎర్రబరుచుకుని అభ్యంతరం లేకపోతే....దేనికి? ప్రశ్నార్థకంగా చూస్తూ ఆగిపోయింది.

"మీకు అభ్యంతరం లేకపోతే....ఇది వరకటి కట్నం అభ్యంతరం లేకుండా మిమ్మల్ని వివాహం చేసుకుంటాను....

రైలు స్లో అయి ఆగింది. రైలులో గోల. ప్లాట్‌ఫారంమీద సందడి. తొక్కిడి మధ్య ఆత్రుతగా ప్రకాశం కమల మొహంలో భావాలు వెదుకుతూ జవాబు కోసం ఆరాటంగా ఎదురుచూశాడు. కమల మొహం ఒక్కక్షణం సిగ్గుతో ఎర్రబడింది. ఆ వెంటనే ఆమెకళ్ళలో కొంటెతనం మిలమిల లాడింది. మరోక్షణం కనుబొమ్మలు ముడిచి ఆలోచించింది, ఆ తర్వాత ప్రకాశంవంక తిరిగి నవ్వుతూ ...."సారీ....ప్రకాశంగారూ....మీ కంత శ్రమ, మీ కంత కష్టం అవసరం లేదులెండి. నాకు పెళ్ళయింది. ఎలాగా మీతో

ఏజ్ లిమిట్?

- "నా వయస్సు యాభై; రా పిల్లవయసు పద్దెనిమిది. ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. నావయస్సు తగ్గించిచెప్తే బాగుంటుందంటావా?" అని అడిగాడొక మహాధనికుడు తన స్నేహితుణ్ని.

"అవసరం లేదు....బాగా పెంచి ఏ డెబ్బైఏళ్లు చెపితే ఆమె మరింత సుముఖత చూపితీరుతుంది" అన్నాడా స్నేహితుడు.

పెళ్ళవలేదని అన్నాను పూరికే.... క్షమిం చండి....'' అంటూ కూలీని కేక వేస్తూ కంపార్టుమెంటునుంచి దిగిపోయింది.


ప్రకాశం ఎలా పెట్టెపట్టుకుని ఎలా దిగి ప్లాట్‌ఫారం మీద విలబడ్డాడో అత నికే తెలియదు! అతని మనసు శరీరం అవమానంతో కోపంతో కుతకుత లాడ సాగింది. ఎంత ఫూల్ అయ్యాడు! ఎంత దవటదద్దమ్మ అయ్యాడు. ఓ ఆడదాని ముందు! ఎందుకింత తొందరపడి లోకువ అయిపోయాడు! తనకి పెళ్లవడానికి ఆడదే దొరకనట్లు కమల ముందు వెధ వలా దొరికి పోయాడు. అతని మగ అహం అవమానంతో మండిపడుతూంది. కమల అదేం పట్టనట్టు సామాను దింపించు కుంటూంది.

''హల్లో, కమలగారూ! మీరు ట్రైనులో వచ్చారా? ''అంటూ ఎవరో అతను కమలని పలకరిస్తే అటు చూశాడు ప్రకాశం కమల నవ్వుతూ జవాబిస్తూంది ''ఆ ...మీ రెందుకు స్టేష నికి వచ్చారు? ఎవరన్నా వస్తున్నారా ఏమిటి?'' కమల అడిగింది రామారావుని.

''అవునండీ. మా చెల్లెల్ని చూడడానికి పెళ్ళికొడుకు యీ ట్రైనులో వస్తున్నాని రాశాడు. అతన్ని వెతుకుతున్నాను. ఫోటో చూశాను మనిషిని .. వెతకాలి అదిగో అక్కడున్నతనే అనుకుంటాను వస్తా .. తర్వాత కలుసుకుందాం ..'' అని అతను ప్రకాశం వైపు నడిచాడు. కమల ఆశ్చర్యంగా చూసింది. వాళ్ళిద్దరూ మాట్లాడుకుని మళ్ళీ ఇటువస్తూ రామా రావు కమల దగ్గర ఓ నిమిషం ఆగాడు. ''ఈయనే నే వెతుకుతున్నది'' అన్నాడు ''ఈయనా మీ పెళ్ళికొడుకు?'' అంది కమల ఇంతసేపూ ఇద్దరం ఒకే కంపార్టు మెంటులోనే ప్రయాణం చేశాం అంది కమల అదోలా నవ్వి. ప్రకాశం సిగ్గుగ యిబ్బందిగా కదిలాడు.

అయితే మీకు పరిచయం అయ్యా రన్నమాట యీయన....'' ఆ....ఆ.... అంతకు ముందే పరిచయం వుందిలెండి. అయితే రామారావు గారూ మీ చెల్లెలికి ఏ మాత్రం కట్నం యిస్తారేమిటి?'' ఉడికిస్తున్నట్టు నవ్వుతూ అడిగి ప్రకాశం వైపు చూసింది. ''ఇంకా కట్నాల దాక ఎక్కడొచ్చాం. ముందు చూపులవాలి నచ్చకం అవాలిగా....'' ''ఆ....నచ్చక ఏం చేస్తుంది లెండి మీ చెల్లెలు ...పది వేలు మూటకట్టి వుంచితే రెడీగా! అంది భావగర్భితంగా నవ్వి. రామారావు ప్రకా శం ఏం అనుకుంటాడోనని ఇబ్బందిగా కదిలితే ప్రకాశం రామారావు ఇదంతా విని ఏమనుకుంటాడోనని మరింత ఇబ్బంది పడ్డాడు

''ఆ వస్తామండి. తర్వాత మాట్లాడు కుందాం ... అంటూ రామారావు ప్రకా శంతో ముందుకు కదిలాడు. కమల



నవ్వుతూ ప్రకాశం వంక తిరిగి ''విష్ యూ ఆల్ ది బెస్ట్'' అంది.

''ఆవిడని .... ఆమెని మీకు ఎలా తెలుసు? ప్రకాశం రామారావుని అడిగాడు త్రోవలో.

''ఆవిడ మాకాలేజిలోనే లెక్చరరుగా పనిచేస్తున్నారు?''

''లెక్చరరా....ఆమె పనిచేస్తుంటా ఆ విడ భర్త ఏం చేస్తారు?''

''భర్త ఏమిటి, ఆ విడ కింకా పెళ్ళి కాందే?'' రామారావు కాస్త ఆశ్చర్యంగా అన్నాడు.

తెల్లపోయాడు ప్రకాశం.... ''నిజం? నిజంగా పెళ్ళికాలేదా?....'' అత్యాశ్చర్యంగా అడిగాడు.

''అబ్బే లేదండీ, పెళ్ళి అయితే తెలియదా? ఈ మధ్యనే ఆరేడు నెలలే అయింది ఉద్యోగంలో చేరి మా చెల్లెలికి లెక్చరరు కూడా నాకూ బాగా పరిచయం వుంది ఆవిడతో. ఆవిడకి పెళ్లికాలేదింకా ఏం అలా అడుగు తున్నారు?''

''అబ్బే ...అబ్బే ... ఏం లేదులెండి వూరికే అడిగాను....''అన్నాడు తడబడ్తూ.

ప్రకాశం అంతా ఆశ్చర్య గా అర్థం కానట్టు అనిపించింది' కమల తనకు పెళ్లి కాలేదని నిజం చెప్పి తరువాత పెళ్లి అయిందని ఎందుకబద్ధం ఆడిందో ఎంత ఆలోచించినా అర్థం కాలేదు ప్రకాశానికి.

కానీ ప్రకాశం రామారావు చెల్లెల్ని కట్నం అక్కరలేదని పెళ్ళిచేసుకొనే యిష్టం ద్వారా రామారావు చెప్పినప్పుడు కమల ఏం ఆశ్చర్యపోలేదు. అలా ప్రకాశం ఎందుకు ప్రవర్తించాడో కమలకి బాగానే అర్థం అయింది. 'పాపం ప్రకాశం' అనుకుంటూ నవ్వుకుంది.

మాదిరెడ్డి సులోచన



(గత సంచిక తరువాయి)

అందరూ ఆనందంతో ఎదురుచూచిన రోజు రానేవచ్చింది. సంపత్ కుమార్- ఇరువురు పుత్రికలతో. భార్యతో యిల్లు చేరాడు. వారూహించినట్లు అతని భార్య పంజాబి దుస్తులు వేసుకోలేదు. మామూలుగా చీరకట్టి, జడవేసుకొంది. పిల్లలకు మాత్రం లిప్‌స్టిక్ వేసింది. అందరితో హిందీలో కలుపుగోలుతనంగా మాట్లాడింది. సంపత్ తండ్రి పంజాబీకి. ఇష్ట గారి ప్రవర్తనకు విచారించాడు. రెండు మూడురోజులు ఒకరి గొడవలు ఒకరు చెప్పుకుంటూ గడిపారు. నాలుగోరోజు తను వచ్చిన విషయము చల్లగా బయట పెట్టాడు సంపత్.

"అమ్మా ఏం ఉద్యోగం, యెన్ని రూపాయలు వచ్చినా భోజనానికి చాలవు. వ్యవసాయం చేద్దామని అనుకుంటున్నాను. కొత్త పద్ధతులు మొదలుపెడితే చక్కని పంట వస్తుంది."

''నేను వద్దన్నాన్రా నాయనా! నువ్వు వచ్చి యింటిపట్టున ఉంటానంటే ఎంత సంతోషమైందని. చెయ్యి! నువ్వు తినగా నల్గురికి పెడితే చూచి ఆనందిస్తాను. ఈ యిల్లు నీ కొరకని అప్పటి కప్పుడు వేయించాను'' అన్నది సంబరంగా.

వాలెట్ తీసి వెయ్యిరూపాయలు తల్లి చేతిలో పెట్టాడు.

''యెందుకురా? మాటవరస కన్నాను గాని'' తీసుకోలేదామె.

''ఉంచమ్మా. మరేం ఫరవా లేదు' వ్యవసాయం ప్రారంభించేముందు కొన్ని విషయాలు మనము నిక్కచ్చిగా మాట్లాడుకోవాలి. నాకు గొడవలు యిష్టంలేవు'' అన్నాడు.

''నీతో గొడవపడేది యెవరురా?'' అన్నది ఆశ్చర్యంగా.

''నీ కుండదమ్మా! రేపు అన్నయ్య వస్తాడు. రెండు సంవత్సరాలలో వేణు యెదిగివస్తాడు. అప్పుడు లేనిపోని గొడవలు రావటం బాగుండదు. ఇప్పుడే ఎవరిది వారికి ప్రత్యేకించితే బావుంటుంది. అలా అని పంచమనటం లేదు. అదికాక పట్టణంలో యిల్లుకూడా మూడుభాగాలు చేసి. యెవరికివచ్చే అద్దెలు వారు వసూలు చేసుకోవచ్చు. నేను మాత్రం నా క్రిందే ఉంచుకుంటాను. అవి జరిగితీరాలి'' అని లేచాడు.

''అని కాదురా! పొలం యెవరిదివారు ప్రత్యేకించుకోండి. కాని మేడ సంగతి వదలివేయండి. యిద్దరు ఆడపిల్లలున్నారు నేనున్నాను. నా తదనంతరం మీయిష్టం.''

''అదేం మాటమ్మా! ఆడపిల్లల విషయము మేము చూడము? నీవు మాకు పరాయిదానివా? నాన్నగారంటే యేదో అర్థంగాని భావాలతో అలమటించేవారు. నీవు అన్నీ తెలిసినదానవు. అట్లా మాట్లాడితే యెట్లా?''

దురమ్మ పొంగిపోయింది. ఇన్నాళ్ళకు తన కొడుకైనా, తన తెలివి తేటలను మెచ్చుకున్నాడు. ఉబ్బి, తనయిష్టం తెలియజేసింది. సంపత్‌కుమార్ సంతోషంగా వెళ్ళిపోయాడు. ప్రసన్న వచ్చి తన తల్లి వద్ద కూర్చున్నది.

''అమ్మా! బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చావా?'' అన్నది. దుర్గమ్మకు కూతురిమాటలు రుచించలేదు అయిష్టంగా జవాబు చెప్పింది.

''ఇందులో ఆలోచించవల్సిందేమున్నదే? ఏనాటికయినా వాళ్ళదే కదా?''

''వాళ్ళది కాదని యెవరన్నారు? నా విషయం నిర్ణయమైపోయిం దనుకో. రేపు యింకా చిన్నపిల్ల లున్నారు. వారివిషయమేమిటి? ఇప్పుడే ఈ పంపకా లెందుకు? ఈయనది ఈయన చూసుకుంటే రేపు

సీరియల్

జరిగిన కథ

సుశీల చిన్నతనంలోనే తల్లి-తండ్రులను పోగొట్టుకొని మేనత్త కనకదుర్గమ్మ దగ్గర పెరుగుతుంది. విధివశాత్తు అరవై ఏళ్ళ చలపతితో వివాహం నిర్ణయమవటంతో యింట్లోంచి పారిపోతోంది సుశీల. కారు యాక్సిడెంట్లో సుధీర్‌తో పరిచయమేర్పడుతుంది. శీలాన్ని పోగొట్టుకున్న శశితో చలపతి వివాహమవుతుంది. సుధీర్ ఆదరణలో చదవటమే గాక, అతన్ని వివాహం చేసుకుంటుంది సుశీల. దుర్గమ్మ కుటుంబ పరిస్థితి తారుమారైంది. శంకర్ శశికి మానసిక శత్రువైనాడు. కుమారుడు రాజా పెంపకంలో జాగ్రత్త తీసుకుంటోంది సుశీల. భర్త పూర్వ వృత్తాంతం అర్థం కాక సతమతమవుతుంది సుశీల, వర్షంలో తడుస్తున్న ఉమాపతి దంపతులను యింటికి తీసుకు వస్తాడు సుధీర్. కోడలి జీవితాన్ని చూసి సంతోషించి కన్ను మూస్తాడు ఉమాపతి. సుధీర్‌పై పోలీసులు నిఘా వేశారు. గత జీవితాన్ని గురించిన ప్రశ్నలకు సుధీర్ సరైన సమాధానం ఇవ్వలేదు. తన పుట్టుక వృత్తాంతం చెబుతాడు. నిజం తెలుసుకొని బాధపడుతుంది సుశీల.

సుశీల యిప్పుడు గర్భవతి. ప్రసన్న రెండో పెండ్లివాడిని వివాహమాడేందుకు ఒప్పుకుంది. శశి చిన్నన్నయ్య వస్తున్నట్లు ఉత్తరం చూచి అందరూ సంతోషించారు.

—ఇక చదవండి

పెద్దన్నవచ్చి తనవాటా అమ్ముకుంటాడు'' అన్నది.

''అన్నీ అయ్యబుద్దులు నదమంత్రాన నీ కెలా అబ్బినాయే?'' మండిపడింది.

"ఆ అయ్య బుద్ధులు మొదటినుండీ వుంటే బాగుపడేవారమే. పంపకాలు లేక వ్యవసాయం చేస్తే వచ్చిన నష్టం ఏమిటి? అన్నిటికీ ఇలా తొందరపడొద్దమ్మా.''

''చాల్లేవే గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందట. నా యిష్టం నాది. నా కడుపున పుటిన నీకే నా లక్ష్యం లేనప్పుడు. వీ మాట నే నెందుకు వినాలి? వాడేం పసివాడు కాదు. దేశం తిరిగివచ్చిన వాడు. చదివిన పిల్లట యెంత ప్రేమ. అణకువో చూడు.''

''సరే. చెప్పేదేదో చెప్పాను. నీఇష్టం యింతప్రేమ నాన్నగారు మరణించినపుడు ఏమయిందో? ఆ మహానుభావుడు ఎవరితో చెప్పుకోలేదు గాని వీరికై యెంత తపించిపోయారో! ఒక్కసారి రాలేదేం?' అని నిలదీసింది.

''అది వాడిష్టం'' విసురుగా చెప్పి వెళ్ళిపోయింది. ప్రేమ దాదాను వెంట బెట్టుకుని వచ్చింది.

''ఏం దాదా అందరూ బావున్నారా?'' ప్రసన్నవదనంతో యెదురు వెళ్ళింది.

''అంతా బావున్నారమ్మా. బాబుగారు కోర్టులో కేసు గెలిచారు. ఈ పట్నా

మీఠాయి యిచ్చి మిమ్మల్ని చూచిరమ్మని సుశీలమ్మ పంపింది" పళ్ళున్న బుట్ట మిఠాయి పొట్లాలు తెచ్చి పెట్టాడు.'' ''అన్నీ పంపుతుంది తనెందుకు రాదు?'' అని అడిగింది ప్రసన్న.

''మీకు తెలియనిదేముందమ్మా! ఒక్కనాడు చెప్పలేదు'' దుర్గమ్మ అసహనంగా చూచింది ఆమెను లెక్కచెయ్యనట్టే దాదాను గౌరవించి పంపివేసింది ప్రసన్న.

♦ ♦ ♦

''మొండితనం చెయ్యకు శశీ! నీ కూతురు జీవితం నాశన మవుతుంది.'' శంకర్ హెచ్చరించాడు. శశి అసహ్యంగా చూచింది అతనివైపు.'' ఇది బజారుఅయింది. ఏమయితే అయిందని నాల్గు అంటించేదాన్ని. సిగ్గులేదూ? నా దగ్గర చిల్లిగవ్వకూడా లేదు. చెప్పుకో. పో" అన్నది.

''ఏమిటి అంత ధీమా! నాల్గురోజులు గడువిస్తున్నాను.''

''ఒక్కక్షణంకూడా వద్దు. చెప్పుకో పో. రోజూ నీతో చచ్చేకన్నా ఒక్కనాడు ఆయనతో నిజంచెప్పి చస్తాను. వెళ్ళు నా కళ్ళముందు నుండి'' శశి గర్జింపులు విని వెళ్ళిపోయాడు శంకర్. కొటు విడిచి. వచ్చి కారులో కూర్చుంది. ఆ యింట్లో ఆమెపట్ల సానుభూతి చూపేవాడు. ఆమె మారుటి కుమారుడే. అతనికే నిజంచెప్ప దలచింది. ఆ రోజు కోడలు. స్నేహితురాండ్రాతో సినిమాకు వెళ్ళింది. కూతురు యెవరినో కలవాలంటూ వెళ్ళిపోయింది. ముసలాయన ఇవాళ్ళ మంచంలో నుండి లేవటంలేదు. కాఫి తీసుకుని అతని గది లోకి వెళ్ళింది.

"మీరు తెచ్చినా రేమిటిపిన్నీ? వంటా విడి రాలేదేమో?'' అన్నాడు.

''పరవాలేదు. అబ్బాయిగారూ! మీతో కొంచెంమాట్లాడాలి''అన్నదిసందేహిస్తూ.

''చెప్పు పిన్నీ! యెటన్నా వెళ్ళాలా? డబ్బు కావాలా?

"అదేం కాదు. నా విషయం. మీకు తీరికగా ఉందా?" ఉందని తలూపినాడు. శశి అతని యెదురుగా కూర్చుని దాపరికం లేకుండా తన కథనమంతా చెప్పింది. అప్పటికే కన్నీటితో ఆమె బుగ్గలు తడిసి పోయాయి. అతను చలనం లేనట్టే కూర్చున్నాడు.

"తెలిసి-తెలియని వయస్సులో కళ్ళు మూసుకుని ప్రవర్తించిన దానికి ఫలితం జీవితాంతం వెంటాడుతుందని అనుకో లేదు. మీరు దయతో పాప కిచ్చింది ఉంచితే సరే సరి_లేదా, దానిని ఏ అనాధా శ్రమంలోనో చేర్పిస్తాను. వాడి బాధ పడ లేను. మీరు సహృదయులని గ్రహించిన మీకే చెప్పుకొవాలి. గుండెలపై కుంపటి దించుకోవాలనిపించింది."

ఆమె హృదయం దూది పింజలా అయింది. అతను తీవ్రంగా ఆలోచిస్తు న్నట్టు ముడివడిన అతని కనుబొమ్మలే చెప్తున్నాయి

"పిచ్చీ! పూర్తిగా ఊహించక పోయినా బంధుజనం గుస-గుసలు, పాప పుట్టుక అనుమానాలకు గురి చేసింది. పాప నాన్నకు జన్మించినది కాదని తెలుసు. కాని ఒక్క విషయంలో మిమ్ము అభినం దిస్తున్నాను. నిజాన్ని నిర్భయంగా చెప్పారు. ఆస్తులు-ఆడంబరాలు శాశ్వతం కావు. అందుకు మీ కుటుంబమే నిద ర్శనం. నాకున్నది చాలు. పాపది ఏ పరి స్థితుల్లోను ఎవరూ తీసుకోలేరు. శంకర్ వస్తే నేను మాట్లాడుతాను. నీ జీవితం యిలా ఐనందుకు చాలా బాధగా ఉంది." అన్నాడు పచార్లు చేస్తూ.

"స్వయంకృతాపరాధం అబ్బాయి గారూ! ఎవరూ ఏమీ చెయ్యలేరు. మీరు ఈ మాత్రం అభిమానం చూపితే చాలు." అన్నది కళ్ళు తుడుచుకుంటూ.

"నీ విషయంలో నా సానుభూతి ఉంది కాని సహాయం చెయ్యలేను. నిశ్చింతగా ఉండు. శంకర్ వస్తే చక్కగా బుద్ధి చెప్పి పంపించుతాను"

కృతజ్ఞతతో ఆమె కళ్ళు మెరి శాయి. అతని పాదాలు అంటబోయింది.

"ఛ! ఆదేం పని....లేవండి పిన్నీ!" అతను ఆమెను లేవనెత్తాడు.

అదే క్షణంలో కోడలి గర్జింపు విన బడింది. "ఎన్నాళ్ళ నుండి సాగుతుందీ నాటకం? అందుకేనా ...అతి పెద్దమనిషి తరహాగా నేను ఎక్కడికి వెళ్తానన్నా వద్దనరు. అంత ప్రేమున్న వారు దాని తోనే ఉండొద్దా? ఛీ-ఛీ!" అంటుంది.

ఇద్దరూ అదిరి పడ్డారు. శశి తలపై పిడుగు పడింది. ఒక భారం దించుకో గానే రెండవ భారం నెత్తిన కూలింది.

"మాట్లాడరేం? మంచి సమయంలో పట్టు పడినామనా?...." హూంకరించింది కోడలు.



''నోరు ముయ్యి. మంచి-చెడూ ఏమీ లేదా? ఎవరూ ఏ దొంగతనం చెయ్యలేదు. నీకు పట్టు పడలేదు. మానవత్వం మరిచి పోయి మాటాడకు'' అతను హూంకరించాడు.

శశి కోడలి చేతులు పట్టుకుంది. ''చూడమ్మా! నేను నీలాంటి స్త్రీనే.... అంత దారుణమైన నింద వేయవద్దు. నా బాధలు, నా వారి కష్టాలు అబ్బాయిగారితో చెప్పాను. అంతకంటే మరేం లేదు పావ పైన ఒట్టు'' అని వెళ్ళిపోయింది

ఆమె వెళ్ళిన దిక్కే అసహ్యంగా చూసింది. భర్త వంకకు తిరిగింది. ''ఆమె భుజాలు ప్రేమతో పట్టుకోవటం దారుణం కాదా? ఎంత సంగనాచిలా ఒట్టు వేస్తుంది. మీరు యింత నీచానికి దిగుతారా? ...'' అన్నది ఏకపు గొంతుతో.

''ఎవరూ నీచానికి దిగలేదు. నీవే నీచంగా ఊహించుకుంటున్నావు. అభాగ్యురాలు తన కష్టాలు చెప్పుకుంది సానుభూతి చూపాను. ఆ మాత్రం సానుభూతి కూడా ఎవరి వద్దా లభించ లేదేమో! నా పాదాలు అంటబోయింది వారించాను. అనుమానాలు ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయి.'' అని అతను వెళ్ళిపోయాడు

ఆమె తన కోపం అంతా చెప్పులమీద చూపించుతూ, వాటిని దూరంగా విసిరి కొట్టింది.

శశికి కొత్త సమస్య ఎదురయింది. కోడలు సూటి-పోటి మాటలతో అవకాశం దొరికినప్పుడల్లా దెప్పుతోంది. మాటకు మాటని లాభం లేదని ఊరుకుంటోంది. కోడలు మరీ రెచ్చిపోతోంది. తప్పు లేని వారు ఎవరూ నోరు మూసుకోరని ఆమె భావన. ఆ రోజు ఆదివారం. ప్రొద్దుటే కాఫీ త్రాగి పేపరు తిరగేస్తూ కూర్చున్నాడు అతను.

''అబ్బాయిగారూ! ఎవరో వచ్చారు. మిమ్మల్ని గాని, నాన్నగారిని గాని చూడాలంటున్నారు.'' డ్రైవరు వచ్చి చెప్పాడు.

''నాన్నగారు లేవటం లేదు. నేను మాట్లాడుతాను. రమ్మను.''

డ్రైవరు వెళ్ళి అతన్ని వెంట బెట్టుకొని వచ్చాడు.

''కూర్చోండి'' అబ్బాయిగారు సోఫా చూపించాడు.

అతను కూర్చున్నాడు.

''నన్ను శంకర్ అంటారండి. మీతో కొన్ని విషయాలు మాట్లాడుదామని వచ్చాను.''

''అట్లాగా....అయితే ఒక్క అయిదు నిమిషాలు ఆగండి'' అబ్బాయిగారు ప్రక్క గదిలోకి వెళ్ళి మళ్ళీ వచ్చాడు. ''రండి గదిలోకి వెళ్దాము.'' ఇరువురూ గదిలోకి వెళ్ళారు. ''కూర్చోండి. ఇప్పుడు చెప్పండి.'' అన్నాడు.

అతను కాలరు సవరించుకొన్నాడు.

''మీ కుటుంబం చాలా సాంప్రదాయ మైనది. మీరు పెద్ద ఉద్యోగం చేస్తున్నా రని విన్నాను. మీ చెల్లాయిని లండన్ పంపించారట. ఇవన్నీ విన్నాక, మీ దగ్గ రకు వచ్చి నిజం చెప్పవలెనని తల చాను.''

''ఏ విషయంలోనండీ?'' ఏమి తెలియ నట్టు అడిగాడు

''మీ పిన్ని విషయంలో....అదే మీ నాన్నగారు మళ్ళీ పెళ్ళి చేసుకున్నారే.... ఆ అమ్మాయి మంచిది కాదు. పెళ్ళికి ముందే ఓ యువకుడితో తిరిగి, అతన్ని మోసం చేసి, గర్భవతి కాగానే మీ నాన్న గారిని చేసుకుంది. ఆ పాప మీ పాప కాదు.'' అన్నాడు.

''ఈ విషయాలన్నీ మీకెలా తెలు సండీ?'' యింకా అమాయకంగా ప్రశ్నిం చాడు.

''నాకా....తెలిశాయి. వారి కుటుంబ మంతా నాకు తెలుసు. వీళ్ళక్క పెళ్ళి యింకా కాలేదు.''

''ఆమె పెళ్ళి గురించి మీకు బాధ దేనికి? మీరు చెప్పే విషయాలు ఆధారం లేనివి.''

''మీరు అలా అంటే నేను ఏం చెప్ప గలను? ఆ అమ్మాయి ప్రేమించిన యువ కుడు నా స్నేహితుడండి. వాడే యివన్నీ చెప్పాడు. వాడికి పుట్టిన అమ్మాయిట పాప.''

''మరి అయితే యిన్నాళ్ళు ఎందుకు ఊరుకున్నాడు? పాప తన కూతురని చెప్పి తీసుకెళ్ళి పోవచ్చుగా?''

''అవును-పెద్ద కుటుంబాన్ని బజారున పెట్టడం దేనికని ఊరుకున్నాడు.''

''ఇప్పుడు మా కుటుంబం చిన్నదయి న్దా? ఇప్పుడు చెప్పడం దేనికి?''

''ఇన్నాళ్ళు నా స్నేహితుడికి డబ్బు యిచ్చి చెప్పవద్దని బ్రతిమాలిందట మీ పిన్ని.''

''ఇప్పుడు డబ్బు లేదన్నదా!''

''అంతే అయి ఉంటుంది.''

''చూడు మిష్టర్! మావి గౌరవ ప్రద మైన కుటుంబాలు. ఇలాంటివి సహించ లేము. మా పిన్నిని వెళ్ళగొట్టలేము. మీ స్నేహితుడిని పిలుచుకురండి. ఒకేసారి పాతికవేలు యిస్తాం.

''నిజంగా?'' అతనిముఖం విప్పా రింది. ''చూడండి. మీ పేరు నాకు తెలి యదుగాని. మీరు ఉదారులు. మా స్నేహి

ఏక్ నో మిస్ట్

''అర్థిక శాస్త్రవేత్త ఎవరు?''

''డబ్బుగల వాడికన్నా: డబ్బును గూర్చి ఎక్కువ తెలుసుననే వ్య...!''

తుడు ఎవడులేడండి. నేనే పాప తండ్రిని. మీలాంటి పెద్దలనంగతి తెలుసు. మర్యాద కొరకై ఏమయినా చేస్తారు. పాతిక వేలు యిస్తే మళ్ళీ ఈ ఛాయలకు రాను. ఇప్పుడే ఇస్తారా?'' అబ్బాయి లేచి టెలిఫోను దిక్కు నడిచాడు.

''ఫోను యెవరికండీ?'' అర్థంకానట్టు చూచాడు.

''పోలీసులకు శంకర్ గారూ! బ్లాక్ మెయిల్ నేరంక్రింద నిన్ను అరెస్టు చేయిస్తాను. అదిగో ఆ మూల వున్న టేప్ రికార్డర్. దానిలో మన సంభాషణంతా రికార్డు అయ్యింది. మీరే అన్నారు. శంకర్ మా మర్యాద కాపాడుకోవడానికి ఏమైనా చేస్తామని. అదే చేస్తాను. వంద రూపాయలకాశపడితే నిన్ను పులుసులోకి ముక్క లేకుండా చేసేయోధులున్నా అమాయకులయిన అమ్మాయిలను మోసంచేస్తావా? హెచ్చరిక చేస్తున్నాను. మళ్ళీ పిచ్చి వేషాలు వేస్తే నీ ఉద్యోగం ఊడగొట్టి, పేకాట ఆడేటప్పుడు పోలీసులకు పట్టించి, అత్తవారింటికి పంపుతాను జాగ్రత్త!'' శంకర్ తిరిగి చూడకుండా వడి వడిగా వెళ్ళిపోయాడు.

''ఏమండీ! రేపు సుశీల యింట్లో అక్కయ్య పెండ్లి వెళ్దామా?'' శశి వలపతిని అడిగినది. అతను విసుగ్గాచూచాడు.

''నువ్వు రోజూ తిరుగుతున్నావుగా! వెళ్ళు. నాకేం చాతగాదు'' అన్నాడు.

''అవునే నీకు అబ్బాయితో పంకనా లేమిటే? కోడలు ఒకటే ఏడుస్తుంది ఒళ్లు జాగ్రత్త!'' వణుకుతూ హెచ్చరించాడు. మేడదిగి వచ్చింది. కోడలికి స్వయంగా చెప్పకపోతే ఏమనుకుంటుందో! నెమ్మదిగా ఆమెగదిలోకి వెళ్ళింది.


''మీ అబ్బాయిగారు లేరు'' అన్నది కోడలు.

''అబ్బాయికోసం కాదు. రేపు అక్కయ్య వివాహము మీరు రావాలి'' అన్నది.

''నే నెందుకు? ఆయన వస్తారులే' అన్నది. ఆమెకు నచ్చచెప్పి వాదించటం కష్టమని వెళ్ళిపోయింది.

ప్రసన్న వివాహానికి యెక్కువమంది బంధువులు లేరు. దుర్గమ్మ తనకు పట్టు వట్టే ఓమూల ముఖం మాడ్చుకొని కూర్చుంది. సంపత్‌కుమార్ భార్యతో విచ్చేసినాడు. అతనివైపు బంధువులు కూడా యెక్కువ రాలేదు. శశి, ఆమె మారుటి కుమారుడు వచ్చారు. ప్రసన్నను పెళ్ళికూతురిని చేశారు.

''నువ్వు అదృష్టవంతురాలవే అక్కయ్యా. కన్యాదానం చెయ్యటానికి అన్నయ్య ఉన్నాడు. రెండో సంబంధమని మనము చెప్పితేగాని ఎవరూ తెలుసుకోలేరు. చిన్నవాడు అందకాడు'' అక్కకు తిలకంపెడుతూ అన్నది శశి. సుశీల పళ్ళ బుట్టల్తో వచ్చింది.



''బరువు మనిషివి. యెవరి చేతన్నా పట్టించు రాకూడదే'' శశి మందలించింది.

పెళ్ళిమండపంలోకే వచ్చాడు పెళ్ళికొడుకు. అతనిబంధువులు రెండుకార్లలో దిగినారు. శశి వారికి మర్యాదలుచేస్తోంది. సుధీర్ పెళ్ళికుమారునికి ఎదురేగినాడు.

''ఏరా! ప్రయాణం సుఖంగా జరిగిందా?'' ఆప్యాయంగా పెళ్ళికొడుకు చేతులు పట్టుకున్నాడు.

''బహు! దూరభారం. నీ ప్రసన్నా, నువ్వూనూ! ఒరేయ్ సుధీర్! పెళ్ళివారంతా అంతే మీ వైపువారు నన్ను చూచి దిమ్మెపోతారు చూడు'' అన్నాడు నవ్వుతూ.

''యెందుకురా! శశి చూపించి... సంపత్ చూచాడు. వాళ్ళు దిమ్మెకాలేదు.''

''వాళ్ళు కాలేదు కాని... '' అంటూ అతనే దిమ్మెపోయాడు. అతని వాలకం అర్థంకాక సుధీర్ అతను చూపిన దిక్కు చూచాడు. అక్కడేం విచిత్రం లేదు. సుశీల రాజాను యెత్తుకొని వస్తోంది.

''అందరిని దిమ్మెచేస్తావంటూ నువ్వే దిమ్మెపోతా వేమిటిరా?''

''ఆ వచ్చేఆమెను చేపట్టిన అదృష్టవంతు డెవరో?'' సుశీలను చూపాడు

''నీ హాస్యం మండిపోను. మా ఆవిదరా....సుశీ! యితను నా బి. ఏ. క్లాసుమేట్'' సుశీల నమస్కరించినది.

''మిమ్మల్ని యెక్కడో చూచినట్టుం దండీ" అన్నది ఆమె.

''మీరు నన్ను మరిచిపోయినా, మీ దీనమైన చూపులను నే నెప్పుడూ మరిచి పోలేనండీ. ఉమాపతిగా రింటికి పెళ్ళి కొడుకునై వచ్చినాను గుర్తున్నదా?''

'ఏమండి....భలే చిత్రము, ప్రసన్న వదినను చూచింది. వీరేనండి'' ఈ సారి సుధీర్ తెల్లబోయినాడు.సంపత్ ఆత్రంగా వచ్చినాడు. ''రండి! ముహూర్తపు వేళ కొచ్చికూడా ముచ్చట్లుపెడితేఎలా?'' అందరూ పందిట్లోకి వెళ్ళినారు. వివాహ భోజనాలు ముగిసినాయి, మొగ పెళ్ళివారి వైపునుండి వచ్చిన వారందరూ వెళ్ళి పోయారు పెళ్ళికుమారుని తల్లి దుర్గమ్మ దగ్గరకు వచ్చింది. ''ప్రాప్తం ఉంది. తప్పించుకోలేక పోయాము. ఎలా ఉండే దానివి యెలా అయిపోయావు వదినా?'' దుర్గమ్మ కంట తడి పెట్టింది.

''బావగారు భలేవారే. నాకుచెప్పలేదు, అప్పుడు నేను చూడలేదు కదూ?'' శశి వచ్చింది. పని ఉందని సంపత్ కుమార్ కూడా వెళ్ళిపోయాడు.

ప్రసన్న గంభీరంగా ఉంది. ఆమె యెందు కంత ముభావంగా ఉందో ఎవరికీ అర్థంకాలేదు, "వదినా! యెందుకమ్మా ముఖం అలా పెట్టావు. అన్నయ్య హడలి పోతారు'' సుశీల హాస్యమాడినా ప్రసన్న మాట్లాడలేదు.

గదిలో అడుగుపెట్టిన వధువును చిరు నవ్వుతో స్వాగతం పలికాడు వరుడు ఆనంద్. ఆమె ఏమీ మాట్లాడ లేదు. తలెత్తి చూడనయినా లేదు. కిటికీ దగ్గరకు వెళ్ళి నిల్చుంది అతను ఆమె వెనుకాలే వెళ్ళి భుజాలపై చేతులు వేసి ''పేరు ప్రసన్నే అయినా, ముఖం అప్రసన్న ముగా నున్నది ఏలకో?'' పరిహాసంగా అన్నాడు.

ఆమె కొంచెం దూరం జరిగి, అతని వంక నిదానంగా చూచింది.

''మీరు పదిమందిలో తాళిగట్టి తెచ్చు కున్నారు, నేను యెక్కడికి వెళ్ళిపోను గాని ఒక్క ప్రశ్నకు జవాబు చెప్పండి'' అన్నది నిలవేసినట్టే. ఆతనువెళ్ళిమంచం చివరవచ్చి కూర్చున్నాడు.

''వంద ప్రశ్నలకు జవాబు చెప్తాను. నిలబడే ఓపికమాత్రం లేదు. నువ్వూ ఇలా వచ్చి కూర్చుంటే సంతోషిస్తాను'' అన్నాడు. తన ప్రక్కన చోటుచూపుతూ వచ్చి కూర్చోని.

''ఏ మడుగుతావో అడుగు'' అన్నాడు దిండుకు చేరబడుతూ.

''మొదట నచ్చని నేను యిప్పు డెలా నచ్చాను? నాపై జాలి తలచారా?" సూటిగా ఉంది ప్రశ్న.

''ప్రసన్నా! మొదట నువ్వు నచ్చ లేదని యెవరన్నారు? గుడ్డివాడు అంటాడా మాట...."

"పొగడ్తలు అక్కరలేదు. అప్పుడు తిరస్కరించటంలోని అర్థం?"


"అప్పుడు నువ్వు నచ్చావు. నువ్వు సూటిగా అడిగినావు కాబట్టి సూటిగా జవాబు చెపుతున్నాను. నీ ప్రవర్తన మీ యింటితీరు నచ్చలేదు. స్వయాన తమ్ముని కూతురిని దిక్కులేదని చెప్పే మీ అమ్మ గారి మాటతీరు నచ్చలేదు. నా కెప్పుడు క్లబ్బులూ, సొసైటీలు. వాటిని ఆరాధించే స్త్రీలంటే పెద్ద అభిప్రాయము లేదు. ఆ నాడు మీ యింటివారి మాటల తీరునుబట్టి నువ్వు ఆ రకానికి చెందిన స్త్రీవని అను కున్నాను. అదీకాక అతి దీనముగా చూచే సుశీల కళ్ళు నన్ను ఆకట్టుకున్నాయి. ఆమెను చేసుకోవాలనుకున్నాను. మీవాళ్ళు అంగీకరించలేదు. అమ్మ ఆత్రమువలన యింకో యువతిని పెళ్లాడాను. ఆమె ఆరోగ్యం అప్పటికే దిగజారింది కొన్ని మధురక్షణాలకు ఫలితంగా యిద్దరి పాపలు పుట్టారు. ఆమె మరణించింది. జీవి తంపై ఒక రకమైన వైరాగ్యం కలి గింది. అమ్మ; బంధువులు పోరుతున్నా ఊరుకున్నాను. ఒక స్నేహితునితో వ్యాపారం గురించి చర్చించటానికి వచ్చాను. అతను స్కూల్లో పనిఉందని మీ స్కూలుకు వచ్చాము. అక్కడ పరి పూర్ణముగా స్త్రీత్వము నింపుకుని నువ్వు దర్శనమిచ్చావు. ఆడంబరం, అతిశయం లేని పాదా దుస్తులతో కనిపించావు. "యెవరు? యెక్కడో చూచినట్టుంది" అని మీ హెడ్ మిస్ట్రెస్‌ను అడిగినాను. మీ విషయాలు అన్నీ చెప్పింది. నిన్ను గురించి చాలా పొగిడింది. యెలాగైనా నిన్ను నాదానిగా చేసుకోవాలని తలచాను. నేరుగా మీ యింటికి వస్తే మీ అమ్మగారు అంగీకరించరు. ఆలోచిస్తుండగా, ఒక రోజు సుధీర్.... మీ సుశీల భర్త. ఆమె భర్తని తెలియదు. అతనువచ్చి, మాట వరుసలో వివాహప్రస్తావన యెత్తినాడు. తనకు తెలిసినో అమ్మాయి ఉందని మీ వివరాలు చెప్పాడు. ఇంకేం వెతుక బోయిన తీగె కాలికి తగిలినట్టు అయింది. అంతే" అని దమ్ముతీసుకున్నారు.

"శశితో మీరు పూర్తి వివరాలు యెందుకు చెప్పలేదు?"

"అందులో పెద్ద విశేషం ఏమీలేదు. ఊర్కేనే అందరిని ఆశ్చర్యపరచాలని" యిరువురూ కొన్ని క్షణాలు మాట్లాడ లేదు. "ఇంకా కోపము పోలేదా?" ఆమె చెయ్యిపట్టుకొని అడిగాడు.

"కోపము దేనికి? ఉన్నమాట చెప్పా రు" అన్నది తలవంచుకొని. అతనామె చుబుకంపట్టి యెత్తినాడు. "అలా పొడిగా జవాబు యివ్వవద్దు ప్రసన్నా. నన్నుచూడ కుండా యెలా ఒప్పుకున్నావు?" అని దగ్గరగా తీసుకున్నాడు. అతని భుజంపైన తలఆన్చి నెమ్మదిగా చెప్పింది

"__మిమ్మల్ని మొదటిసారి చూడ గానే నావారు కావాలనుకున్నాను. మిమ్మల్ని


ఏమా వృద్ధి! ఏమా వింత!
టానిక్ ఏదైనా ఆకలిని మాత్రమే
పెంచగలిగితే అది సగం పనిని మాత్రమే చేసినట్లు అవుతుంది
ఇన్‌క్రిమిన్ ఇవ్వండి... అది అధిక ఆహారమును అధిక పెరుగుదలగా మారుస్తుంది.
10 ml
Incremin drops LYSINE-VITAMINS
ఇన్‌క్రిమిన్* టానిక్
పెద్ద పిల్లలకు (ఐరన్‌తో కూడిన)
ఇన్‌క్రిమిన్ సిరప్—175 మి.లీ. & 57 మి.లీ.
పసి బిడ్డలకు 10 మి.లీ. ఇన్‌క్రిమిన్ డ్రాప్స్
ఇన్‌క్రిమిన్ దళంలో చేరండి...
పెరుగుదల నిచ్చు ఆకలి పొందండి!
అన్ని మందుల షాపులలో లభించుచున్నది
Lederle
* అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు
లింటాస్ - INC. 20-537 TL



తప్ప మరొకరిని చేసుకోవద్దని అనుకున్నాను. వారంరోజు లయ్యాక అమ్మ నిజంచెప్పక, మీకు ఏదో ఒక ఒంకపెట్టేది నేను చాలా బాధ పడేదాన్ని మరొక సంబంధం చూస్తామంటే యెదురుచెప్పలేక ఏడ్చేదాన్ని. మా పరిస్థితులు తారుమారు అయ్యాయి పెళ్ళిప్రసక్తి వాయిదా పడింది. నలుగురు నానా రకాలుగా విమర్శిస్తుంటే, హృదయం శూన్యమై పోయింది, యెవరో ఒకరు ఈ విమర్శలకు దూరంచేస్తే బావుండునని అనుకునే దాన్ని అప్పుడే శం చెప్పితే ఒప్పుకున్నాను...''

''పోనీ. ఇప్పుడు యిష్టమేనా?'' ముఖం తనవైపుకు తిప్పుకున్నాడు ఆమె తల చేతులలో దాచుకుంది.

''ఛ ...ఏం ప్రశ్న?'' అంది. అతను నవ్వుతూ ఆమెచేతులు విడదీశాడు.

''బావుంది. ఒక్క ప్రశ్న అంటూ ఇలకీసి అడగొచ్చుగాని నేను అడిగితే జవాబు చెప్పవా? ప్రసన్నా! ఒకవిషయం నేను యెప్పుడూ తిరుగుతూ ఉంటాను. ఇక మనము నీది, నాది అని భేదనుంచరాదు పిల్లలూ నీ పిల్లలుగానే పెంచు'' అన్నాడు.

''ప్రయత్నిస్తాను మీరు నాపై నమ్మకముంచితే చాలు'' అన్నది.

''నమ్మకమేమిటి? యికనుండి అన్నీ నువ్వే చూచుకోవాలి'' అతని ఒడిలో తలపెట్టి అతను చెప్పేది విన్నది.

(సశేషం)

సినిమా

"భార్యా బిడ్డలు" సామాజిక జీవితానికి చిహ్నం.

సాంఘిక బాధ్యత విస్మరించితే జీవితమే తారుమారౌతుంది!
జీవితం పట్ల నిజాయితీ, విశ్వాసం గల స్త్రీ కుటుంబాన్ని రక్షించ గలదు!!

భార్యా బిడ్డలు కుటుంబ వ్యవస్థకు చిహ్నం. కుటుంబాల కలయిక సామాజిక వ్యవస్థ అవుతుంది. భార్యా భర్తలలో ఎవరైనా సక్రమంగా మెలగక - ఒకరి కొకరు భారంగా తయారైతే కుటుంబ వ్యవస్థ కూలి పోతుంది.

భార్యా భర్తలలో ఆత్మ విశ్వాసం పెంపొందించి వారిని సక్రమ మార్గంలో పెట్టాల్సిన బాధ్యత సమాజానిది. వారి ముందు తరం వారిది.

దాంపత్యం పట్ల నిజాయితీ జీవితం పట్ల విశ్వాసం గల స్త్రీకి ఏ మగాడైనా అన్యాయం చేయగలడా? అలా జరిగిన నాడు ప్రతి స్త్రీ ఎదుర్కొన గల గాలి. ఆమెకు ఎదుర్కొనే శక్తి ఆమె చుట్టూ వున్నవారు కలిగించాలి. లేదా ఆమె ప్రక్కవారైనా ఆ అన్యాయాన్ని ఎదుర్కొని మగవానికి గుణపాఠం నేర్పాలి.

భవిష్యత్తుమీద విశ్వాసం పెంచుకోవాలంటే యీ న్యాయానికి మనం కట్టుబడి మెలగాలి.

బ్రతుకు తెరువు కోసం పెళ్ళి కాలేదని అబద్ధం చెప్పి ఒక యువతిలో ఆశలు కలిగించిన సామాజిక బాధ్యతలు ఎరిగిన యువకుడు తుదకు ఏం చేశాడు? తెలియక ప్రేమించి భార్య వుందని తెలుసుకున్న తర్వాత ఆ యువతి రాధ ఏం చేసింది? ఏ

భర్త సంపాదన మార్గం తెలుసుకోకుండా మెలగి. తన కళ్ళ ముందే తన భర్త యింకొకర్తెను వివాహమాడుతున్న విషయం ఎరిగిన సుశీల ఏం చేసింది?

ఈ ప్రశ్నల కన్నింటికీ సమాధానం "భార్యా బిడ్డలు" చిత్ర కథ!

విశాలాంధ్ర అంతటా విజయవిహారం చేస్తున్న యీ చిత్రానికి శ్రీ తాతినేని రామారావు దర్శకత్వం. శ్రీ ఎ. వి. సుబ్బారావు నిర్మించిన యీ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, జయలలిత, కృష్ణకుమారి, జగ్గయ్య, గుమ్మడి, హేమలత, సూర్యకాంతం రాజ్‌బాబు ముఖ్య పాత్రధారులు. సంగీతం: శ్రీ కె. వి. మహాదేవన్; రచన: ఆచార్య ఆత్రేయ.

రైతు కుటుంబం

రాము :—ఏయ్! ఏమిటిది?

రాధ :—ప్రేమ కోసమై వలలో పడెనే పాపం పసివాడు ...

రాము :—ఏయ్ రాధా! చిన్న పిల్లలా ఏమిటీ అల్లరి? ఎవరైనా చూసే ఏమను కొంటారు?

రాధ :—ఏమనుకుంటారు? వాళ్ళేమో మొగుడూ పెళ్ళాలు సరసాలాడుకుంటున్నా రనుకుంటారు.

రాము :—మొగుడూ పెళ్ళాలా? ఓహోహో! వ్యవహారం చాలా దూరం వచ్చిందే చూస్తూ ఊరుకుంటుంటే. ప్రేమ ముదిరి పిచ్చిలో పడేటట్లుంది పద-పద.

రాధ :—రామూ! రామూ! పిచ్చి కాదు. నిజమే చెప్తున్నాను. నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నా ఆశలన్నీ నీ మీదే పెట్టుకున్నాను. ఎప్పటికైనా నీ అంతట నువ్వే మనసు విప్పి చెప్తావని—ఇన్నాళ్ళు ఎదురు చూశాను.

రాము :—రాధా! నీకేమైనా మతి పోయిందా?

రాధ :—నిన్ను చూసినపుడల్లా పోతూనే వుంటుంది రామూ! చిన్నప్పట్నించి ఆడుతూ-పాడుతూ నీ వెంట తిరిగాను. నిన్ను కవ్వించి నీకు కోపం తెప్పించాను. నవ్వించి గిలిగింతలు పెట్టాను. దీని అర్థం నీకు బోధ పడలేదా రామూ!

రాము :—ఏమో నాకేం తెలియదు.

రాధ :—ఏమిటి. తెలియదా! ఒక్కసారి గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పు. నువ్వు నన్ను ప్రేమించడంలేదని చెప్పు. రామూ! చెప్పు—లేదని చెప్పు.

రాము :—అదీ-అదీ....

రాధ :—అదే—దాన్నే ప్రేమంటారు. ఇంకా ఈ దాగుడు మూతలెందుకు రామూ! నువ్వూ. నేనూ మనసుల్లో ఏనాడో ఒక్కటై పోయాము. మన పెళ్ళి జరిగి తీరాల్సిందే!



"భార్యా బిడ్డలు"లో జయలలిత, నాగేశ్వరరావు.

రాము :—ఎలా సాధ్యమౌతుంది రాధా! నువ్వు గొప్పింటి పిల్లవు. నేనేమో పొలాల్లో పని చేసుకొనే పేదరైతుని. నన్నేం చూసి చేసుకొంటావు చెప్పు.

రాధ :—నేను చూసింది నీ ఆస్తినీ, అంతస్థును కాదు రామూ! నిండైన మనస్సునూ, మంచితనాన్నీ రామూ!....నిన్ను చేసుకొనే అదృష్టం ఈ జన్మకు లేకపోతే నా ప్రాణమైనా తీసుకొంటాగాని, మరొకరి ఇల్లాలుని మాత్రం కాను. గుర్తుంచుకో!

రాము :—రాధా! ....

ప్రణయ రసభరితమైన ఈ సన్నివేశం నవభారత్ మూవీస్‌వారి 'రైతుకుటుంబం' లోనిది. పద్మశ్రీ అక్కినేని నాగేశ్వర రావు, కాంచన, సత్యనారాయణ, అంజలీదేవి, రామకృష్ణ, గీతాంజలి, పద్మనాభం, అనిత, ధూళిపాళ, జి. వి. సుబ్బారావు, సాక్షి రంగారావు, వల్లం నరసింహారావు- అతిధి నటులుగా కృష్ణం రాజు, విజయలలిత, పద్మశ్రీ నాగయ్య నటించిన ఈ చిత్రానికి—గొల్లపూడి సంభాషణలు; నారాయణరెడ్డి,కొసరాజు,దాశరధి పాటలు; టి. చలపతిరావు సంగీతం; సెల్వరాజ్ ఛాయా సమకూర్చారు. నిర్మాతలు: పి. వి. సుబ్బారావు, పి. ఎస్. ప్రకాశరావు. విడుదల: లక్ష్మీ ఫిలింస్.

ప్రెస్ రిలేషన్స్ అండ్ పబ్లిసిటీ: లక్ష్మీ ఆడ్వర్టైజర్స్.

నిజం చెబితే నమ్మరు

కృష్ణచిత్రవారి 'నిజంచెబితే నమ్మరు' క్లయిమాక్స్ తప్ప మిగిలిన షూటింగ్ పూర్తిచేసుకున్నట్లే. హరనాథ్, దేవిక, విజయశ్రీలతో బాటు యీ షెడ్యూలులో ఈ చిత్రంలో పరిచయం చేయబడుతున్న -ప్రమీల, శ్రీవిద్య, టి. వి. భామ, శ్రీనివాస్, ప్రసాద్ అయిదుగురు కొత్త నటీ నటులు పాల్గొన్నారు.

విజయశ్రీపై ఎల్. ఆర్. ఈశ్వరి పాడిన ఒక కవాలీ పాటను, మూడు భాషలలో, మూడు రకాల కాస్ట్యూమ్స్‌తో చిత్రీకరించారు. శ్రీ కొసరాజు వ్రాసిన-పిఠాపురం. వసంత పాడిన 'పదరా పోదాం బస్తీకి' అనే నృత్యగీతిని టి. వి. భామ, గోపాల్‌లపై చిత్రీకరించారు. ఎస్. జానకి పాడిన వీణపాటను దేవిక, విజయశ్రీలపై చిత్రీకరించారు. ప్రముఖ హిందీ మ్యూజిక్ డైరెక్టర్ పి. రామచంద్ర సంగీతం యీ చిత్రానికి ఓ హైలైట్. నిర్మాత: జి. కె. రెడ్డి యీ చిత్రాన్ని ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్ అజంతా స్టూడియోలో నిర్మించబడుతున్న ఈ చిత్రాన్ని రాజేష్ డైరెక్టు చేస్తున్నారు. జయరాం ఛాయ, గౌతమ్ రచన. సారధ్యం రామకృష్ణారెడ్డి.

భలే కిలాడీలు

సెక్స్ సస్పెన్స్ ప్రధానంగా రూపొందుతున్న జేమ్స్‌బాండ్ చిత్రాల ఒరవడిలో



''భార్యా బిడ్డలు''లో ఒక చక్కని దృశ్యం.

ఒక ప్రత్యేకత చూపాలని ప్రకాశ్ మూవీస్‌వారు చేస్తున్న ప్రయోగమే 'భలే కిలాడీలు' చిత్రం. అంతా కొత్తవారితో పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మించే యీ వినూత్న కథనంలో రెండు షెడ్యూల్‌ల పని బెంగుళూరు ప్రాంతపు రమణీయ ప్రకృతిలో జరిగింది.

అనుకున్నది జరిగేవరకు విశ్రమించను బాస్ అతని మురాకూడా అలాంటిదే. బాస్ కనుసన్నలలో మెలగుతూంటారు. ఎన్నాళ్ళనుంచో ప్లాన్ వేస్తున్న పనిని ఆ మురా పూర్తిచేయ గలిగారు. 'జయం మనదే బాస్. అనుకున్న పని నిర్విఘ్నంగా నెరవేరింది. ఇక మన కత్తికి అడ్డేలేదు'' అన్నారు మురా . .

''గుడ్ మొనగాళ్ళకు మొనగాళ్ళయిన మీరు మొనగాళ్ళకు మొనగాళ్ళయి ప్రాణాలకుసైతం తెగించి ఎన్నో ఘన విజయాలను సాధించారు. ఇక మధువు, మగువలతో మన్మధ ప్రపంచంలో మునిగి తేలండి'' అన్నాడా బాస్ అవధులుదాటిన ఆనందంతో.

యీ బాస్‌గా పరిచయమవుతున్న కొత్తనటుడు జగన్నాథ్‌తో బాటు సహాయ పాత్రలలో రవీంద్రనాథ్, ఎం. వి. గోపాల్, జి. పాండురంగారావు, టి.ఎం.డి. హుస్సేన్, సి. కృష్ణమూర్తి, కాకుమాను వెంకట్రామయ్య, రవికళ, డి. విజయ మొదలయినవారు నటిస్తున్నారు.

అన్ని ముఖ్య భూమికలకు గూడా కొత్త వారినే ఎన్నుకోదలచిన యీ నిర్మాతలు ఫొటోలతో కొత్తనటీనటుల్ని పరిశీలిస్తు న్నారు. రఘునాథ్ ఛాయాగ్రహణంలో అందాలు దిద్దుకుంటున్న యీ చిత్ర నిర్మాణ నిర్వహణ సారధికుమార్.

మాధవీ ఆర్ట్సు ప్రొడక్షన్స్ వారి "వంశోద్ధారకుడు"

రాగద్వేషాలకు, యీర్ష్యాసూయాలకు, స్వార్థానికి అతీతులైన మానవాతీత వ్యక్తులు కొందరుంటారు. వారి ఉనికి వల్లనేభారతాత్మ పవిత్రం అవుతూంటుంది.

మానవులలో స్వార్థం వెర్రితలలు వేసి మానవ హృదయాలు కుళ్ళిపోయి కంపుకొడుతున్న యీ రోజున యవ్వ నంలో అనాలోచితంగా చేసిన తప్పు పాపమై జీవితానికి అభిశాపమై బ్రతుకు భారమైన యువతికి ఆకాశమంత హృద యంలో ఆసరా అయి, మోడువారి పోయిన జీవితంలో నవ వసంతాన్ని చిగు రింపచేసి తనది కాని గర్భస్థ శిశువుకు తండ్రి అయి లోకాపవాదాన్ని కాపాడి తన విశాల హృదయ ఛాయలలో నీడ యిచ్చి రక్షించిన మహామనిషి హృద్య మైన గాథను రసవత్తరంగా తెరకెక్కి స్తున్నారు నిర్మాత శ్రీ ఎ. ఎస్. ఆర్ ఆంజనేయులు.

ఆంధ్రప్రేక్షకులకు లోగడ "పాం డవవనవాసము", "స్త్రీజన్మ", "బం పోటు దొంగలు" వంటి ఉత్తమచిత్రాలు సమర్పించిన వీరు మాధవీ ఆర్ట్ ప్రొడ క్షన్స్ పేరుతో నిర్మిస్తున్న "వంశోద్ధార కుడు" చిత్రం నిర్మాణం చివరి దశను చేరుకుంది. యింత వరకు ఆరు పాటలు చిత్రీకరించబడ్డాయి. పాచ్‌వర్క్ పూర్తి చేసి 'మార్చి'లో ఆంధ్ర ప్రదేశమంతటా లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదల జరుగు తుంది.

యువదర్శకుడు శ్రీ పి. సాంబశివ రావు దర్శకత్వం నెరుపుతున్న యీ చిత్రంలో శోభన్‌బాబు, యస్. వి. రంగారావు.రావికొండలార్రావ్ రావుగోపాల రావు. మాడా వేంకటేశ్వరరావు.కాంచన. ప్రసన్నరాణి. ఛాయాదేవి, బేబీరాణి మొదలగువారు ముఖ్యభూమికలను నిర్వ హిస్తున్నారు.

నటుడు, నిర్మాత, దర్శకుడు అయిన శ్రీ కె. యస్. ప్రకాశరావు, శ్రీమతి అంజలీదేవి యీ చిత్రంలో ముఖ్య అతిధి నటులుగా నటించారు.

అభ్యుదయ రచయిత శ్రీ ఎన్. ఆర్. నంది సంభాషణలు సమకూర్చిన యీ చిత్రానికి సంగీత సామ్రాట్ శ్రీ ఘంట సాల స్వరమాధురి నిర్వహిస్తున్నారు. పాటలు: ఆచార్య ఆత్రేయ, డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు; ఛాయ: వి. యస్. ఆర్. స్వామి; కళ: సూరన్న;

కూర్పు: కోటగిరి గోపాలరావు; స్టిల్స్: వేంకటేశ్వరరావు; దుస్తులు: నారాయణ మూర్తి; అసోసియేట్ దర్శకులు: జి. సి. శేఖర్.

దర్శకత్వం: పి. సాంబశివరావు.

నిర్మాత: పి. యస్. ఆర్. ఆంజనేయులు.

లక్ష్మి ఫిలింస్ విడుదల

గుండెలు తీసిన మొనగాడు

రాజేష్ మూవీస్ తరపున నటప్రపూర్ణ కాంతారావు సమర్పిస్తున్న రంగుల చిత్రానికి "గుండెలు తీసిన మొనగాడు" అని నామకరణం చేశారు. యువ దర్శకుడు శ్రీ చక్రవర్తి ప్రప్రథమంగా దర్శక బాధ్యత నిర్వహిస్తున్న యీ చిత్రం కథానాయిక జ్యోతిలక్ష్మి యింట్లోనూ, మరొక డెన్ సెట్లోనూ జరిగిన షెడ్యూలులో నాలుగురీళ్ళ చిత్రం పూర్తయింది.

చక్కనికథ, అడుగడుగునా గుండెల్ని జలదరింపజేసే సస్పెన్స్‌తో శ్రవణానందకరమైన సంగీతంతో- తయారవుతున్న యీ చిత్రంలో నటప్రపూర్ణ కాంతారావు జేమ్స్‌బాండ్ టైప్ పాత్ర ప్రేక్షకులను తప్పక ఆకట్టుకోగలదు.

మోసగాళ్ళకు మోసగాడు చిత్రం తరువాత నాగభూషణం హాస్యరస ప్రధానమైన పాత్రలో ఈచిత్రంలో కనిపిస్తారు. వీరుగాక యింకా యీ చిత్రంలో పద్మ



మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి "వంశోద్ధారకుడు"లో కాంచన, శోభన్‌బాబు.

నాభం, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రావి కొండలరావు, జగ్గారావు, ఏడిద నాగేశ్వరరావు, రాజసులోచన, జయకుమారి, శ్యామల మొదలైనవారు నటిస్తున్నారు.

సాంకేతిక శాఖలు: రచన: వీటూరి,

సంగీతం: సత్యం. ఛాయాగ్రహణం: కన్నప్ప. ఎడిటింగ్: కె. గోపాలరావు.

అన్నపూర్ణా ఆర్ట్సు పిక్చర్స్
ప్రొడక్షన్ నెం-2

ఎంత మంచి వ్యక్తులయినా ఏదో ఒక క్షణికావేశంలో తప్పుచెయ్యటం సహజం అయితే చేసిన తప్పుకి పశ్చాత్తాప పడి ఆ పొరపాటును సవరించుకోవాలని ప్రయత్నిస్తారు. అందుకు అవకాశం రాకపోతే ఆ శుభఘడియ కోసం ఎదురు చూస్తూనే వేచివుంటారు. అలాగే మంచితనం .. మనుష్యుల విలువల్ని పెంచితే—అహంభావం పతనానికి దారి తీస్తుంది.

'తన కోపమె తన శత్రువు—
తన శాంతమె తనకు రక్ష''


అన్నారు - అనుభవజ్ఞులు. అందులోనూ తను స్త్రీననే మాట మరిచిపోయి పనికి మాలిన పంతాలతో-తనను మనస్ఫూర్తిగా ప్రేమించిన వ్యక్తిలోని-మంచితనాన్ని అర్థం చేసుకోలేక-గర్వంతో ప్రవర్తించి యవ్వనంలో జీవితాన్ని వ్యర్థం చేసుకున్న ఆధునిక యువతి విషాదానంద-కమనీయ-కరుణామయ గాథ. ప్రముఖ రచయిత్రి శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి భావకల్పన "విజేత"కు సుప్రసిద్ధ దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు అద్భుత రూపకల్పన గావిస్తున్నారు.

22-1-1972 నుంచి 31-1-72 వరకు హైదరాబాద్ సారథీ స్టూడియోస్‌లో జరిగిన రెండవ షెడ్యూల్‌లో చిత్రీకరించిన - ఆచార్య ఆత్రేయ సాహిత్యం సమకూర్చిన-ఘంటసాల, సుశీల పాడిన యుగళ గీతం.

"చీకటి వెలుగుల రంగేళీ
జీవితమే ఒక దీపావళీ"

17, 18 తేదీలలో జెమినీ స్టూడియోలో శ్రీ పి. కోటేశ్వరరావు రికార్డు చేశారు. సంతోష విషాదాలు రెండూ మేళవించిన యీ గీతం - చిత్రంలో రెండు విభిన్న సంఘటనలలో చిత్రీకరించబడింది. ఇవిగాక చిత్రంలో ఇంకా ఏడు పాటలు వుంటాయి. వాటిని ఫిబ్రవరి ఏడు లోపుగా కంపోజ్ చేయించి పదిహేనులోగా రికార్డు చేయిస్తామని, ఫిబ్రవరి నెలలో పది రోజులపాటు జరిగే అవుట్‌డోర్ షూటింగులో నాలుగు పాటల చిత్రీకరణ జరుగుతుందని నిర్మాత శ్రీ మధుసూదనరావు చెప్పారు. చిత్రంలో ప్రతి పాటా జనరంజకం చేయటానికి కృషి చేస్తున్నారు.

బాక్సాఫీస్ వద్ద అఖండ విజయం సాధించిన ''పూల రంగడు'' చిత్రం తర్వాత—దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత శ్రీ మధుసూధనరావుల అపూర్వ కలయికతో నిర్మించబడుతున్న ఈస్టుమన్ కలర్ చిత్రంలో పద్మశ్రీ నాగేశ్వరరావు, గుమ్మడి, పద్మనాభం, రాజబాబు, అల్లురామలింగయ్య, వాణిశ్రీ,



ఈ యువ నటుడు షేక్ మొహిద్దీన్. గుంటూరు వాస్తవ్యులు. బాల్యం నుండి నాటకాలలో పలు పాత్రలు ధరించి, ప్రశంసలు పొందుతున్నారు. వీరు, సినిమాలలో ముఖ్యంగా క్రైమ్ చిత్రాలలో నటించుటకు ఉత్సాహ పడుచున్నారు. ప్రోత్సహిస్తే మంచి నటుడు కాగలరు.

అంజలీదేవి, రమాప్రభ, లీ లా రా ణి, విజయ, మాస్టర్ ఆదినారాయణ, మాస్టర్ రమేష్‌బాబు మొదలైన వారు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు అతిధి నటులుగా శ్రీ ఎస్. వి. రంగారావు పాల్గొంటున్నారు. కథ: యద్దనపూడి సులోచనారాణి: సంభాషణలు: ఆచార్య ఆత్రేయ; పాటలు: ఆత్రేయ దాశరధి, కొసరాజు: కెమెరా: సెల్వరాజ్; సంగీతం: కె. వి. మహాదేవన్; కళ: జి. వి. సుబ్బారావు; కూర్పు: ఎమ్. యస్. మణి; అసోసియేట్ డైరెక్టర్: కె రామి రెడ్డి; బి. యస్. పి., డి. సి.; సహ నిర్మాతలు: జి. ప్రసాద్, పి. గంగాధరరావు నిర్మాత: దుక్కిపాటి మధుసూధనరావు; దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

అన్నపూర్ణా విడుదల.

బీదల పాట్లు

నిరుపేదగా పుట్టి, నిట్టూర్పులతో పెరుగుతున్నందు వల్ల - జీవిత బాటలో చిక్కటి చీకట్లే గాక, చక్కటి వెల్తురు కిరణాలు కనపడవు పైపెచ్చు దారిద్ర్యం, అమాయకత్వములు అతణ్ణి ఎంతగానో కృంగదీస్తుంటాయ్,

ప్రజాస్వామ్య ప్రభుత్వాలు యేర్పడి - యీ పేదరికాన్ని రూపు మాపాలనీ, బీదల పాట్లకు పరిష్కారమార్గాన్ని అన్వేషించాలనీ - కొందరు దేశభక్తులు భావించారు. భారత దేశం బానిసత్వంలో మగ్గుతున్న కాలంలో, స్వాతంత్ర ప్రియులైన మహా నాయకులు ఉద్యమం సాగిస్తున్న రోజుల్లో ఈ కథా కాలం జరిగింది. ప్రపంచ ప్రఖ్యాతిగొన్న విఖ్యాత రచయిత కీ॥ శే॥ విక్టర్ హ్యూగో రచించిన "లేమిజరబుల్స్" కు స్వేచ్ఛానుసరణగా యీ చిత్రాన్ని నిర్మించడం జరిగింది.

దర్శక-నిర్మాత శ్రీ బి. విఠలాచార్య శ్రీ విఠల్ ప్రొడక్షన్సు అండ్ కో బేనర్ లో నిర్మించిన యీ చిత్రం జనవరి 20 నుంచి ఒక వారం రీ రికార్డింగును పూర్తి చేసుకున్నది. మార్చి 24న విడుదల చేద్దామనుకుంటున్న యీ చిత్రంలో స్వాతంత్రోద్యమానికి సంబంధించిన ఒక నృత్యగీతాన్ని చిత్రీకరించనున్నారు.

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, పద్మశ్రీ నాగయ్య, గుమ్మడి, సత్యనారాయణ, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు, చంద్రకళ, విజయలలిత, కృష్ణకుమారి, సూర్యకాంతం, బేబీ గౌరి, బేబీ మున్నీ ప్రభృతులు నటించిన యీ చిత్రానికి డి వి. నరసరాజు మాటలు; పి. నారాయణరెడ్డి, కొసరాజు, జి. కె. మూర్తి పాటలు; కె. వి. మహాదేవన్ సంగీతం; ఎస్. వెంకటరత్నం ఛాయ; జి. వి. సుబ్బారావు కళ; డి. విశ్వనాధం కూర్పు; విజయా జగన్నాధ్, జి. విశ్వనాధం రెండవ




క్రిష్ణచిత్ర వారి "నిజం చెప్పితే నమ్మరు" చిత్రంలో దేవిక, ప్రమీల, శ్రీవిద్య.

యూనిట్ దర్శకులుగానూ, గోటేటి ప్రెస్ రిలేషన్‌ను చూస్తున్నారు. అన్నపూర్ణ ఫిలిమ్స్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లోనూ, కృష్ణవేణి పిక్చర్సు ద్వారా చిత్తూరుజిల్లాలోనూ ఈ చిత్రం విడుదల కామన్నది.

లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్
సంపూర్ణ రామాయణము

బాపు దర్శకత్వంలో నిడమర్తి పద్మాక్షి నిర్మిస్తున్న లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్‌వారి ఈస్టుమన్ కలర్ చిత్రం "సంపూర్ణ రామాయణము"లో శ్రీరామ వనవాసానికి సంబంధించిన దృశ్యాలెన్నో ఇటీవల రంపచోడవరం అడవిప్రాంతంలో చిత్రీకరించ బడినవి. సెలయేళ్ళతో, పెలయేళ్ళతో పచ్చిక బీళ్ళతో సహజమైన వర్ణదృశ్యాలతో కూడిన ఆ రమణీయమైన ప్రకృతిలో శ్రీరామ వనవాసాన్ని మహర్షి వాల్మీకి రామాయణంలో చిత్రీకరించినట్లు యథాతథంగా వెండితెరమీద కెక్కించటానికి గాను ప్రత్యేకంగా ఆశ్రమాల్ని నిర్మించి సహజసుందరమైన ప్రశాంతి వాతావర.



రవి శంకర్ పిక్చర్స్ వారి ''మేనకోడలు''లో
మాస్టర్ మోహన్, బేబీ శ్రీదేవి.

శాన్ని కల్పించటం జరిగింది. శబరి ఆశ్రమం, గుహుని గూడెం మారీచ ఆశ్రమం. వేదవతి ఆశ్రమం. పంచవటి పర్ణశాలలను వ్యయప్రయాసలతో నిర్మించి —వేదవతి కథ మారీచుని వృత్తాంతం సీత మాయలేడిని కోరడం లక్ష్మణరేఖ, సీతాపహరణం ఘట్టాలను చిత్రీకరించారు. దేవులపల్లి కలం చిలికిన శబరి పాట. కొసరాజు వ్రాసిన గుహుడిపాట. సి. నా. రె రచించిన శూర్పణఖ పాటలు గూడా మనోహరంగాచిత్రీకరించబడ్డాయి ఇంతటితో సంపూర్ణ రామాయణం చిత్ర నిర్మాణం దాదాపుపూర్తయిందనే చెప్పాలి.

ఈ కార్యక్రమంలో శోభన్ బాబు చంద్రకళ, ఎస్వీ రంగారావు, నాగరాజు, అర్జా జనార్ధనరావు పండరీబాయి, జయ కుమారి పాల్గొన్నారు. వీరుగాక గుమ్మడి, నాగయ్య, చంద్రమోహన్, ధూళిపాళ, మిక్కిలినేని, సత్యనారాయణ, ముక్కామల, మాధవపెద్ది సత్యం, పి. వెంక టేశ్వరరావు, పెమ్మసాని రామకృష్ణ, జగ్గారావు, జమున, కృష్ణకుమారి, హేమ లత. జూనియర్ శ్రీరంజని, ఛాయాదేవి, బుష్యేంద్రమణి ఈచిత్రంలో నటిస్తున్నారు.

ఆరుద్ర, ముళ్ళపూడి వెంకటరమణ



సౌభాగ్య కళా చిత్ర వారి ఈస్టుమన్ కలర్ చిత్రం
"శభాష్ పాపన్న"లో జగ్గయ్య, విజయనిర్మల.

రచన చేసిన ఈ చిత్రానికి డా॥ సి. నారాయణరెడ్డి దేవులపల్లి, కొసరాజు, ఆరుద్ర, దాశరథి పాటలు వ్రాస్తున్నారు. పద్యాలు గబ్బిట వెంకటరావు రచించారు. కె. వి. మహాదేవన్ సంగీతాన్ని సమకూర్చారు. వర్ణచిత్ర దృశ్యీకరణకు అఖిల భారత స్థాయిలో అవార్డులు పొందిన కె. యస్. ప్రసాద్ ఫోటోగ్రఫీని. రవికాంత్ నగాయిచ్ ట్రిక్ ఫొటోగ్రఫీని నిర్వహిస్తున్నారు

తదితర సాంకేతిక వర్గం: కూర్పు: సంజీవి కళ: ఎ. కె శేఖర్. అలంకరణ: వాలి. నృత్యాలు: పసుమర్తి. వెంపటి చిన సత్యం. స్టూడియో: ప్రసాద్, ఏ. వి. యం, విక్రమ్. విడుదల: లక్ష్మీ ఫిలిమ్స్.

ఈ సంపూర్ణ వర్ణచిత్రంలో శ్రీరాముడుగా శోభన్‌బాబు, సీతగా చంద్రకళ, రావణాసురుడిగా ఎస్. వి. రంగారావు. కైకగా జమున, మందోదరిగా కృష్ణకుమారి, దశరథునిగా గుమ్మడి మరియు



అన్నపూర్ణ వారి క్రొత్త చిత్రం ప్రారంభోత్సవ సందర్భంలో దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, యస్. వి. రంగారావు, వాణిశ్రీ, నిర్మాత మధుసూధనరావు, అక్కినేని నాగేశ్వరరావు, మాస్టర్ ఆదినారాయణ తదితరులు.

చంద్రమోహన్. నాగరాజు. ఆర్జా జనార్ధన రావు. నాగయ్య. మిక్కిలినేని. సత్యనారాయణ. ముక్కామల మాధవపెద్ది సత్యం. పి. వెంకటేశ్వరరావు. పెమ్మసాని రామకృష్ణ. జగ్గారావు ఆనంద మోహన్. తండి (జి. ఎస్ నారాయణ రావు) హేమలత. జూనియర్ శ్రీరంజని. ఛాయాదేవి. ఋష్యేంద్రమణి. జయకుమారి. కుమారి పద్మిని. జూనియర్ కాంచన నటించారు.

ఫిల్మ్ జర్నలిష్టులచే ఉత్తముల ఎన్నిక

గుంటూరు ఫిలిం జర్నలిస్ట్సు అసోసియేషన్ వారు తమ సాంవత్సరిక సమావేశంలో తెలుగు చిత్రసీమ నుంచి 1971 వ సంవత్సరమునకు ఈ క్రింది వారిని ఉత్తములుగా ఎన్నిక చేశారు.

ఉత్తమ నిర్మాత	:	డి. రామానాయుడు (సురేష్ మూవీస్)
ఉత్తమ చిత్రం	:	రామాలయం (రామవిజేత ఫిలింస్)
ఉత్తమ స్క్రీన్ ప్లే	:	కె. బాలచందర్ (బొమ్మా-బొరుసా)
ఉత్తమ దర్శకుడు	:	వి. బి. రాజేంద్రప్రసాద్ (దసరాబుల్లోడు)
ఉత్తమ నటుడు	:	శోభన్‌బాబు (తాసిల్దారుగారి అమ్మాయి)
ఉత్తమ నటి	:	కె. ఆర్. విజయ (మా ఇలవేల్పు)
ఉత్తమ సహాయ నటుడు	:	చంద్రమోహన్ (బొమ్మా-బొరుసా)
ఉత్తమ సహాయ నటి	:	నిర్మల (బంగారు తల్లి)
ఉత్తమ క్యారెక్టర్ నటుడు	:	గుమ్మడి (పగ బట్టిన పడుచు)
ఉత్తమ క్యారెక్టర్ నటి	:	అంజలీదేవి (సుపుత్రుడు)
ఉత్తమ హాస్య నటుడు	:	చలం (మూగ ప్రేమ)
ఉత్తమ హాస్య నటి	:	రమాప్రభ (బొమ్మా-బొరుసా)
ఉత్తమ రచన	:	ఆత్రేయ (ప్రేమనగర్)
ఉత్తమ సంగీతం	:	పెండ్యాల (ఆనంద నిలయం)
ఉత్తమ ఛాయ	:	మార్కస్‌బార్ ట్లే (శ్రీకృష్ణ సత్య)
ఉత్తమ శిల్పం	:	గోఖలే (శ్రీకృష్ణ సత్య)
ఉత్తమ శబ్దగ్రహణం	:	స్వామినాథన్ (మోసగాళ్ళకు మోసగాడు)
ఉత్తమ ఎడిటర్	:	సంజీవి (దసరాబుల్లోడు)
ఉత్తమ గాయకుడు	:	ఘంటసాల (పసిమంలో పాట పాడినా- ఆనంద నిలయం)
ఉత్తమ గాయని	:	శ్రీరంగం గోపాలరత్నం (ఒక్క పిలుపులో.. శ్రీ వెంకటేశ్వర వైభవం)

పుస్తక సమీక్ష:

'బాలజ్యోత్స్న'

కళాన్వితమై అనాదిగా అలరారుతున్న భారతావనిలో సాహిత్యపరమైన అభిలాష మనలో తర-తరాలుగా జీర్ణించుకు వుండటమే। మహాకవులు గ్రంథాలు రచిస్తారు. రచయితలు వ్యవహారిక భాషలో అందరికీ అందుబాటులో కథలు, నవలలు అందిస్తారు. చిన్నపిల్లలు తమకు తోచిన విధంగా కథలు చెబుతారు, వ్రాస్తారు. వయసు, భాషా పరిజ్ఞానాన్ని బట్టి పొట్టి కథలు, మంచి కథలు మహా కావ్యాలుగా రూపొందుతాయి. ఒక్కొక్క మారు బాల-బాలికలు కూడా వారి వయసుకు మించిన భాషా పరిజ్ఞానాన్ని జీర్ణించుకొని, భావుకతతో మంచి రచనలు కూడా చేయగలరు. ఈ విషయమే 'బాల సదనము' కామారెడ్డి వారు ప్రచురించిన 1971 పంచమ వార్షిక సంచికగా వెలువరించిన "బాల జ్యోత్స్న" ద్వారా విపులంగా విశదీకరణమైనది. శ్రీమతి లక్ష్మీవాసన్ బి. ఏ. ప్రధాన సంపాదకత్వంలో వెలువడిన 'బాలజ్యోత్స్న'లో రెండవ తరగతి మొదలు పదవ తరగతి విద్యార్థినులందరూ రచించిన దేశభక్తి గేయాలు, కథలు, మంచి వ్యాసాలు చదువ ముచ్చటగా వున్నాయి. ఇలా చెప్పేకంటే,

౩. నాగరాణి (13 సం॥) 7వ తరగతి బాల రచయిత్రి వ్రాసినట్లు—

వచ్చింది_వచ్చింది
బాల జ్యోత్స్న-వచ్చింది
కళలు కాంతులు_తెచ్చింది
కమ్మని కథలు_చెప్పింది
గేయాలెన్నో ఉన్నాయి
పెద్దల ఫొటోలు ఉన్నాయి
సూక్తులు కూడా ఉన్నాయి
హాస్యాలెన్నో ఉన్నాయి
జరిగిన గాథలు జరిగే బాధలు
నీవి, నావి_మన అందరివీ
నిజాన్ని నిజముగా
చూడొచ్చు-యిక చదువొచ్చు!
॥వచ్చింది॥

అంటే "బాల జ్యోత్స్న" ఎంత పరిపూర్ణంగా వెలువడిందో అర్థమవుతుంది.

'సైబ' గారి ద్వివర్ణ ముఖచిత్రంతో, చక్కని గెటప్‌తో 'రజనీ పబ్లికేషన్స్' నిజామాబాదు వారి సౌజన్యంతో వెలువడిన ఈ సంచిక ప్రతి ఒక్కరూ చదివి హర్షించదగినది. శ్రీమతి లక్ష్మీవాసన్ బి. ఏ. గారి కృషి అభినందించ తగియున్నది.

—వ్యాసచంద్